


మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 218 | మంగళవారం | 09-07-2024 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00


## షెడ్యూలు ప్రకారమే డిఎస్‌సి

రాష్ట్రంలో డిఎస్‌సి పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈనెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. డిఎస్‌సి పరీక్షలు షెడ్యూల్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా అభ్యర్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇప్పటికే నిర్దేశించిన షెడ్యూలు ప్రకారమే డిఎస్‌సిపరీక్షలు ఉంటాయని స్పష్టం చేసింది.ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది.

## కాళేశ్వరం కమిషన్ ముందుకు

# ‘పంప్ హౌస్ ఇంజినీర్లు’

### ఈనెల 16 వరకు అఫిడవిట్లు దాఖలు చేయాలని కమిషన్ ఆదేశం



ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు ఆనకట్టలపై విచారణ చేస్తున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ తదుపరి సాక్ష్యాల నమోదుకు సిద్ధమవుతోంది. ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి వచ్చిన అఫిడవిట్లను ప్రస్తుతం విశ్లేషిస్తున్నారు. ఆ తర్వాత అందులోని తరువాయి 2లో

# నీట్-యుజి పేపర్ లీక్ వాస్తవమే

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు ● నీట్ రీ-టెస్ట్‌ను చివరి అంశంగా పరిశీలిస్తాం




**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యుజి 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఇది 23 లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. ‘నీట్ రీటెస్ట్’ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యుజి ప్రశ్నాపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు తరువాయి 2లో

## కార్పొరేషన్‌లకు

# కొత్త చైర్మన్లు

### 35 మందిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణలో వివిధ కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జీవో 442 విడుదల చేసింది. గత మార్చి నెలలోనే 35 కార్పొరేషన్ల చైర్‌పర్సన్ పదవులకు పేర్లు ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. జీవోలు విడుదల చేయడంతో 35 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లుగా నియమితులైన వారు బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమం అయింది. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ల పాటు వీరు పదవుల్లో ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. అయితే గతంలో ప్రకటించిన వారిలో ముగ్గురిని ప్రభుత్వం తప్పించడం చర్చకు దారితీసింది.

**ముగ్గురి నియామకాలు నిలిపివేత :** గత మార్చిలో ప్రకటించిన జాబితాలోని ముగ్గురు నేతలను ప్రభుత్వం పక్కన పెట్టింది. తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారదను ప్రకటించగా.. జీవోలో ఆమె పేరు లేకపోవడంతో పార్టీలో చర్చ జరుగుతోంది. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవిని తీసుకునేందుకు జగదీశ్వరరావు ఇష్టపడకపోవడంతో జీవోలో ఆయన పేరు కూడా లేదు. గతంలో ప్రకటించిన కొత్త నాగుకు సైతం తాజా జాబితాలో స్థానం దక్కలేదు.

**తెలంగాణ కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు వీరే**

1. స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ : అన్వేష్ రెడ్డి, 2.ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : కాసుల బాలరాజు, 3. కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ : జంగా రాఘవరెడ్డి, 4.స్టేట్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ : మనాల మోహన్ రెడ్డి, 5. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ : రాయల నాగేశ్వరరావు, 6. ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ : జ్ఞానేశ్వర్ ముదిరాజ్, 7. ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ : మెట్టు సాయికుమార్, 8.గ్రంథాలయ పరిషత్ : ఎండీ రియాజ్, 9. ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: పొదెం వీరయ్య, 10. ఆర్యవైశ్య కార్పొరేషన్ : కాల్వ సుజాత, 11. పోలీస్ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : గురునాథ్ రెడ్డి, 12. ట్విన్ సిటీస్ సెట్విన్: తరువాయి 2లో

# రాష్ట్రంలో స్కిల్ వర్సిటీ

### యుద్ధ ప్రాతిపదికన చర్యలు

### 23వ తేదీలోగా స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలి

### వాటిని పరిశీలించి 24 గంటల్లో ప్రభుత్వ నిర్ణయం

### అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే 23వ తేదీలోగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సిఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని సిఎం ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్‌మెంట్‌పై సమావేశమయ్యారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి తరువాయి 2లో

## కొత్త క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి

### కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్

**న్యూఢిల్లీ :** ఈ నెలారంభం నుండి అమలులోకి వచ్చిన మూడు నూతన క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. వీటి తీవ్ర ప్రభావం సామాన్య ప్రజలకు తెలియదని పేర్కొన్నాయి. గతంలో నోట్ల రద్దు తరహాలోనే ఈ చట్టాలు కూడా కోడి మెదడు తరహా కేంద్ర ప్రభుత్వ చర్యల మాదిరిగానే లాగానే ఉన్నాయని విమర్శించాయి. ఈ చట్టాలు అత్యంత ప్రమాదరకమైనవని, ప్రజల హక్కులపై దాడిని పెంచే విధంగా పునర్వ్యవస్థీకరించిన నేర చట్టాలు నయా ఉదారవాద శక్తులుప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయని మండిపడ్డాయి. తక్షణమే ఈ చట్టాలను రద్దు చేసి, పాత చట్టాలను తిరిగి అమలు చేయాలని, ఏదైనా మార్పులు, అమలుకు ముందు ప్రజాబాహుల్యంలో చర్చకు పెట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, సంఘాల వేదికలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశాయి. ప్రకటనలో ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, సిఐటియు, ఎఐయుటియుసి, టియుసిసి, సేవా, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసి నేతలు సంతకాలు చేశారు. ప్రజలను సరైన రీతిలో సంప్రదించకుండానే ఈ చట్టాలను అమలు చేశారని, పార్లమెంటరీ కమిటీ సూచనలను కూడా విస్మరించారని, కనీసం బిల్లు తరువాయి 2లో

# ఫ్రాన్స్‌లో ‘లెఫ్ట్’దే పైచేయి

### 188 స్థానాలతో అతిపెద్ద పార్టీగా ఆవిర్భావం

### మితవాద నేషనల్ ర్యాలీ (ఎన్ఆర్) పార్టీకి అడ్డుకట్ట

### ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం : లెఫ్ట్ కూటమి న్యూ పాపులర్ ఫ్రంట్




**పారిస్ :** ఫ్రాన్స్‌లో లెఫ్ట్ జయకేతనం ఎగురవేసింది. జాతీయ అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించింది. 188 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో సెంట్రల్ పారిస్‌లోని రిపబ్లిక్ స్క్వేర్ వద్ద వామపక్ష మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు. ‘మనం గెలిచాం! మనం గెలిచాం!’ అంటూ బిగ్గరగా కేకలు వేస్తూ బాణాసంచా కాల్చారు. డ్రమ్ములు వాయిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఫ్రాన్స్ ఆకస్మిక ఎన్నికలకు వెళ్లిన క్రమంలో ఆదివారం రెండవ రౌండ్ ఓటింగ్ జరిగింది. ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. లెఫ్ట్ అధ్వర్యంలోని న్యూ పాపులర్ ఫ్రంట్ 188 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంది. 32.6శాతం ఓట్లు సాధించింది. మాక్రాన్ సెంట్రిస్ట్ కూటమి 161 స్థానాలకు పరిమితమైంది. 27.9 శాతం ఓట్లు పొందింది. అతి మితవాద నేషనల్ ర్యాలీ కూటమికి 24.6శాతం ఓట్లు రాగా 142 స్థానాలు దక్కాయి. ఇక రిపబ్లికన్స్ (ఎల్ఆర్) 48 స్థానాల్లో గెలవగా 8.3శాతం ఓట్లు పొందింది. మిగతా పార్టీలు 38 స్థానాల్లో తరువాయి 2లో

## బరితెగించిన

# సైబర్ బూచోళ్లు..

### మెయిల్ హ్యాక్ చేసి ఏకంగా రూ.11.4 కోట్లు దోచేశారు!

ప్రజాపక్షం/హైదరాబాద్



అమాయకులను దోచుకోవడానికి సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త ఎత్తు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు పంథా మార్చుకుని రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. తాజాగా బ్యాంకు ఖాతాలు మారాయంటూ ఓసంస్థను భారీ మొత్తంలో మోసం చేశారు. సైబర్ నేరస్థులు ఓ నకిలీ మెయిల్ పంపించగా.. దాన్ని గుడ్డిగా నమ్మిన సంస్థ నిర్వాహకులు వాళ్లు అడిగిన వివరాలు ఇచ్చేశారు. ఇంకేముంది క్షణాల్లో సంస్థ బ్యాంకు ఖాతా నుంచి రూ.11.4 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్‌లో ఈ షాకింగ్ ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని రాయదుర్గం నాలెడ్జిసిటీలోని ఓ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఉంది. అక్కడ ఆంకాలజీ, ఆప్తాలమిక్స్, హార్మోనల్ ఉత్పత్తుల్ని తయారు చేస్తుంటుంది. ఈ కంపెనీలో ఇంటర్నల్ క్వాలిటీ కంట్రోల్ విషయాలకు సంబంధించి సంస్థకు ముడిసరకును సరఫరా చేసే వారి లావాదేవీలు ఆన్‌లైన్‌లో మాత్రమే జరుగుతుంటాయి. ఇలా ఆన్‌లైన్‌లో డబ్బులు పంపించే ప్రక్రియను ఓ లైఫ్‌సైన్సెస్ సంస్థ చూస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది మే 11న లైఫ్‌సైన్సెస్ సంస్థ పేరిట సదరు ఫార్మా కంపెనీకి ఓ మెయిల్ వచ్చింది. తమ సంస్థ బ్యాంకు ఖాతాలు మారాయని, కంపెనీ నుంచి రావాల్సిన సొమ్మును వేరే రెండు బ్యాంకు ఖాతాలకు పంపించాలనేది ఆ మెయిల్ సారాంశం. ఈ మెయిల్ తమ కంపెనీ లావాదేవీలు చూస్తున్నలైఫ్‌సైన్సెస్ సంస్థ పంపించిందని భావించిన కంపెనీ నిర్వాహకులు.. మెయిల్లో సూచించిన ఖాతాలకు 13,67,195 అమెరికన్ డాలర్లను పంపించారు. అయితే తరువాయి 8లో





# సంక్షేమం అంటే వైఎస్‌ఆర్

### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాజశేఖర్‌రెడ్డి జయంతి సభల్లో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

దేశంలో సంక్షేమం అంటే దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తుకువస్తారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా పంజాగుట్ట చౌరస్తాలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి, టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ మాజీ సభ్యులు కెవిపి రామచంద్ర రావు, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిన్ననాటి ఫోటోలతో పాటు రాజకీయ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఇది ఇలా ఉండగా గాంధీభవన్ వైఎస్‌ఆర్ 75 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తరువాయి 2లో

### 2029లో రాహుల్ ప్రధాని, షర్మిల సిఎం అవడం ఖాయం

**అమరావతి:** ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అరుదైన ముద్ర వేశారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ దూరమై 15 ఏళ్లు అయినా... ఆయన జ్ఞాపకాలు ఇంకా మన ముందు కదులుతున్నాయని, రెండు రాష్ట్రాల్లో సంక్షేమం, అభివృద్ధిపైన చర్చ జరిగినప్పుడు వైఎస్‌ఆర్ లేనిలోటు కన్పిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం గుంటూరుజిల్లా మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో ఈ వేడులను ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాసులురెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తరువాయి 2లో

## బిజెపి, బిఆర్‌ఎస్ విధానాలతో

# వ్యవసాయం కుదేలు




- వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి
- రైతుల పోరాటం దేశానికి ఆదర్శం
- కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/భద్రాచలం/దుమ్ముగూడెం

బిజెపి, బిఆర్‌ఎస్ విధానాల వల్ల దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎఐకెఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2వ మహాసభ దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగులో గ్రామంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్లో ముత్యాల విశ్వనాథం, రావులపల్లి రవికుమార్, కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఎఐకెఎస్ జెండాను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు ఎగురవేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నల్లచట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ రంగం చేతుల్లో పెట్టేందుకు కుట్ర పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రైతాంగ విధానాలను నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు వీరోచిత పోరాటం చేశారని, ఈ పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం రైతులకు తాయిలాలు అందిస్తున్నారంటూ నరేంద్ర మోదీ రైతులను అవహేళన చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఎవరి సొమ్ము ఎవరు ఎవరికి ఇస్తున్నారో తెలుసుకోవాలన్నారు. రైతు రుణమాఫీ చేసేందుకు చేతులు రాని కేంద్రప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లరూపాయల రాయితీలు ప్రకటించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. రైతులను విస్మరించే ఏ నాయకులనైనా అధికారం కోల్పోక తప్పదని,గత పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు బిజెపి నడ్డి విరిచారని చెప్పారు. రాష్ట్రంలో ఒంటెత్తు పోకడలు పోయిన కెసిఆర్‌ను ఇంటికి పంపిచారని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో డా.స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసిన నాడే రైతులకు మేలు తరువాయి 8లో

## దళిత ఎస్‌ఐ ఆత్మహత్యపై

# సిట్టింగ్ జడ్జితో విచారణ


### డిహెచ్‌పిఎస్ డిమాండ్

### ఎస్‌ఐ కుటుంబానికి న్యాయం చేయాలి : మారుపాక

ప్రజాపక్షం / హైదరాబాద్


ఎస్ఐ

చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్‌ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించారని, ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అశ్వరావుపేట ఎస్‌ఐ శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కింద తాను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్‌పికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులో ఫలితం కుల వివక్ష వేధింపులను వివరించారని, పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్‌ఐ ఆత్మహత్య తరువాయి 8లో



# రష్యా, ఉక్రెయిన్ మధ్య చర్చల పునరుద్ధరణకు సహకరించండి

* ప్రపంచ శక్తులకు జిన్‌పింగ్ పిలుపు
* హంగేరి ప్రధానిని కలిసిన చైనా అధ్యక్షుడు

**బీజింగ్:** రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగేందుకు సహకరించాలని ప్రపంచ శక్తులకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. జిన్‌పింగ్ సోమవారం హంగేరీ ప్రధాని విక్టర్ ఓర్బన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య నేరుగా చర్చలు, సంప్రదింపులను పునరుద్ధరించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. హంగేరి ప్రధాని ఓర్బన్... చైనాలో ఆకస్మికంగా పర్యటించారు. ఆయన గత వారం ఇదే తరహాలో రష్యా, ఉక్రెయిన్ దేశాల్లోనూ పర్యటించారు. ఉక్రెయిన్‌రష్యా సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా అనేక అంశాలను సమీక్షించారు. దేశాధినేతలతో చర్చించారు. శాంతి స్థాపనకు చైనా నిర్మాణాత్మక చర్యలను ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయి కుదుపులను తట్టుకొనే శక్తిగా బీజింగ్ ఉందన్నారు. ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగించే నిర్ణయం ఆ రెండు దేశాలపైనే కాక మూడు ప్రపంచ శక్తులైన అమెరికా, చైనా, యూరోపియన్ యూనియన్‌పైనా ఆధారపడి ఉందని ఓర్బన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో ఓ పోస్టు పెట్టారు. జిన్‌పింగ్‌తో కరచాలనం చేసిన ఫొటోను పంచుకున్నారు. 'శాంతి మిషన్ 3.0' అని క్యాప్షన్ జోడించారు.

# గాజాపై దురాక్రమణకు తొమ్మిది నెలలు

ఇజ్రాయెల్‌లో నిరసనలు,హైవేల దిగ్బంధం

కాల్పుల విరమణ, బందీల విడుదలకు డిమాండ్



**టెల్‌అవీవ్:** గాజాపై ఇజ్రాయెల్ దురాక్రమణకు తొమ్మిది నెలలయ్యాయి. ఈ సందర్భంగా కాల్పుల విరమణకు, హమాస్ వద్ద బందీలుగా ఉన్న తమ వారిని విడిపించాలన్న డిమాండుతో ఇజ్రాయెల్ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. నెతన్యాహు ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ జెండాలతో నిరసన తెలిపారు. ప్రధాన రహదారులు దిగ్బంధించారు. 'తొ



మ్మిది నెలలు గడిచినా మా ప్రభుత్వం బాధ్యత తీసుకునేందుకు ముందుకు రాకపోవడం బాధాకరం' అని నిరసనకారులు అన్నారు. తమ వారు ప్రాణాలతో ఉన్నారో లేదో కూడా తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజల గోడు పట్టడం లేదా అంటూ నిలదీశారు. నవంబరులో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం 100 మంది బందీలు విడుదల కాగా మరో 120 మంది నిర్బంధంలో ఉన్నారు. అయితే వీరిలో 40 మందికిపైగా చనిపోయినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. దాడులు విస్తృతమవుతున్న కారణంగా బందీల మరణాలు పెరుగవచ్చన్న భయం బాధిత కుటుంబాల్లో ఉంది.

రష్యా ప్రయోగించిన క్షిపణులు ఉక్రేన్ రాజధాని కీవ్‌లోని ఓ పిల్లల ఆసుపత్రిని పాక్షికంగా ధ్వంసం చేశాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, కీవ్‌లోని ఓ పిల్లల ఆసుపత్రిపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరైనా మృతి చెందారా? ఎంత మంది గాయపడ్డారు? అనే వివరాలు వెల్లడికాలేదు. కాగా, కీవ్‌లోని వేరువేరు ప్రాంతాల్లో కనీసం 20 మంది క్షిప



ణుల దాడుల్లో మృతి చెందారని, 50 మందికిపైగా గాయపడ్డారని ఉక్రేన్ అధికారులు ప్రకటించారు. కేవలం క్రివీ రిహ్ నగరంలోనే పదిమంది వరకూ మరణించారని అనుమానిస్తున్నారు. కాగా, జనావాసాలు, ఆసుపత్రులపైన కూడా రష్యా దాడులు చేస్తున్నదని ఉక్రేన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ విమర్శించారు. ప్రజలను లక్ష్యంగా చేసుకొని క్షిపణులను ప్రయోగించడం అంతర్జాతీయ యుద్ధ సూత్రాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలపై అంతర్జాతీయ సమాజం స్పందించాలని ఆయన కోరారు.

# అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విక్రమసింఘె



**కొలంబో:** శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె త్వరలో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగబోతున్నారు. ఈ విషయాన్ని యునైటెడ్ నేషనల్ పార్టీ డిప్యూటీ చైర్మన్ రువన్ విజేవర్ధనే ధ్రువీకరించారు. విక్రమసింఘె (75) స్వతంత్రంగా పోటీ చేస్తారని ఆయన చెప్పినట్లు న్యూస్ ఫస్ట్ నివేదించింది. 'శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించగల సామర్థ్యం ఉన్న ఏకైక నాయకుడు రణిల్ విక్రమసింఘె. ఆయన తన చర్యలతో సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు' అని రువన్ తెలిపారు. ఈనెల 17 తర్వాత అధ్యక్ష ఎన్నికల తేదీని ప్రకటించేందుకు ఎన్నికల సంఘానికి అవకాశం లభిస్తుందని ఎన్నికల కమిషనర్ రత్నాయకే వెల్లడించారు. ఈనెలాఖరులోగా ఎన్నికల తేదీ ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబరు 17, అక్టోబరు 16 మధ్య కాలంలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని మే నెలలో ఈసీ తెలిపింది. 2024 ఓటర్ల నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకున్నదని, దేశంలో 17 మిలియన్ల మందికిపైగా అర్హులైన ఓట్లు ఉన్నారని రత్నాయకే తెలిపారు.

# ఆగస్టులో పెజెష్కియాన్ బాధ్యతల స్వీకరణ



**టెహ్రాన్:** ఇరాన్ రిపబ్లిక్‌కు తొమ్మిదో అధ్యక్షుడిగా ఎన్నికైన మసూద్ పెజెష్కియాన్ వచ్చే నెలల్లో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇరాన్ నూతన అధ్యక్షుడిగా పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవం ఆగస్టు 4న లేక 5న జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ మేరకు పార్లమెంటు ప్రిసైడింగ్ బోర్డు సభ్యుడు మొజ్బతా యూసూఫీ తెలిపినట్లు ఐఆర్ఎన్ఏ న్యూస్ తెలిపింది. 69ఏళ్ల సంస్కరణవాది 16 మిలియన్లకుపైగా ఓట్లతో గెలుపొందిన విషయం తెలిసిందే.

# పార్లమెంట్‌లో అసోం వాసుల సైనికుడిగా ఉంటా..

* లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ
* రాష్ట్రానికి సహాయాన్ని త్వరగా అందించాలని డిమాండ్
* మణిపూర్ వాసులకూ భరోసా ఇచ్చిన ఎంపి

**సిల్చార్/ ఇంఫాల్:** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సోమవారం అసోం, మణిపూర్‌లో పర్యటించారు. అసోంలో వరద బాధితులు, మణిపూర్‌లో సహాయక శిబిరాలన్ని తలదాచుకున్న నిర్వాసితులను పరామర్శించారు. కాగా, గత కొన్ని రోజుల నుంచి అసోంను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ సోమవారం చాదర్ జిల్లా ఫులెర్తాల్‌లో ఏర్పాటు చేసిన వరద సహాయక శిబిరాలను సందర్శించారు. బాధితులకు తన సంఘీభావం తెలిపారు. అసోం ప్రజలకు అండనా నిలబడతానని, పార్లమెంట్‌లో వారి సైనికుడిగా ఉంటానని అన్నారు. వరదలతో దెబ్బతిన్న రాష్ట్రానికి సమగ్ర సహాయాన్ని త్వరగా అందించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాహుల్ వరద సహాయక శిబిరాన్ని సందర్శించిన తరువాత 'ఎక్స్'లో పోస్టు చేశారు. అసోంలో వరదల తీవ్ర ప్రభావాన్ని ఎత్తిచూపుతూ.. సహాయం, పునరావాసం, పరిహారంతో కూడిన తక్షణ అవసరాన్ని రాహుల్ నొక్కి చెప్పారు. దీర్ఘకాలిక వరద నియంత్రణ చర్యలను పరిష్కరించేందుకుగాను.. పాన్ ఈశాన్య నీటి నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అసోం వరదల వల తీవ్ర విధ్వంసం జరి





గిందని, 8 ఏళ్ల బాలుడు కొట్టుకుపోవడం వంటి ఘటనలు జరిగాయని, బాధితులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. వర్షాల కారణంగా 24 లక్షల మందిపై ప్రభావం పడిందని, 53వేలకుపైగా నిరాశ్రయులయ్యారని, 60కిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అసోం కాంగ్రెస్ నేతలు తన వెల్లడించారన్నారు. బిజెపి డిబుల్ ఇంజిన్ ప్రభుత్వ అవకతవక విధానాలను ఈ సంఖ్య ప్రతిబింబిస్తున్నారు. కాగా, సోమవారం మణిపూర్‌కి వెళ్లడానికి ముందు రాహుల్ రదబాధితుల్ని పరామర్శించేందుకు కాచర్‌కు విచ్చేశారు. అంతకు ముందు కుంభీర్‌గ్రామ్ విమానాశ్రయంలో దిగిన ప్రతిపక్షనాయకుడికు అసోం పిసిసి అధ్యక్షుడు భూపెన్ బోర,ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు స్వాగతం పలికారు.

**మణిపూర్ బాధితులకు రాహుల్ భరోసా**

మణిపూర్‌లోని జిరిబం, చురచంద్‌పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించారు. అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచుకున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శించారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి. ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ వద్దకు రాలేదని ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాదిమంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అసోంలోని సిల్చర్ మీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్ష్యమని మేఘచంద్ర తెలిపారు.

## కొత్త చైర్మన్లు (మొదటి పేజీ తరువాయి)

గిరిధర్ రెడ్డి, 13. మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ జనక్ ప్రసాద్, 14. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: విజయబాబు, 15. హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : నాయుడు సత్యనారాయణ, 16. మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: ఈరవత్రి అనిల్ , 17. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్: నిర్మల జగ్గారెడ్డి, 18. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్: అనిత ప్రకాశ్ రెడ్డి, 19. స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : మన్నె సతీష్ కుమార్, 20. అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్: చల్లా నరసింహారెడ్డి, 21. శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ: నరేంద్రరెడ్డి, 22. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ: వెంకట్రామి రెడ్డి , 23. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: రాంరెడ్డి మల్‌రెడ్డి, 24. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్: పటేల్ రమేష్ రెడ్డి, 25. తెలంగాణ ఫుడ్స్: ఎంఎ ఫహీం, 26. ఉమెన్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: బంద్రు శోభారాణి, 27. వికలాంగుల కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: ఎం. వీరయ్య , 28. స్పోర్ట్స్ అథారిటీ: కె. శివసేనరెడ్డి , 29. సంగీత నాటక అకాడమీ: అలేఖ్య పుంజాల, 30. షెడ్యూల్డ్ కులాల కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: ఎన్. ప్రీతమ్, 31. బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్: నూతి శ్రీకాంత్, 32. షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: బెల్లయ్య నాయక్, 33. గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: కొట్నాక తిరుపతి, 34. మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: జెరిపేటి జైపాల్ , 35. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మెన్: ఎంఎ జబ్బర్

## కొత్త క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి (మొదటి పేజీ తరువాయి)

ముసాయిదాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచలేదని విమర్శించాయి. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో వీటిని తీసుకువస్తున్నామనే సమర్థణ పూర్తిగా తప్పు అని, పాత చట్టాలలోని అంశాలు కొత్తవాటిలో కూడా ఉన్నాయని, వాఇని మరింత కఠినంగా మార్చారని తెలిపాయి. ఉదాహరణకు దేశద్రోహం కింద శిక్ష విధించే (బ్రిటీష్ కాలం నాటి ) ఐపిసి 124 సెక్షన్‌ను కొనసాగించడమే కాకుండా, జైలు శిక్షను మూడేళ్ళ నుండి ఏడేళ్ళకు పెంచారు. ఏదైనా ప్రజల సమూహంలో ప్రజలను, దాని నాయకులను ఉగ్రవాదులుగా ప్రకటించే విధానాన్ని చేర్చారని, దీని కింద అన్ని కార్మిక సంఘాల కార్యకలాపాలను తీసుకురావచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా సెక్షన్‌ల నెంబర్‌లను మార్చి మరింత అయోమయం సృష్టించడమే కాకుండా, ఇప్పటికే కింది కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 6.4 కోట్ల కేసులకు అదనంగా పెద్ద స్థాయిలో పెండింగ్ కేసులు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపాయి. వందేళ్ళకుపైగా ఉపయోగించిన చట్టాల ప్రకారం ఉన్న కేస్ లాను మార్చడం ద్వారా ఉపయోగం లేకపోగా కక్షిదారు లు, న్యాయవాదులు, న్యాయమూర్తులు రాజ్యాంగ నిర్ణయాలపై గందరగోళం పడే అస్కారముందని పేర్కొన్నాయి. గతంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ప్రతి పౌరునికి హక్కు ఉండగా, తాజాగా ఎఫ్ఐఆర్ నమోదుకు ఎస్‌హెచ్ఒకు మాత్రమే అధికారాన్ని తఖలు చేశారని వివరించాయి. పోలీసు కస్టడీ కాలాన్ని 15 రోజుల నుండి 90 రోజులకు పెంచబడిందని, శాంతియుత నిరసనకారులు, న్యాయమైన డిమాండ్‌ల కోసం ఘెరామ్ చేసే వారిపై పోలీసులు కేసులు పెట్టే అధికారాన్ని మరింత బోలపేతం చేసినట్లు కార్మిక సంఘాలు వెల్లడించాయి. ఇది పోలీస్‌రాజ్‌ను తీసుకురావడమే కాకుండా అధికారంలో ఉండే వారు తలపెట్టే అణిచివేతకు ఉపకరిస్తుందని విమర్శించాయి. గతంలో ఉన్న 'కోర్ట్ ఆఫ్ జస్టిస్' పదాన్ని కూడా 'కోర్టు' అని మార్చారని తెలిపాయి. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తీవ్రమైన సెక్షన్లపై దేశవ్యాప్తంగా లారీ డ్రైవర్‌ల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని,, ప్రభుత్వం వెనక్కి తగ్గి వాఇని అమలు చేయబోమని చెప్పినప్పటికీ, ఇప్పటి వరకు ఉపసంహరించుకోలేదని కార్మిక సంఘాలు గుర్తు చేశాయి. హిందీని బలవంతంగా తమపై అమలు చేశారని, ఆ బాషరాని ప్రజలు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని 348 అధికరణ ప్రకారం అధికార భాష చట్టం ఆదేశం మేరకు పార్లమెంటు, శాసనసభ చేసిన చట్టాలు ఆంగ్లంలో ఉండాలన్న విషయాన్ని గుర్తు చేశాయి.

## ఫ్రాన్స్‌లో 'లెఫ్ట్'దే పైచేయి (మొదటి పేజీ తరువాయి)

గెలిచాయి. 6.6శాతం ఓట్లు దక్కించుకున్నాయి. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలో మొత్తం 577 స్థానాలు ఉండగా మెజారిటీ సాధించాలంటే 289 స్థానాల్లో గెలవాలి. ప్రస్తుతం ఏ కూటమికి పూర్తి మెజారిటీ రాలేదు. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత ఏర్పడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని లెఫ్ట్‌కు ఇవ్వాలని ఫ్రాన్స్ అన్‌బౌడ్ (ఎల్ఎఫ్ఐ)కు చెందిన శక్తిమంతమైన నాయకుడు జీన్ లుక్ మెలెన్‌కోన్ డిమాండ్ చేశారు. 'ఇది వామపక్ష సంకీర్ణం... చారిత్రక ఫలితాలు సాధించింది. లెఫ్ట్ తనదైన శైలిలో దేశాన్ని మరోమారు ఉచ్చులో చిక్కుకోకుండా కాపాడింది' అని అన్నారు. కాగా, ప్రధాని ఎవరన్నది వారం రోజుల్లోగా ప్రకటిస్తామని ఎన్ఎఫ్‌పీ కూటమిలోని సోషలిస్టు పార్టీకి చెందిన నాయకుడు ఒలీవర్ ఫౌరె వెల్లడించారు. ముందస్తు ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత సోషలిస్టులు, కమ్యూనిస్టులు, గ్రీన్ పార్టీ, లెఫ్ట్ అన్‌బౌడ్ ఏకతాటిపైకొచ్చి న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్ఎఫ్‌పీ)గా ఏర్పడ్డాయి. ఇదిలావుంటే ఈసారి రికార్డు స్థాయిలో 66.63శాతం పోలింగ్ నమోదైంది.1981 తర్వాత అంటే నాలుగు దశాబ్దాలలో పోలింగ్ శాతం భారీగా నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

**ప్రధాని రాజీనామా: అధ్యక్షుడి తిరస్కృతి**

అధికార పార్టీకి మెజారిటీ రాకపోవడంతో ప్రధాని గేబ్రియల్ అట్టల్ రాజీనామాకు సిద్ధమయ్యారు. తన రాజీనామా లేఖను అందజేసేందుకు అధ్యక్ష భవనానికి వెళ్లారు. అయితే అట్టల్ రాజీనామాను అధ్యక్షుడు మాక్రాన్ ఆమోదించలేదు. దేశ సుస్థిరత దృష్ట్యా ప్రస్తుతానికి ప్రధాని పదవిలో కొనసాగాలని అట్టల్‌ను మాక్రాన్ కోరినట్లు అధ్యక్ష భవన వర్గాలు వెల్లడించాయి.

## 'పంప్ హౌస్ ఇంజినీర్లు' (మొదటి పేజీ తరువాయి)

అంశాల ఆధారంగా నోటీసులు జారీ చేసి సాక్ష్యాలు నమోదు చేయనున్నారు. అనంతరం బహిరంగ విచారణ ప్రక్రియ నిర్వహించనున్నారు. విచారణ ప్రక్రియలో భాగంగా సోమవారం నాడు కాళేశ్వరం కమిషన్ ముందు పంప్‌హౌస్‌లకు చెందిన 14 మంది ఇంజినీర్లు హాజరయ్యారు. లక్ష్మీ , సరస్వతి, పార్వతీ పంప్‌హౌస్‌లకు చెందిన ఇంజినీర్లు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ తదితరులు వారిలో ఉన్నారు. వారి నుంచి అవసరమైన వివరాలు, సమాచారం తీసుకున్న కాళేశ్వరం కమిషన్, వారిని కూడా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అఫిడవిట్ల దాఖలుకు ఈ నెల 16వ తేదీ వరకు గడువు నిచ్చారు. పంప్ హౌస్‌ల నిర్మాణ సంస్థల ప్రతినిధులు కూడా కమిషన్ ముందు హాజరయ్యారు.

**కాళేశ్వరం కమిషన్ చేతికి కాగ్ నివేదిక :** ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో ఇచ్చిన నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కమిషన్‌కు సోమవారం అధికారికంగా సమర్పించింది. నివేదికను పరిశీలించిన తర్వాత అందులోని అంశాల ఆధారంగా కాగ్ అధికారులను పిలిచి పూర్తి వివరాలను తీసుకునే ఆలోచనలో కమిషన్ ఉంది. కాగా కాళేశ్వరం కమిషన్‌కు సహాయకారిగా ఉండేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా మూడు ఆనకట్టలకు సంబంధించి తమ అధ్యయన నివేదికను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌కు సమర్పించారు. అటు తుది నివేదిక ఇవ్వాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్ఎ) నిపుణుల కమిటీ, విజిలెన్స్ విభాగాన్ని కమిషన్ మరోమారు ఆదేశించింది. అంతే కాకుండా ఇటు కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా కమిషన్ ఆదేశించింది. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో పాటు లేవనెత్తిన అంశాలపై వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

## నీట్-యుజి పేపర్ లీక్ వాస్తవమే (మొదటి పేజీ తరువాయి)

దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. 'నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీటెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీటెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉంది' అని ధర్మాసనం తెలిపింది. దీనిపై కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. 'పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా? లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్ ఉంచారు? వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలి'' అని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా ప లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టిఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

## స్కిల్ వర్సిటీ (మొదటి పేజీ తరువాయి)

సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటి కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బి తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరిని తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేమి కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి, పరిశ్రమల అవసరాలు తెలుసుకుని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని సిఎం చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకుని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకు ఒక సారి సమావేశం కావాలని సిఎం వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా, ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా, మరేదైనా విధానం అనుసరించాలా అనేది కూడా పరిశీలించాలని అధికారులను సిఎం ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని సిఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## షర్మిల సీఎం ఖాయం (మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు, సీతక్క, ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, వైఎస్‌తో అనుబంధమున్న నాయకులు విచ్చేశారు. తొలుత వైఎస్ఆర్ చిత్రపటానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, షర్మిల తదితరులు పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఏపీలో కాంగ్రెస్ కార్యకర్తల త్యాగం, షర్మిల పోరాటం ఊరికే పోదన్నారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధాని, ఏపీలో షర్మిల ముఖ్యమంత్రి కావడం తథ్యమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాట తప్పం, మడమ తిప్పేది లేదనే మాట వింటే వైఎస్ గుర్తుకొస్తారని చెప్పారు. కడపలో ఉప ఎన్నికలు వస్తున్నాయనే వార్తలు వస్తున్నాయని...అదే జరిగితే కడపలో కాంగ్రెస్ గెలుపు కోసం ఊరూరా తాను తిరిగే బాధ్యతను తీసుకుంటానని చెప్పారు. ఏపీలో బీజేపీ అధికారంలో ఉందని చెబుతూ... బీజేపీ అంటే బాబు..జగన్, పవన్ అని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన పోరాడేదీ షర్మిల మాత్రమేనన్నారు. చంద్రబాబు, జగన్, పవన్ మోదీ పక్షమేనని విమర్శించారు. వైఎస్ పేరుతో వ్యాపారం చేసే వాళ్లు వారసులు కాదని, ప్రజల కోసమే పోరాడేవారే నిజమైన వైఎస్ వారసులని వ్యాఖ్యానించారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైఎస్ స్ఫూర్తితోనే ఇంత స్థాయికి ఎదిగామన్నారు. తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాసులురెడ్డి, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఏపీలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ మాజీ ఎంపీలు కేవీపీ రామచంద్రరావు, ఉండవల్లి అరుణ్‌కుమార్, పార్టీ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, షబ్బీర్ అలీ, తులసిరెడ్డి, కనుమూరి బాపిరాజు తదితరులు మాట్లాడుతూ... వైఎస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ పరిపాలన, ప్రజలకు ఆయన అందించిన సేవలను స్మరించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటేనే ముఖం నిండా చిరునవ్వు అని, నడుచుకుంటూ వచ్చే రాజసం ఉంటుందన్నారు. నేడు వైఎస్ఆర్ వారసులమని చెప్పుకునే వారంతా బీజేపీతో అంటకాగుతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ మాట్లాడారు.

**కాంగ్రెస్‌తో కలిసి పోరాటాలు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

ఏపీలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌తో కలిసి పోరాటాలు చేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ చెప్పారు. కాంగ్రెస్‌కు కమ్యూనిస్టులు అండగా ఉంటారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవించి ఉంటే రాష్ట్ర విభజన జరిగేది కాదని... అటు తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉండేది కాదని చెప్పారు.

## సంక్షేమం అంటే వైఎస్ఆర్ (మొదటి పేజీ తరువాయి)

ముఖమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన నేతలకు ప్రాధాన్యత ఇవ్వడంలో వైఎస్ఆర్ మాకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ సందర్భంగా 35 మందికి కార్పోరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామన్నారు. వైఎస్ఆర్ చేవెళ్ల నుంచి ఇఛ్ఛాపురం చేసిన పాదయాత్రే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు స్ఫూర్తిఅని, వైఎస్ఆర్ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా రాహుల్‌ని ప్రధాని చేయడం తన లక్ష్యమని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో గొప్ప పనులుచేసి ప్రజల మనస్సులో చోటు సాధించారన్నారు.

## డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తాం: డిజిపి రవిగుప్తా



ప్రజాపక్షం/హైదరాబాద్: రోజుకోక చోట వెలుగు చూస్తున్న డ్రగ్స్, గం జా యి కేసులపై డిజిపి రవిగుప్తా తీవ్రం గాస్పందిచారు.డ్రగ్స్, గంజాయి లాం టి మాదకద్రవ్యాలను పబ్బులు, బా ర్లు, క్లబ్బులు ఏమాత్రం ప్రోత్స హించినా అత్యంత కఠినమైన కేసులు న మోదు చేస్తామని డిజిపి రవిగుప్తా హె చ్చరించారు. ఆప్రాపర్టీస్ సీజ్‌చేసి డ్రగ్స్ సరఫరా చేసినవారు, వాడిన వారు సైతం జైలు ఊచలు లెక్కించాల్సిందని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం, సరఫరా పట్ల కఠిన మైన చట్టాలు ప్రయోగించి వాటి నిరోధానికి తెలంగాణ పోలీసు విభాగం, ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డ్రగ్స్ మహమ్మారిని ఉక్కుపాదంతో అణ చివేయటం మా మొట్టమొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

## పాతబస్తీలో అదుపు తప్పిన శాంతి భద్రతలు

మాజీ హోంమంత్రి

ప్రజాపక్షం/హైదరాబాద్: పాత బస్తీలోవిద్యుత్ బిల్లుల వసూలును అదానీ సంస్థకు అప్పజెప్పాలని తీసుకున్న నిర్ణయం మైనార్టీలను అవమాన పరచడ మేనని మాజీ మంత్రి మహమ్మూద్ అలీ పేర్కొన్నారు. సోమవారం తెలం గాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మూద్ అలీ మాట్లాడుతూ రాహుల్ ఆదానీని వద్దంటే రేవంత్ రమ్మంటున్నారని ఆరో పించారు. మైనార్టీలకు కెసిఆర్ ప్రతీ యేటా 2వేలకోట్ల రూపాయలను బడ్జె ట్‌లో కేటాయిస్తే రేవంత్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4వేల కోట్లు కేటాయి స్తామన్నారని, రానున్న బడ్జెట్ లో 4 వేల కోట్ల రూపాయలు మైనారిటీలకు కేటాయించి కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి కోరారు. అనాథ లకు సంబంధించిన అనీస్ ఉల్ గుర్బాను మాజీ సిఎం కెసిఆర్ కష్టపడి నిర్మిస్తే ఆ భవనాన్ని రెసిడెన్షియల్ కేంద్ర కార్యాలయంగా కాంగ్రెస్ ప్రభు త్వం మార్చడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో మైనారిటీ మంత్రి లేక పోవడం విచారకరమన్నారు. పాత బస్తీలో శాంతి భద్రతలు అదుపు తప్పాయి అని పేర్కొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం



ప్రజాపక్షం/హైదరాబాద్ : నిరుద్యోగుల సమస్యలు, డిమాండ్‌లు, ప్రభుత్వంకు సూచనలపై సోమవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నిరుద్యోగులకు అండగా పౌరసమాజం ఉందని, ఈ సమావేశం ద్వారా నిరుద్యోగులకు ధైర్యం ఇచ్చారు. సిగ్నల్ టివి తెలుగు మీడియా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగుల ప్రతినిధులతో పాటు ప్రొఫెసర్ హరగోపాల్, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ , గాదె ఇన్నయ్య, తెలంగాణ విఠల్ , సామాజిక వేత్త మురళీ మనోహర్, సేవాలాల్ సేనా అధ్యక్షుడు సంజీవ్ నాయక్, బిఆర్‌ఎస్‌వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షుడు రాజారాం యాదవ్ , బిజెవైఎం నేత మహేష్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వానికి, నిరుద్యోగులకు మధ్య చర్చల నిమిత్తం ప్రొఫెసర్ హరగోపాల్‌ను మధ్యవర్తిత్వం వహించాల్సిందిగా సమావేశం తీర్మానించడంతో పాటు ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపింది. మరికొన్ని తీర్మానాలు ఇవీ..నిరుద్యోగులు ఎవరు ధైర్యం కోల్పోవద్దని, క్షణికావేశానికి గురై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని కోరింది. నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలని, నిరుద్యోగులపై పోలీసులను ప్రయోగించవద్దని కోరింది. ప్రభుత్వం నుంచి వచ్చే స్పందనను బట్టి పౌరసమాజం తరుపున తదుపరి కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించింది.

## అభివృద్ధికి ఇస్తామన్న రూ.10కోట్లు ఎక్కడా?



ఎంఎల్‌ఎ పాల్వాయి హరీష్

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రతి నియోజకర్గం అభివృద్ధికి సంబంధించి రూ.10కోట్ల చోప్పున ఇస్తామన్న ప్రత్యేక నిధులను తక్షణమే కేటాయించాలని సిర్పూర్ ఎంఎల్‌ఎం, పాల్వాయి హరీష్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయ న మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధికి ఇస్తామన్నా రూ.10 కోట్లు ఎ ప్పుడు ఇస్తారో ప్రభుత్వం వెంటనే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు నిధుల కొరత కారణంగా పారిశుధ్యం పడకేసిందని ఆరోపించారు. నిధుల లేమి కారణంగా కార్మికులకు గత 45 నెలలుగా జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణలోపంతో చికన్ గున్యాతో పాటు విషజ్వరాలతో ప్ర జలు మంచానబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవేమి పట్టకుండా కాంగ్రెస్ నాయకత్వం మా త్రం. ఇతర పార్టీ నాయకులను కొనే పనిలో నిమగ్నమైందని ఆరోపించారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.కేశవరావు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి పార్టీలో చేర్చుకున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సంగతి ఏమిటని, వారందరూ రాజీనామా చేసి పోటీ చేయించే దమ్ముందాని ఆయన ప్రశ్నించారు.

## 17 నుండి 25 వరకు రాష్ట్ర వ్యాపితంగా సదస్సులు

రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాపక్షం /హైదరాబాద్: మైనారిటీలపై దాడులకు, రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకునే ప్రయత్నాలను వ్యతిరేకంగా రాష్ట్రంలో మత సామరస్యం కాపాడుకోవడానికి తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యపరిచేందుకు రాష్ట్ర వ్యాపితంగా క్యాంపెయిన్ చేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. 17 నుంచి 25 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహించాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల మధ్య శాంతియుత సహజీవన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని, ప్రజల పట్ల మతపరమైన భావోద్వేగాలు, ఘర్షణలు పెంచే వాతావరణం సృష్టిస్తున్నారని, తద్వారా ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చుతున్నారని వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సోమవారం జరిగిన వామపక్షాల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇ.టి.నరసింహా, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డి.జి.నరసింహారావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేతలు రమ, రామచందర్, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత ఎం.శ్రీనివాస్, ఆకుల పాపయ్య, ఎంసిపిఐ నుండి వనం సుధాకర్, ఎస్‌యుసిఐ(యు) నాయకురాలు రవితేజ, ఆర్‌ఎస్‌పి నాయకులు ఎ.జానకిరాములు పాల్గొన్నారు. రాష్ట్రంలో బిజెపి ఓట్లు సీట్లు పెరిగిన నేపథ్యంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు సంబంధించిన సంస్థలు మైనారిటీలపై దాడులు మరింత విస్తృతంగా చేస్తున్నాయని వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మెదక్‌లో 4గంటల పాటు ఆస్తుల విధ్వంసం చేయడంతోపాటు, బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, జనగామ తదితర ప్రాంతాల్లోగోరక్షణ పేరుతో దాడులు చేసారని తెలిపాయి. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి రావడం, మోడీ మళ్ళీ ప్రధానమంత్రి కావడంతో దేశ వ్యాపితంగానే ఇలాంటి ఘర్షణలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోనే కాకుండా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, హిమాచల్‌ప్రతేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు చేసారని వివరించాయి. పేదల మధ్య మతంపేరుతో చిచ్చు పెట్టడం ప్రజా ప్రయోజనాలకు నష్టమని వామపక్షాలు తెలిపాయి.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత లేని గుడ్ల పంపిణీ



మంత్రి సీతక్క సీరియస్

తక్షణమే నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్: పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నాతణ్య లేని గుడ్లతో పాటు పలు వస్తువులు పంపిణీ అవుతున్నట్లు వస్తున్న వార్తలపై తక్షణమే సమగ్ర నివేదిక అందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారులను అదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క అధికారులతో సమీక్షించారు. ఈ అంశంపై మంత్రి సీతక్క అధికారులపై అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యతలేని గుడ్లను పంపిణీ చేస్తే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని తెలియదా అం టూ మంత్రి సీతక్క అధికారులపై సీరియస్ అయ్యారు.వారికి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ కేంద్రాలకు కాంట్రాక్టర్లు నాసిరకం గుడ్లు, వస్తువులు సరఫరా చేస్తే, వాటిని అంగన్వాడీ కేంద్రాలు తిరస్కరించి ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. లేకపోతే సంబంధిత అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక సిబ్బందిని బాధ్యుల్ని చేయడంతో నాసిరకం వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వస్తువుల సరఫరా చేసే కాంట్రాక్టులను గత ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించడంతో కొంతమంది కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మంత్రి మండి పడ్డారు. అందుకే కాంట్రాక్టుల గడువును తగ్గించే ఆలోచన చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీలకు అందుతున్న వస్తువుల సరుకుల నాణ్యతను పర్యవేక్షించేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవడంతోపాటు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులకు సూచించారు. మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, మహిళా సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**సెర్ప్ పై సీతక్క సమీక్ష** : కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)పై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌తో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు.సెర్ప్ ద్వారా అమలవుతున్న పథకాల తీరు, బడ్జెట్ ప్రతిపాదనలను మంత్రి సీతక్క అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకపోవడం వల్ల చాలా వరకు కేంద్ర నిధులను సరిగా వాడుకోలేక పోయామని అధికారులు సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. వివిధ పథకాల కోసం ప్రభుత్వం తన వాటా నిధులను మంజూరు చేస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులను రాబట్టుకోవచ్చని అధికారులు తెలిపారు. దీంతో పథకాల వారీగా పెండింగ్ మ్యాచింగ్ గ్రాంట్ల వివరాల జాబితాను సమర్పించాలని అధికారులకు సీతక్క ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభు త్వంలా కాకుండా, తమ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ కోసం అవసరమైన నిధులను కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# ఫార్మా కంపెనీలు సిఎస్ఆర్ నిధులు కేటాయించాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల దామోదర రాజనర్సింహ



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల పూర్వ వైభవానికి సామాజిక బాధ్యతగా ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ నిధులను విరివిరిగా అంధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల దామోదర రాజనర్సింహ అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలోని తన కార్యాలయంలో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల బలోపేతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోని 12 ప్రముఖ ఫార్మా కంపెనీల సిఎస్ఆర్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులలో ప్రాధాన్యత రంగాలైన పేషంట్ కేర్, పారిశుధ్యం, డైట్, బయో మెడికల్ వేస్టేజ్, తాగునీటి సరఫరాలతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రం గాలతో పాటు బాలికల విద్య లాంటి అంశాలలో ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ ఫండ్స్‌ను అం దించాలని కోరారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల బలోపేతానికి ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ విధులను విడుదల చేయడానికి సానుకూలంగా స్పందించాయి. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఉ స్మానియా, గాంధీ అస్పత్రుల పూర్వ వైభవానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మె రుగైన సేవలు అందించేందుకు రాష్ట్రంలోని ప్ర ముఖ ఫార్మా కంపెనీలు సామాజిక బాధ్యతగా తమ సిఎస్ఆర్ నిధులను కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని 12 ప్ర ముఖ ఫార్మా కంపెనీల సిఎస్ఆర్ ఫండ్స్ విభాగాధిపతులు ఈ వారంలో ఆస్పత్రులకు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై సాంకేతికపరమైన నివేదికను సమర్పిస్తామన్నారు. ఆసుపత్రులలో రోగులకు అవసరమైన, నాణ్యమైన, మెరుగైన సేవలను అందించేందుకు, మౌలి క సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగే ందర్, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, మైలాన్ లాబరేటరీ నుంచి మిచెల్లె డొమినికా, గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ నుండి కె రఘురామన్, నాట్కో ఫార్మా నుండి ఎం.వంశీకృష్ణ, భారత్ బయో ఇంటర్నేషనల్ లిమిటెడ్ నుండి ప్రవీణ్, డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ నుండి శ్రీనివాస్ రెడ్డి అరబిందో ఫార్మా లిమిటెడ్ నుండి పి. హరీశ్ బాబు, హెట్రో డ్రగ్స్ నుండి ఎం. సుధాకర్, బాయిలజికల్ ఈ లిమిటెడ్ నుండి కృష్ణ చైతన్య, ఎంఎస్ఎన్ లాబరేటరీ నుండి సురేందర్ రెడ్డి, దివిస్ లేబరేటరీ నుండి కే సుబ్బా రావు, విర్కో డ్రగ్స్ నుండి ప్రవీణ, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుండి లోకేశ్, మిడ్‌డే, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే నిరంతర ఆందోళనలు

తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం హెచ్చరిక




ప్రజాపక్షం/హైదరనాబాద్: సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరించాలని, ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా నిరంతర ఆందోళనలు చేపడతామని, ఆటోలతో రహదారులను దిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ వందలాది మంది ఆటో డ్రైవర్లతో సోమవారం హైదరాబాద్ హిమాయత్‌నగర్, వైజంక్షన్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించింది. ఆటో కార్మికులు ఎర్ర జండాలు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ 2013 సంవత్సరం నుండి నేటివరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వందశాతం పెరిగాయని, కానీ అప్పటి నుండి నేటివరకు ప్రభుత్వాలు ఒక్కసారి కూడా ఆటో మీటర్ చార్జీలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ రవాణారంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అర్హులైన ఆటో కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. కొత్త ఆటో పర్మిట్లు జారీచేయాలని వి జ్ఞప్తి చేసారు. ఈ ప్రదర్శనలో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొంరెల్లి బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, నేతలు ఎ.బిక్షపతి యాదవ్, ఎండి. ఒమేర్ ఖాన్, ఎస్‌కె.లతీఫ్, జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు ఊపునిచ్చిన గొప్పకవి, గాయకుడు నిస్సార్

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: దశాబ్దాల పాటు తన పాటలతో ప్రజా ఉద్యమాలకు ఊపునిచ్చిన గొప్ప కవి, గాయకుడు నిస్సార్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకట్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి నేత, విప్లవ కవి, గాయకుడు మహ్మద్ నిస్సార్ 4వ వర్ధంతి సభ హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మగ్ధూమ్‌భవన్‌లో సోమవారం జరిగింది. సభలో చాడ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, అరసం తెలంగాణ అధ్యక్షులు పల్లేరు వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్, సమన్వయ కార్యదర్శి కెవిఎల్‌డ తదితరులు నిస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిస్సార్ తన పాటలతో ప్రజలలో చైతన్యం కలిగించారని తెలిపారు. ''పండూ వెన్నెల్లలోన.. పాడేటి పాటలేమాయే.. మన పల్లెటూరిలోనా ఆడేటి ఆటలేమాయే''వంటి పాటలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయన్నారు. దోపిడీ పాలన అంతం కావాలని, అవినీతిని, వారసత్వ రాజకీయాలను యువతరం ఎదిరించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, మార్పు సాధించాలని ఆయన ఎన్నో పాటలు రచించారని ఆ యన గుర్తు చేసారు.ఈ సభలో అరసం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్రమోహన్ గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల రాజ్‌కుమార్, కార్యదర్శి జె.కుమార్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పొలిటికల్ గేమ్

విభజన సమస్యల పేరుతో చంద్రబాబు ఎంటర్ అయ్యారు

ఎపిలో చేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో ఆడాలని భావిస్తున్న బిజెపి

చంద్రబాబు పావుగా వాడుతున్న బిజెపి

టిడిపి, జనసేన పేరుతో కాంగ్రెస్‌ను దెబ్బతీసే కుట్ర

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్య




ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విభజన సమస్యల పేరుతో చంద్రబాబు రెండు రాష్ట్రాల అంశంలోకి ఎంటర్ అయ్యారన్నా రు. గాంధీ భవన్‌లో ఆయన సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎపిలో చేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో ఆడాలని బిజెపి భావిస్తోందని విమర్శించారు. అందుకు చంద్రబాబు పావుగావ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని బిజెపి చూ స్తోందని మండిపడ్డారు. ఐటికి పునాదులు వేసిం ది కాంగ్రెస్ పార్టీ అన్నారు. అయితే దానిని చంద్రబాబు కొనసాగించారన్నారు. తెలంగాణలో బిజె గేమ్ స్టార్ట్ చేసిందని, టిడిపిని ముందుబెట్టి గేమ్ ఆడుతోందన్నారు. తెలంగాణను కూడా బిజెపి కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణలో అడుగు పెట్టి, రెండు కళ్ల సిద్ధాంతం రాజకీయాన్ని మొదలు పెట్టారని విమర్శించారు. తమ పార్టీని తెలంగాణలో దెబ్బతీసేందుకే టిడిపి, జనసేనలను రంగంలోకి దించిందన్నారు. ఎపిలో చేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో ఆడాలనుకుంటున్నారని విమర్శించారు. వివిధ కేసుల్లో ఉన్నవారు బిజెపిలో చేరారని ఆరోపించారు. దేశంలో బలమంతా ఈడి, సిబిఐ, ఐటి చేతిలోనే ఉందన్నారు. ఇప్పటి వరకు బిజెపిలో చేరిన వారంతా వివిధ కేసుల్లో ఉన్నావారే ఉన్నారని అన్నారు. ఇంత కన్నా సాక్ష్యం ఏం కావాలి అని ప్రశ్నించారు.


## 'ధన్వంతరి' బాధితులకు ఊరట

సీజ్ చేసిన ఆస్తులు అమ్మేందుకు సిసిఎస్ కసరత్తు



ప్రజాపక్షం/హైదరాబాద్:'ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ (డిఎఫ్‌ఐ)' చేతిలో మోసపోయిన బాధితులను ఆదుకునేందుకు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) పోలీసులు నడుం భిగించా రు.బాధితులందరికి న్యా యం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని సిసిఎస్ డిసిపి శ్వేతారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం శ్వేతారెడ్డి బాధితులతో ప్రత్యేకంగా సమావేశమై కేసు వివరాలను వారికి వివరించారు. దర్యాప్తు అధికారులు ఈ కేసులో తీసుకోవాల్సిన చర్యలను కూలంకశంగా వారికి వివరించారు. బాధితులందరికి చట్టబద్దంగా న్యాయం చేస్తామని డిసిపి హామి ఇచ్చారు. ఇప్పటికే డిఎఫ్ఐకి సంబంధించిన 30 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేశామని, దీనిపై ఫోఎన్సీక్ ఆడిట్ కూడా జరిగిందని తెలిపారు. బ్రాహ్మణ సంఘం పేరుతో ఈ సంస్థ తక్కువ ధరకే ప్లాట్లు విక్రయిస్తామని నమ్మించి ఎపి, తెలంగాణకు చెందిన 4000 మంది బాధితులను మోసగించి వందలాది కోట్లను కొల్లగొట్టిన విషయం తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు కేసు నమోదు ట్రస్ట్ డైరెక్టర్ పి.కమలాకర్ శర్మతో పాటు ఇతర డైరెక్టర్లను అరెస్టు చేశారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే బాధితులకు రావాల్సిన డబ్బు మాత్రం నిందితుల వద్ద రివకరీ కాలేదు. దీంతో పోలీసులు ట్రస్ట్ పేరుపై వైజాగ్‌లోని అంకపల్లి, అంబర్‌పేట, విజయవాడ గన్నవరం, సిద్దిపేట, మిడ్జిల్ హైదరాబాద్‌లో ఖరీదు కంపెనీలు, భవనాలు, వ్యవసాయ భూములను గుర్తించారు. ఈ ఆస్తులను సిసిఎస్ పోలీసులు సీజ్ చేశారు. ఒక్క హైదరాబాద్‌లోఇన ఈ సంస్థకు ఉన్న 450 ఎకరాల భూమిని సైతం సీజ్ చేశారు. సీజ్ చేసిన ఆస్తులు విక్రయించేందుకు కోర్టు అనుమతి కోరారు. ఇటీవలే కోర్టు నుంచి అనుమతి కూడా లభించడంతో పోలీసులు తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. డిఎఫ్ఐ ఆస్తులు విక్రయించేందుకుపోలీసులు సిద్ధమయ్యారు. ఆఆస్తులు గనుక విక్రయిస్తే సుమారు రూ.500 కోట్లకుపైగా రావచ్చని అంచనావేస్తున్నారు.

# బలపరీక్ష నెగ్గిన హేమంత్ సోరెన్



మాజీ సిఎం చంపయి సహా 11 మంది మంత్రులుగా ప్రమాణం

రాంచీ : జార్ఖండ్ అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం విజయం సాధించింది. 81 మంది సభ్యులున్న అసెంబ్లీలో సోరెన్ సర్కారుకు 45 మంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఓటు వేశారు. బలపరీక్ష అనంతరం జెఎంఎం నేతృత్వంలోని కూటమికి చెందిన 10 మంది ఎంఎల్‌ఎలు, మాజీ ముఖ్యమంత్రి చంపాయి చంపాయిసోరెన్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా, అసెంబ్లీ జరిగిన బలపరీక్ష సందర్భంగా బిజెపి, ఎజెఎస్‌యు శాసనసభ్యులు సభను వాకౌట్ చేశారు. బిజెపి నేతృత్వంలోని కూటమిలో కాషాయ పార్టీకి 24 మంది సభ్యులు ఉండగా,ఎజెఎస్‌యుకు ముగ్గురు ఎంఎల్‌ఎలు ఉన్నారు. బలపరీక్షలో పూర్తయిన తరువాత హేమంత్ సోరెన్ మాట్లాడుతూ అధికార కూటమి బ లాన్ని, ఐక్యతను ఈ రోజు ప్రతి ఒక్క రూ చూశారన్నారు. స్పీకర్‌కు, కూటమి ఎంఎల్‌ఎలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. 2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జెఎం ఎం నేతృత్వంలోని కూటమి సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. అదే విధంగా బలపరీక్ష సమయంలో సభలో హేమంత్ మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించి బిజెపికిఎలాంటి ఎజెండా లేదన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దే శ ప్రజలు బిజెపికి అద్దాన్ని చూపించారని ఎద్దేవా చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోను ఆ పార్టీ జెఎంఎం నేతృత్వంలోని కూటమి నుంచి గట్టి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, ఓ టింగ్ సమయంలో 75మంది ఎంఎల్‌ఎలు అసెంబ్లీలో ఉన్నారు. స్వతంత్ర శాసనసభ్యుడు సర యూ రాయ్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. వి శ్వాస పరీక్ష అనంతరం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సిపిరాధాకృష్ణన్ చంప యి సోరెన్‌తో సహా 11మంది నేతలతో ప్రమా ణం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సహా జెఎంఎం నేతృత్వంలోని కూటమికి చెందిన ఇతర సీనియర్ రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. 4న జార్ఖండ్ 13వ ముఖ్యమంత్రిగా జెఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు హే మంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేయడానికి ఒకరోజు ముందు చంపయి సోరెన్ సిఎం పదవికి రాజీనా మా చేశారు. మళ్లీ ఆయన సోమవారం మంత్రి గాప్రమాణస్వీకారం చేశారు. చంపయి సోరెన్ మాట్లాడుతూ.. సిఎంగా నేను తక్కువ వ్యవధిలో ఏం చేసినా అందరికంటే ముందున్నానని.. ఇప్పు డు నాకు ఎలాంటి బాధ్యతలు ఇస్తారో చూ ద్దామన్నారు. ముఖ్యమంత్రితో కూడిన 12 మంది సభ్యుల కేబినెట్‌లో కాంగ్రెస్‌కు చెందిన జమ్తారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీ, మహాగామా ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్, జెఎంఎంకు చెందిన లతేహర్ ఎమ్మెల్యే బైదినాథ్ రామ్‌సు చోటు లభించింది. అంతకుముందు చంపయి సోరెన్ క్యాబినెట్‌లోని మంత్రుల జాబితా నుండి రామ్ పేరు చివరి క్ష ణంలో గల్లంతయింది. ఇది తనకు తీవ్ర అవమానమని అప్పట్లో ఆయన పేర్కొన్నాడు. మంత్రి పదవులను నిలుపుకున్న వారిలో కాంగ్రెస్‌కు చెందిన రామేశ్వర్ ఒరాన్, బన్నాగుప్తాతో పాటు, జెంఎం ఎం నుంచి మిథిలేష్ కుమార్ ఠాకూర్, హఫీజుల్ హసన్, దీపక్ బిరువా, బేబీ దేవి, ఆర్‌జెడి నుంచి సత్యానంద్ భోక్తా ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
No. 02/1 TO 2/TO/EE/R&B/MBD/2024-25, టెండర్ నోటీసు తేది: 05.07.2024
పనుల సంఖ్య: 12, పని పేరు: దిగువ సంతకందారు సంతకం చేసిన (R&B) సెక్షన్ కింద రోడ్లకు ఎ.ఎం., మొ।।వి. మొత్తం ఇసివి: రూ.47.10 లక్షలు. ఆఖరి తేది: 11.07.2024న మ.3.30గం.ల వరకు. ప్రారంభ తేది: 11.07.2024. మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- జిల్లా రోడ్లు & భవనాల అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మహబూబాబాద్.
DIPR R.O. No. : 267-DP/CL/ADVT/1/2024-25 Date: 08-07-2024

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ శాఖ
Lr.No. Tender Notice No. D4/01/2024-25, తేది: 04.07.2024
ఈ కార్యాలయంలో 2024-2025 & 2025-2026 రెండు సంవత్సరాల కొరకు స్టేషనరీ సామాగ్రి సరఫరా చేయడం. టెండర్ స్వీకరణ తేదీలు: 15.07.2024 నుండి 23.07.2024న సా.5.00గం.ల వరకు. టెండర్ ప్రారంభ తేది: 24.07.2024న ఉ.11.30గం.లకు. మరిన్ని వివరాలకు www.eprocurement.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంబి ఇట్రా డివిజన్, రంగారెడ్డి జిల్లా.
DIPR R.O. No. : 257-DP/CL/ADVT/1/2024-25 Date: 08-07-2024

ప్రజాపక్షం
మంగళవారం, జులై 09

## పచ్చి మితవాదులకు ఫ్రాన్స్ చెక్

ఫ్రెంచి జాతీయ అసెంబ్లీకి ఆదివారంనాడు జరిగిన రన్–ఆఫ్ ఎన్నికల్లో ఓటర్లు తమ దేశం పచ్చిమితవాదశక్తుల చేతిలోకి వెళ్లకుండా కాపాడుకున్నారు. అనూహ్యమైన ఎన్నికల్లో ఆదరాబాదరా 'పాపులర్ ఫ్రంట్'గా ఏర్పడిన వామపక్ష శక్తులకు అత్యధిక స్థానాలు అప్పగించారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ సెంట్రిస్టు అలయెన్స్‌ను కత్తిరించి మధ్యలోనే నిలబెట్టారు. అధికారం అతిచేరువ అయిందని భావించిన పచ్చిమితవాది మారెన్ లీ పెన్ సారధ్యంలోని నేషనల్ ర్యాలీ (ఎన్ఆర్) గతంకన్నా సీట్లు పెరిగినా మూడవ స్థానంలోనే ఉండిపోయింది. 577 సీట్లు కలిగిన జాతీయ అసెంబ్లీలో ముగ్గురు ప్రధాన ప్రత్యర్థుల బలాబలాలు: పాపులర్ ఫ్రంట్ 188; మాక్రాన్ సెంట్రిస్ట్ అలయెన్స్ 166; లీపెన్ నేషనల్ ర్యాలీ 142. చిన్నచిన్న మితవాద, అతివాద గ్రూపులకు మిగతా 86 సీట్లు లభించాయి. యూరోపియన్ యూనియన్ మూలస్తంభాల్లో ఒకటి, ఇయులో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన ఫ్రాన్స్‌లో ఆ ఖండంలోని ప్రతికూల రాజకీయ పరిస్థితుల్లో సోషలిస్టులు, కమ్యూనిస్టులు, మధ్యేమార్గవాదులు, గ్రీన్స్ (పర్యావరణవాదులు)తో కూడిన వామపక్షం నిలదొక్కుకోవటం అత్యంత సానుకూల పరిణామం. ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని శక్తులు, వ్యాఖ్యాతలు – దేశం మరో మూడు వారాల్లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న దశలో రాజకీయ అస్థిరత ఇబ్బందికరం అని వాపోతున్నారు. రద్దయిన జాతీయ అసెంబ్లీలో మాక్రాన్ పార్టీ పాలక పార్టీగా ఉన్నా దానికి మెజారిటీ లేదు. ఇతర పక్షాలు దాన్ని దించకుండా ఖర్చ్‌ల పడుతూ ఉండేవి. ఇప్పుడు మాక్రాన్ పార్టీ వామపక్ష ఫ్రంట్‌తో అవగాహనతో స్థిరమైన సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేయవచ్చు. ఎందుకంటే పచ్చిమితవాదులతో చేతులు కలపలేరు. ఇంకా రెండేళ్లకుపైగా జాతీయ అసెంబ్లీ పదవీకాలం ఉన్నప్పటికీ ఆయన జూన్ 9న ఆకస్మికంగా జాతీయ అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలు ఆదేశించింది దేశం పచ్చిమితవాదుల చేతిలోకి వెళ్లే ప్రమాదాన్ని నివారించడానికే కదా! యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో శ్రీమతి లీ పెన్ పార్టీ మెజారిటీ సాధించినందున మాక్రాన్ జాతీయ అసెంబ్లీ రద్దు చేశారు. ఓటర్ల వద్దకు వెళితే వారు 'స్వస్థత' ఇస్తారని ఆయన భావించారు. అయితే ఆ జూదం ప్రధాన లక్ష్యం సాధించినా, తనకు బెడిసికొట్టింది.

పెద్దపార్టీగా అవతరించిన తమ ఫ్రంట్‌ను ముందుగా ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని, దేశాన్ని పరిపాలించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పాపులర్ ఫ్రంట్‌లోని వామపక్ష నాయకుడు జీన్–లుక్ మెలెన్‌చాన్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. అయితే అధ్యక్షుని ఆర్థిక ఎజెండాతో పాపులర్ ఫ్రంట్‌కు తీవ్రమైన భేదాభిప్రాయాలున్నాయి. ప్రజాసంక్షేమంపై పెద్ద ఎత్తున వ్యయాన్ని ఫ్రంట్ వాగ్దానం చేసింది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో దానికి వ్యతిరేకంగా కఠినవైఖరి తీసుకుంటుంది. వామపక్ష సంఘటనను 'తీవ్రవాద'గా నిందించిన మాక్రాన్, వారి ఆర్థిక కార్యక్రమం ప్రజాధనంపై వేలకోట్ల యూరోలు వాగ్దానం చేసిందని, అందుకోసం అధిక ఆదాయపరులపై, సంపన్నులపై పన్నులు పెంచాల్సి ఉంటుందని, ఈ కార్యక్రమం ఫ్రాన్స్‌ను వినాశకరమని ఎన్నికల ప్రచారంలో నిందించారు. ఫ్రాన్స్ ఇప్పటికే అధిక రుణభారంతో ఉందని ఇయు పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షలు, పాలకుల ఆదేశంనుండి మాక్రాన్ పార్టీ పరాజయం నేర్పిన పాఠాలతో ఆయన అనుసరిస్తున్న మితవాద విధానాలను ఓటర్లు పాక్షికంగానైనా తిరస్కరించారు. రాజకీయంగా ఆయనతో విభేదించే ప్రధానమంత్రితో కలిసి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వారు కల్పించారు. మాక్రాన్ అధ్యక్ష పదవీకాలం మరో మూడు సంవత్సరాలు ఉంది. వామపక్షంతో అయిష్టంగానైనా కలిసి ప్రయాణించకతప్పదు. తమపార్టీ ఓడినా, సీట్లు పెరిగిన సంతృప్తిలో ఉన్న లీపెన్ ప్రకటన మాక్రాన్‌కు హెచ్చరిక. మా విజయం వాయిదా పడింది. రేపటి విజయానికి ఈ ఎన్నికలు భూమిక నిర్మించాయి అన్నారు 2027లో నాల్గవసారి అధ్యక్ష పదవికి పోటీ చేయనున్న లీ పెన్.


# పాఠాలు నేర్వకపోతే చరిత్ర క్షమించదు

ఎవరైనా సరే ఎదురుదెబ్బ తగిలినప్పుడు పాఠాలు నేర్చుకుంటారు. పంథాను మార్చుకుంటారు. తప్పులు సరిదిద్దుకుంటారు. పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ, కాలానికీ, రాజ్యానికీ, ప్రజలకూ, రాజ్యాంగానికీ అతీతుడిలా ప్రవర్తించే భారత ప్రధాని నరేంద్ర మోదీకి మాత్రం ఈ సూత్రం వర్తించదు. తన పదేళ్ల పదవీకాలంలో జరిగిన పొరపాట్లు, ఎదురైన వైఫల్యాలను ఏమాత్రం లక్ష్యపెట్టడం లేదు. ప్రజలు వ్యతిరేకించినా, తక్కువ సీట్లకే పరిమితం చేసినా, తన వైఖరిని మార్చుకోలేదు. నీట్ వ్యవహారం దేశాన్ని కుదిపేస్తున్నా చలించలేదు. ఇప్పుడు అస్సాంలో వరద బీభత్సం కొనసాగుతున్నా, అక్కడికి వెళ్లడానికిగానీ, ప్రజలకు మనోధైర్యాన్ని ఇవ్వడానికిగానీ మోదీ ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయుకుడు రాహుల్ గాంధీ సోమవారం స్వయంగా వెళ్లి బాధితులను పరమార్శించారు. ఆ మాత్రం బాధ్యత కూడా ప్రధాని తీసుకోలేదు. ఇక మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండ గురించి ఎంత తక్కువగా ప్రస్తావిస్తే అంత మంచిది. కేంద్రంతోపాటు రాష్ట్రంలోనూ తమ ప్రభుత్వమే ఉంటే, 'డబుల్ ఇంజిన్' అద్భుతంగా పని చేస్తుందని, అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని చెప్పిన మాటలన్నీ నీటి మూటలని మణిపూర్ పరిస్థితులు నిరూపిస్తున్నాయి. రాహుల్ గాంధీ అస్సాం నుంచి మణిపూర్ వెళ్లి, అక్కడ హింసాత్మక అల్లర్ల కారణంగా నిరాశ్రయులై, శిబిరాల్లో తలదాచుకుంటున్న వారిని కలిసి, 'ఇండియా' కూటమి యావత్తు బాసటగా నిలుస్తుందని చెప్పారు. ప్రధాని మోదీకి ఇప్పటి వరకూ మణిపూర్ బాధితులను పరామర్శించేటంత ఓపికగానీ, తీరికగానీ లేకపోయాయి. పదేళ్ల క్రితం ఆయన ఎన్ని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నది సింహావలోకనం చేసుకుంటే, ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్న విషయం బయటపడుతుంది. అభివృద్ధికి గుజరాత్‌ను పర్యాయపదంగా పేర్కొంటూ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోదీ ఒక ఊహాజనితమైన ప్రపంచాన్ని ప్రజల కళ్ల ముందు ఆవిష్కరించారు. గుజరాత్ మోడల్‌ను అనుసరించి, దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామంటూ నమ్మబలికారు. విదేశాల్లో మూలుగుతున్న భారతీయుల నల్లధనాన్ని తెప్పిస్తానని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తానని హామీలు గుప్పించారు. కానీ, తన మాటలు నమ్మి, రెండు పర్యాయాలు భారీ మెజారిటీ తెలిపించిన ప్రజలకు న్యాయం చేయలేకపోయారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' లేదా 'వికసిత్ భారత్'... ఒక్కోసారి ఒక్కో నినాదంతో ప్రజల ముందుకు రావడం, హడావుడి చేయడం, లేని అభివృద్ధిని ఉన్నట్టు చూపడం బిజెపి సర్కారుకు అలవాటుగా మారింది. మోళీ విద్యలో మోదీని మించిన వారు లేరని ఎన్నో సందర్భాల్లో రుజువైంది. ఆయన చేసే రాజకీయ జిమ్మిక్కులకు అంతనేది ఉండదు. అసలు సమస్యలను పక్కకుపెట్టి, ప్రజల దృష్టిని మళ్లించడానికి అనవసర భయాలను సృష్టించడం, ఊహాత్మక ప్రమాదాలను వ్యూహాత్మకంగా ప్రజల మనసుల్లోకి ఎక్కించడం మోదీకి అలవాటేనన్న విమర్శల్లో నిజం ఉందనే అనుకోవాలి. గత పదేళ్లలో మోదీ సర్కారు వైఫల్యాలను గమనిస్తే, ఈ వాదనకు బలం చేకూరుతుంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించే ఏ మతాన్నీ ఉపేక్షించబోమని 2015 ఎన్నికల సమయంలో స్పష్టం చేసిన మోదీ, హిందూ, ముస్లింల ఐక్యతే దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రధానమని ఉపదేశాలు చేశారు. కానీ, ఆచరణలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ముస్లింలను.. వారి కుటుంబాలను.. ప్రస్తావిస్తూ మోదీ చేసిన వ్యాఖ్యలు, వారికి సౌకర్యాలు సమకూర్చడానికి హిందూ మహిళలు చివరికి తమ తాళిబొట్లను కూడా త్యాగం చేయాల్సి వస్తుందన్న హెచ్చరికలకు అర్థం ఏమిటి? మత సహనం అంటే అర్థం... ఐకమత్యానికి గీటురాయి ఇదేనా? భిన్న సంస్కృతులు, భాషలు, మతాలు, కులాలతో కూడిన మన దేశంలో ఇలాంటి విద్వేష ప్రకటనలు ఎంతటి విధ్వంసాలకు దారితీస్తాయో తెలియదా? ఇక, అభివృద్ధి అంటే కొద్ది మంది వ్యక్తులు, కుటుంబాలకే పరిమితం కావడానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే కారణం. ధనిక, పేద వర్గాల మధ్య అఘాథం రోజురోజుకూ పెరుగుతునే ఉంది. కాగితాల్లో... గణాంకాల్లో... సూచీల్లో కనిపిస్తున్న ప్రగతి కాగడా పెట్టి వెతికినా నిజజీవితాల్లో కనిపించడం లేదు. రాజ్యాంగ పీఠికలో పొందుపరచిన సామ్యవాద లక్ష్యానికి తూట్లు పొడిచింది. మత హింసను రెచ్చగొడుతూ, లౌకికవాదానికి చరమగీతం పాడింది. బిజెపిలో అంతా తానై వ్యవహరిస్తున్న మోదీ అనుసరిస్తున్న విధానాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఆకలి సూచీలో మన దేశం దాదాపు అట్టడుగున ఉందంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. పెరుగుతున్న నిరుద్యోగమే ఆకలితో అల్లాడుతున్న వారి సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం. మితిమీరిన ప్రైవేటీకరణ, కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే నిరుద్యోగ సమస్యను పెంచిపోషిస్తున్నాయి. ఉపాధి కల్పనలో దారుణ వైఫల్యాన్ని మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకూ గుర్తించనే లేదు. ఇంతకంటే దారుణం ఏముంటుంది? వ్యవసాయ రంగంలోనూ దేశం తిరోగమనంలో పరుగులు తీస్తున్నది. 2023 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని 2014లో ఇచ్చిన హామీకి, వ్యవసాయం పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి ఎక్కడా పొంతన లేదు. రైతులు సుమారు ఏడాది పాటు వివిధ రీతుల్లో ఉద్యమాలు నిర్వహించి, వివాదాస్పదమైన మూడు సాగు చట్టాలను రద్దు చేయించగలిగారు. కానీ, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత వంటి ఇతరత్రా డిమాండ్లపై ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వ్యవసాయ రంగాన్ని లాభవంతమైన పరిశ్రమగా తీర్చిదిద్దడం జరగనేలేదు. మోదీ తొలి విడత అధికారంలోకి వచ్చిన తర్వాత, వ్యవసాయ రంగంలో ఉపాధి మందగించింది. ప్రచ్ఛన్న నిరుద్యోగం పెరిగిపోతున్నది. 1983లో వ్యవసాయ రంగంలో 61 శాతం మంది పురుషులు ఉపాధి పొందుతుండగా, 2021 నాటికి 37 శాతానికి పతనమైంది. వ్యవసాయాన్ని ఎంత వదులుకొని, ఉపాధి కోసం ఎంతో మంది ఇతరత్రా మార్గాలను అన్వేషిస్తున్నారని, వలసబాట పడుతున్నారని ఈ అధికారిక గణాంకాలు రుజువు చేస్తున్నాయి. గత పదేళ్ల కాలంలో వ్యవసాయ, నిర్మాణ రంగాల్లో వేతనాలు 10.5 శాతం నుంచి 12 శాతానికి పెరిగితే, ధరలు ఏకంగా 22 శాతానికి దూసుకెళ్లాయి. ద్రవ్యోల్బణ రేటు సామాన్యుడిని కష్టాల కడలిలోకి నెట్టేస్తున్నది. కోట్లాది మందికి పస్తులతో సహజీవనం తప్పడం లేదు. ఇది ముమ్మాటికీ మోదీ ప్రభుత్వ వైఫల్యమే. ప్రజా సంక్షేమాన్ని గాలికి విడిచిపెట్టి, కార్పొరేట్ రంగానికి పెద్దపీట వేసిన ఫలితమే. బిలియనీర్లను తప్ప సగటు మనిషి గురించి మోదీ ప్రభుత్వం ఆలోచించడం లేదు. ఉపాధి కల్పనకు గానీ, ద్రవ్యోల్బణ నియంత్రణకుగానీ సరైన ప్రణాళికలు సిద్ధం చేయడం లేదు. నామమాత్రంగా ప్రకటించిన ప్రణాళికలకు సక్రమంగా అమలు చేయడం లేదు. పదేళ్లలో ఇష్టం వచ్చినట్టు వ్యవహరించిన మోదీ బృందానికి, ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో గట్టి సమాధానమే చెప్పారు. 'అబ్ కే బార్.. 400 కే పార్' (ఈసారి 400లకు పైగా సీట్లు) అంటూ బీరాలు పలికిన కాషాయం బృందాలకు సాధారణ మెజారిటీని కూడా ఇవ్వకుండా గుణపాఠం నేర్పారు. తెలుగు దేశం పార్టీ (టిడిపి), జెడియు వంటి ఎన్‌డిఎ మిత్ర పక్షాల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోదీ, ఇకనైనా ఊహల్లో విహరించకుండా, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మసలుకుంటారని అంతా అనుకున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, అందుకు తగినట్టుగానే వ్యవహరిస్తారని, నిర్ణయాలు తీసుకుంటారని ఆశించారు. కానీ, లోక్‌సభలో మెజారిటీ పార్టీ నాయకుడే ప్రధాని అవుతారన్న రాజ్యాంగ సూత్రాన్ని కూడా పాటించకుండా, ఆయన తన మొండి వైఖరిని మరోసారి ప్రదర్శించారు. ఎన్‌డిఎ సమావేశంలో ప్రధానిగా మోదీ ఎన్నికైనట్టు ప్రకటన వెలువడింది. బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనే లేదు. మెజారిటీ పార్టీగా బిజెపి సభ్యులు ఆయనను నాయకుడిగా ఎన్నుకోలేదు. గతంలో ఎన్నడూ లేని... ఎప్పుడూ జరగని ఓ విచిత్రమైన పంథాను ప్రవేశపెట్టిన ఘనత మోదీకే దక్కుతుంది1 'అగ్నివీర్' పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే, కనీసం పునఃపరిశీలించాలని కూడా ఆయన ప్రయత్నించడం లేదు. 'స్టార్టప్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా', స్టాండప్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' వంటి పథకాలు, నినాదాలు ఒట్టి బూటకాలని ప్రజలు గ్రహించారు. 'వికసిత్ భారత్' అంటూ కొత్తగా తెరపైకి తెచ్చిన అద్భుత ప్రపంచం గురించి ఎవరికీ పెద్దగా ఆశలు లేవని లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ ఫలితాలతోనైనా ప్రధా ని తన విధానాలను మార్చుకుంటే మంచిది. వ్యక్తిపూజ అత్యంత ప్రమాదకరమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన మాటను ఇప్పుడు బిజెపి శ్రేణులు గుర్తుచేసుకోవాలి. దేశం మొత్తాన్ని ఒక వ్యక్తి చుట్టూ ప్రదిక్షణలు చేయించడం అత్యంత ప్రమాదకరమని గ్రహించాలి. వైఫల్యాలను పాఠాలుగా తీసుకొని, కొత్త విధానాలకు మోదీ శ్రీకారం చుట్టాలి. రైతుల చిరకాల డిమాండ్లను నెరవేర్చి, సరికొత్త వ్యవసాయ విధానంపై అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, సమాఖ్యలతో చర్చలు జరపాలి. అత్యధికులు ఆమోదించిన లేదా నిర్ణయించిన మార్గాన్ని అనుసరించాలి. తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. సంపద వికేంద్రీకరణ జరగాలి. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) ఎంత ఉంది అనేది కాదు... ప్రజల కొనుగోలు శక్తి ఏ విధంగా ఉందనేది కీలకం. తలసరి ఆదాయం కాదు... ద్రవ్యోల్బణ రేటు కీలకం. మౌలిక సస్యలను విడిచిపెట్టి, వ్యవసాయ రంగాన్ని అణగదొక్కి, కార్మికుల సంక్షేమాన్ని పక్కనబెట్టి కేంద్రప్రభుత్వం ఏం సాధించాలనుకుంటున్నదో ఎవరికీ,అర్థం కావడం లేదు. భారతదేశం ఒకరు లేదా కొంత మంది వ్యక్తులు లేదా సంస్థల సొంత ఆస్తి కాదు. కార్మికులు, కర్షలు వారి కట్టుబానిసలు అంతకంటే కారు. ఈ నిజాన్ని గ్రహించి, ప్రజాహిత పాలనకు శ్రీకారం చుట్టాలి. విజయాలు, పరాజయాలు కూడా సాధారణం. ఎవరూ కాదనరు. కానీ, వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా, మొండిగా ముందు కు వెళతామనంటే ప్రజలే కాదు.. చరిత్ర కూడా క్షమించదు.

బిఎల్




# వంతెనలా.. పిచ్చుక గూళ్లా!



మేకిరి దామోదర్
9573666650

ఏనాడు శతాబ్దాల కాలం నాడు రాజులు కట్టించిన కోటలు, దేవాలయాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా మనకు దర్శనమిస్తున్నాయి. ఆంగ్లేయుల పాలనలో నిర్మితమైన వంతెనలు అనేకం ఇప్పటికీ భద్రంగానే ఉన్నాయి. కానీ ఈమధ్య పనులు పూర్తికాని వంతెన(బ్రిడ్జి)లు, ప్రారంభానికి సిద్ధమైన వంతెనలు, కొన్నాళ్ల క్రితం వినియోగంలోకి వచ్చినా స్వల్ప కాలంలోనే పేక మేడల్లా.. పిచ్చుక గూళ్ళ కంటే అధ్వాన్నంగా కూలిపోతున్న పరిస్థితి చూస్తుంటే.. పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలిందట! అనే సామెతలా ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి వచ్చాక కూడా ఈ దుస్థితి పదేపదే పునరావృతం అవుతుందంటే... సాంకేతిక పరిజ్ఞాన లోప మా! అవినీతి చీడపీడా!! ఏదేమైనా వెరిసి దేశానికి తలవంపుగా మారుతుంది. ఇంత కంటే దుర్మార్గం ఏముంది? ఇలా బీహార్ రాష్ట్రంలో వరుసగా పేకమేడల్లా పడిపోతున్న వంతెనలు 15, రోజుల్లో కుప్పకూలిన10, వంతెన(బ్రిడ్జి)లు కూలుతున్న ఘటనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నిర్మాణ నాణ్యతపై తీవ్ర స్థాయిలో నిరసనలు వెల్లువెత్తుచున్నాయి. పాలకులు వంకలు వెతుకుతుంటే, రాజకీయ దుమారం చెలరేగుతోంది. నిర్మాణ సంస్థలు, ఇసుక తవ్వకాలు, నాణ్యతా లోపాలే కారణం అంటున్న నిపుణులు. కానీ ఈ మధ్య వరుసగా హఠాత్తుగా కూలుతున్న వంతెనలను చూశాక, ఇప్పుడు ప్రజలు వంతెనని ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. బీహార్‌లో వంతెనలు కూలుతున్న పరిణామం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఫ్లైఓవర్‌లపై వెళ్లాలంటే చాలా భయపడుతున్నారు. బుధవారం బీహార్‌లో ఒకేరోజు 5వంతెన లు కూలిపోయాయి. వాటిలో శివాని జిల్లాలోని చాడీ నదిపై నిర్మించిన 2 ఉన్నాయి. అదే నదిపై నిర్మించిన మరొక వంతెనకు వెళ్లే రోడ్డు మార్గం వర్షానికి కొట్టుకుపోవడం తో ఇప్పుడు వారికి దారిలేదు. బీహార్ రాష్ట్రంలోని మధుబని, సుపౌల జిల్లాల మధ్య కోశీ నది మీద 10 కిలోమీటర్ల పొడవున ఒక వంతెనను కడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమైన 'భారత్ మాల' ప్రాజెక్టులో భాగమైన ఈ బ్రిడ్జి మొన్న మార్చిలో కూలిపోయింది. ఇలా కొన్ని పాతవి, కొన్ని నిర్మాణం దశలో, మరికొన్ని పారంభోత్సవం జరిగినవి కూలిపోవడం విచారకరం. నిర్ధేశిత డిజైన్ ప్రకారం పనులు చేయకపోవడం, నాణ్యతలేని సామాగ్రిని వాడటం, ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడడం తదితర కారణాలతోనే కొత్త నిర్మాణం ఉన్న వంతెనలు పడిపోతున్నాయనేది ఇంజనీరింగ్ నిపుణుల పరిశీలన. పాత బ్రిడ్జిల నిర్మాణం బాధ్యతను గాలికి వదిలేయడం భావ్యమా!. పాలకులు, అధికారులు, కాంట్రాక్టర్లు నడుమ పెనువేసుకుపోయిన చీకటి బంధాలు సామాన్య జనానికి యమ పాశాలవుతున్నాయి. అక్రమాలలో ఆరితేరిన అవినీతి బృందా లు నాసిరకం పనులతో వందల కోట్లు ప్రజా ధనాన్ని తుడిచిపెట్టుకుపోతున్నారు.

**మనదేశంలోనే ఎందుకిలా..** న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్లో బ్రిడ్జ్ ఇంజనీరింగ్ స్ట్రక్చర్ విభాగానికి చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ రాజీవ్ కుమార్ గార్గ బృందం మన దేశంలో వంతెన(బ్రిడ్జి)లు కూలిపోతున్న వైనంపై కొంత కాలంగా అధ్యయనం చేస్తున్నారు. భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి విపత్తుల వల్ల మన దేశంలో కూలిపోతున్నాయని ఆ బృందం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. వంతెనలకు సమీపంలో నదుల్లో ఇసుకను విపరీతంగా తవ్వేయడం వల్ల వంతెన పునాదులు బలహీనపడుతున్నాయని, దానికి తోడు నిర్మాణ సమయంలో వినియోగించే మెటల్, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడం వల్ల కూడా వంతెనలు కూలుతున్నాయని తేల్చారు. 2020–22 మధ్యకాలంలో జాతీయ రహదారుల మీద సగటున నెలకు ఒక బ్రిడ్జి చొప్పున కూలిపోయిందని కేంద్రమే మొన్న డిసెంబర్లో రాజ్యసభలో వెల్లడించింది. ఏడాదిన్నర కిందట గుజరాత్‌లో మోర్బీలో తీగల వంతెన తెగిపడి 140 మంది మరణించారు. పంజాగుట్ట, కోల్‌కతా మొదలు మహారాష్ట్ర చిప్లూన్ వరకు ఎన్నో చోట్ల ఫ్లైఓవర్లు నేలమట్టమయ్యాయి. ఇటువంటి వార్తలు వినడమే తప్ప ఆయా నిర్మాణాల దుర్గతికి కారకులైన వారికి ఎప్పుడైనా శిక్షలు పడ్డాయా! ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప, తర్వాత ఎక్కడికక్కడ సర్దుకుపోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. కానీ విదేశాలైన చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో అవినీతి తిమింగలాలకు మరణశిక్షలు విధిస్తుంటారు. మన దగ్గరేమో పొట్ట పగలేలా ప్రజల సొమ్మును మేసిన మహానుభావులే మహానేత(పాలకు)లై మననెత్తిన కూర్చోబెట్టుకుంటున్నారు. ఈ దౌర్భాగ్యమే అన్ని రకాల అక్రమాలకు తల్లి వేరైన రాజకీయ అవినీతిని, పెంచిపోసినంత కాలం మన దేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి ఎక్కడ ఎలాంటి బ్రిడ్జిలైన, వంతెనలైనా సరే రకరకాల కోణాల్లో అధ్యయనం చేసి, పొంచి ఉన్న ప్రమాదాలను పరిగణలోకి తీసుకొని అన్నింటికీ తట్టుకునే విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించి కట్టాలి. ఇలా జరుగుతున్న వరుస దుర్ఘటన నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమగ్ర నిపుణులచే దర్యాప్తు జరిపించి దేశం, రాష్ట్రంలో ఉన్న అన్నింటిపై నాణ్యత, వాటి కాల పరిమితి పై అధ్యయనం చేసి, కాలంతీరిన వాటిని పునర్ నిర్మాణం, నూతన నిర్మాణాల్లో నాణ్యత అంశం, ముమ్మాటికీ ప్రజా జీవనానికి, ప్రజాధనానికి భద్రత, బాధ్యత పాలకులపైనే ఉందనే వాస్తవాన్ని విస్మరించి రాదు.



# 'ఆపరేషన్ లోటస్' వైఫల్యానికి సోరెన్ విశ్వాస పరీక్ష గెలుపే నిదర్శనం

**గ్యాన్ పాథక్**

జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం నాడు విశ్వాస పరీక్షలో గెలుపు లాంఛనమేనని ముందే ఊహించిన విషయమైనప్పటికీ, దాని ప్రాధాన్యత శాసనసభ పరిధి దాటి ఉంటుంది. బిజెపి వాకౌట్ నడుమ ఒక్క ఓటు కూడా విశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా పడకపోవడం ద్వారా ఒకవైపు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య ఐక్యతను, మరో వైపు కూటమిని లేదా అందులోని పార్టీలను చీల్చాలనే 'ఆపరేషన్ లోటస్' ఘోర వైఫల్యాన్ని సూచిస్తుంది. అదనంగా ఈ ఏడాది చివరలో శాసనసభ ఎన్నికలు పెట్టుకొని వాకౌట్ చేయడం ద్వారా కోల్పోతున్న బిజెపి రాజకీయ ప్రాబల్యాన్ని అద్దంపడుతుంది.

జార్ఖండ్ ముక్తి మోర్చ కార్య నిర్వాహక అధ్యక్షులు హేమంత్ సోరెన్ జూలై 4న మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత శాసనసభలో జూలై 8న జరిగిన విశ్వాస పరీక్షలో 45 ఓట్ల మద్దతు లభించింది. ఐదు స్థానాలు ఖాళీ అవడంతో 81 మంది సభ్యులు కలిగిన సభ లో 76 మంది సభ్యులు ఉండగా, మెజారిటీ సాధించేందుకు 39 మంది ఎంఎల్‌ఏలు మాత్రమే అవసరం.

ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలలో జెఎంఎంకు 27 మంది, కాంగ్రెస్‌కు 16 మంది ఎంఎల్‌ఏలు, సిపిఐ(ఎంఎల్)కు ఒకరు, ఎన్‌సిపికి ఒకరు, ఆర్‌జెడికి ఒకరు చొప్పున ఎంఎల్‌ఏలు ఉన్నారు.ఈ కూటమిలోని అన్ని పార్టీలు కలిపి మొత్తం 45 మంది హేమంత్ సోరెన్‌ను అనుకూలంగా ఓటేశారు. బిజెపికి సభలో 23 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దాని మిత్రపక్షాలు ఎజెఎస్‌యు పార్టీకి ముగ్గురు సభ్యులు ఉన్నారు. దీంతో హేమంత్ సోరెన్ విశ్వాస పరీక్షలో బిజెపి పాల్గొనే పరిస్థితిలో లేదు. ప్రస్తుతం సభా బలం 76 ఎంఎల్‌ఏలలో 46 మంది ఇండియా కూటమితో ఉండగా, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏకు 30 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.

జెవిఎం(పి) తరుపున ఎన్నికైన ప్రదీప్ యాదవ్ కూడా అధికార కూటమితోనే ఉన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బిజెపి పదే పదే ప్రయత్నం చేసిన 'ఆపరేషన్ లోటస్' విఫలమైందని ఆయన అన్నారు. బిజెపి యేతర రాజకీయ పార్టీలను డబ్బులు లేదా ఇడి, సిబిఐ బెదిరింపులతో చీల్చేందుకు బిజెపి అవలంబించే ఎత్తుగడలకు 'ఆపరేషన్ లోటస్' అని పేరు పెట్టారు.

ప్రతిపక్ష ఇండియా కూటమి అవినీతి రాజకీయ నాయకుల సమ్మేళనమని కొద్ది మాసాల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలోని అవినీతి రాజకీయ నాయకులందరిపై చర్యలు తీసుకుంటానని ఆయన శపథం చేశారు. హేమంత్ సోరెన్‌పై ఇడి చర్య కేవలం ప్రతిపక్ష నేతలపై ప్రధాని మోదీ వ్యూహాత్మక చర్య. 8.86 ఎకరాల భూమి కుంభకోణంలో ఇడి ఆయనను మనీ లాండరింగ్ ఆరోపణలపై జనవరి 31న రాంచీలో అరెస్టు చేసింది. 'సోరెన్ దోషి కాదు అని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయని' పేర్కొంటూ జార్ఖండ్ హైకోర్టు ఆయనకు జూన్ 28న బెయిల్ మంజూరు చేసింది.

ఇడి అరెస్టుకు కొద్ది సేపటి ముందు హేమంత్ సోరెన్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేసి, చంపై సోరెన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిని చేశారు. అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా ప్రదీప్ యాదవ్ గత బిజెపి ప్రభుత్వంలో జరిగిన అనేక కుంభకోణాల గురించి ప్రస్తావిస్తూ, అందుకు బలం చేకూర్చే విధంగా బిజెపి మాజీ నాయకుడు, ప్రస్తుత స్వతంత్ర ఎంఎల్‌ఏ సరయూ రాయ్ బిజెపి హయాంలో అవినీతిపై రాసిన పుస్తకాన్ని సభలో ప్రదర్శించారు. ఆ పుస్తకాన్ని ఆయన ప్రస్తుత బిజెపి జార్ఖండ్ అధ్యక్షుడిగా ఉన్న బాబూలాల్ మరాండీకి, ఆయన బిజెపిలో లేనప్పుడు బహుమతిగా ఇచ్చారు. అందులో బిజెపి హయాంలో 46 అవినీతి ఆరోపణల గురించి ఉన్నాయి.

విశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ముందు హేమంత్ సోరెన్ మాట్లాడుతూ ప్రతిపక్షానికి ఎలాంటి ఎజెండా లేకపోవడంతో బిజెపి వాకౌట్ చేసిందని, సభలో ఆ పార్టీ నాయకులు రభస సృష్టించారని అన్నారు. తాను జైలులో ఉన్న ఐదు నెలల పాటు ప్రభుత్వాన్ని కాపాడిన చంపై సోరెన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఎంఎల్‌ఏలలో సగం మంది కూడా తిరిగి సభకు రాబోరని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలను చూసినట్లయితే బిజెపి జరిగే నష్టం మామూలుగా ఉండబోదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 11 స్థానాలలో మూడింటిని కోల్పోయింది. ఆ పార్టీ ఓట్లు ఇతర రాజకీయ పార్టీలకు ప్రత్యేకించి కొత్తగా జైరామ్ మహతో నేతృత్వంలో ఏర్పాటైన జార్ఖండ్ భాస ఖతియాన్ సంఘర్ష్ సమితి (జెబికెఎస్ఎస్)వైపు మళ్ళాయి. మహతోలు సంప్రదాయంగా బిజెపి ఓటర్లు. అయితే అందులో కొత్త తరం జెబికెఎస్ఎస్ వైపు మళ్ళాయి. గతంలో ఎస్‌టిలు ఉన్న మహతోలు, తిరిగి తమకు ఆ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తునానరు. కానీ, బిజెపి నాయకులు ఆ డిమాండ్‌ను తిరస్కరిస్తున్నారు. జెబికెఎస్ఎస్ వచ్చే శాసనసభ ఎన్నికలలో మెజారిటీ స్థానాలలో పోటీ చేస్తామని ప్రకటించడంతో బిజెపికి కష్టకాలం మొదలైంది.

బిజెపి మిత్రపక్షమైన నితీశ్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు) ఎన్‌డిఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ బిజెపిని పరిగణలోకి తీసుకోకుండా జార్ఖండ్ శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించింది. ఇదంతా కూడా ఎన్‌డిఏ పరిస్థితేమి బాగోలేదని సూచిస్తుంది.

మరో వైపు ఇండియా కూటమి మిత్రపక్షాలు అద్భుతంగా ఐక్యంగా ఉనానయి. ఇది హేమంత్ సోరెన్ విశ్వాస పరీక్షలో స్పష్టమైంది. జైలు నుండి జూలై 4న బెయిల్‌పై విడుదలైన వెంటనే హేమంత్ సోరెన్ మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇండియా కూటమి ఐక్యతను బలోపేతం చేసే విధంగా ఆయన త్వరలోనే తన మంత్రివర్గాన్ని విస్తరింబోతున్నారు.

(ఐపిఎ సౌజన్యంతో)

# దారిద్ర్య రేఖ కొలమానాలు మారాలి

మన దేశంలో దారిద్ర్య రేఖ కొలమానాలు మారాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నెలకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,060, పట్టణాల్లో రూ. 1,286లను దారిద్ర్య రేఖగా కొనసాగుతున్నది. ఈ మొత్తాలను ఊహించడం కూడా కష్టమే. అంటే, ఇంతకంటే ఆదాయం ఏమాత్రం ఎక్కువగా ఉన్నా, వారు దారిద్ర్య రేఖ పరిధిలోకి రారు. కాలం చెల్లిన ఈ కొలమానాలు మారాలని ప్రధాన మంత్రికి ఆర్థిక సలహా మండలి (ఇఎసిపిఎం) స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నిర్వహించిన డేటా వినియోగదారు సదస్సులో ఇఎసిపిఎం తన వైఖరిని తేల్చిచెప్పింది. కొత్త దారిద్ర్య రేఖ విధానాల అమలు అవసరమని పేర్కొంది. భారత ప్రభుత్వానికి, ప్రత్యేకించి ప్రధానికి ఆర్థిక లేదా తత్సంబంధిత అంశాలపై సలహాలు ఇవ్వడానికి ఇఎసిపిఎంను 2017లో నెలకొల్పారు.

ప్రధాని సూచించిన ఆర్థిక లేదా ఇతరత్రా ఏవైనా సమస్యలను ఈ సంస్థ విశ్లేషిస్తుంది. ప్రధానికి అవసరమైన సలహాలు అందిస్తుంది. స్థూల ఆర్థిక ప్రాముఖ్యత గలిగిన సమస్యలకు పరిష్కారాలను చూపుతుంది. వివిధ వర్గాల నుంచి ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు, విధానాలపై వ్యక్తమైన అభిప్రాయాలను ప్రధానికి వివరిస్తుంది. మన దేశంతోపాటు, వివిధ దేశాల్లో చోటు చేసుకుంటున్న ఆర్థిక పరిణామాలపై నెలువారీ నివేదికను సిద్ధం చేస్తుంది.

క్రమం తప్పకుండా ఆర్థిక ధోరణులను పర్యవేక్షిస్తుంది. సూక్ష్మంగా చెప్పాలంటే, దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం లేదా ప్రధాని తీసుకునే పలు నిర్ణయాలకు అవసరమైన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుతుంది. అలాంటి సంస్థ నుంచి దారిద్ర్య రేఖను నిర్ధారించే విధానాలు మారాలన్న సూచన రావడం హర్షణీయం. ప్రభుత్వం ఈ సిఫార్సుపై సానుకూలంగా స్పందించి, గణాంకాల జిమ్మిక్కులను పక్కకుపెట్టి, వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలి. లేకపోతే, అభివృద్ధి, మార్పు అనేది కాగితాలకు మాత్రమే పరిమితం అవుతుంది.

# ఉచిత పథకాల లక్ష్యాలు నెరవేరుతున్నాయా!

01, జులై 2024న ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం రూ.2,000 కోట్లు కేటాయించి అర్హులైన 18ఏండ్లు దాటిన మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1,000/–చొప్పున 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన పథకం' కింద ఉచితంగా పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకుంది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత పథకాలను బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేయడం సముచితంగానే ఉన్నదని ఆర్‌బిఐ కూడా పేర్కొన డ ం విశేషం.

**ఉచిత పథకాలతో ప్రయోజనాలు :** ప్రజా పంపిణీ వ్యవస్థ, గ్రామీణ ఉపాధి హామీ, మధ్యాహ్న భోజనం లాంటి పథకాలతో బలహీన వర్గాల ఆర్థిక ప్రగతి మెరుగుపడి శ్రమజీవుల శక్తిసామర్థ్యాలు పెరిగి మరింత శ్రమదానం చేయడానికి దోహదపడుతున్నాయి. అల్పాదాయ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ, పుస్తకాల పంపిణీ, రవాణా, ఆరోగ్యం, జీవన నాణ్యత, ఉన్నత విద్య నమోదు లాంటివి పెరగడానికి దోహదపడుతున్నట్లు తెలుస్తున్నది.

**ప్రతికూలతలు:** ప్రభుత్వాల ఉచిత పథకాల కత్తికి రెండు వైపుల పదును ఉండడం చూస్తున్నాం. అసంబద్ధ ఉచిత పథకాల అమలుతో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ కుంటుపడడం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పలుచ బడడం జరుగుతున్నది. ఇలాంటి ఉచిత పథకాలతో ద్రవ్యోల్బణం పెరగడంతో వ్యవసాయం, మౌళిక వసతులు, పరిశ్రమలు లాంటి ప్రధాన ప్రభు త్వ శాఖలకు నిధుల కేటాయింపు క్షీణించడం చూస్తు న్నాం.

# కొత్తగూడెం అభివృద్ధే ధ్యేయం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమేలక్ష్యంగా ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్ఆర్ఇజిఎస్ డిఎంఎఫ్టి సిఎస్ఆర్, సిఆర్ఆర్ తదితర పథకాల క్రింద రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పథకాలు,వంతెనుల,పక్క భవాలకు కోట్లాది రూపాయల నిధులు రాబట్టిన కూనంనేని మరింత వేగంతోప్రజలకుశాశ్వతఉపయోగనిర్మాణాలు, అభివృద్ధి పనులపైదృష్టి సారించారు. ప్రయాణ సౌకర్యం మెరుగు పరిచేందుకు బై పాస్ రోడ్ల నిర్మాణం కోసం ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రాన్ని అందించిన కూనంనేని ఇటీవల ఆయనను కలిసి చర్చించారు. పాల్వంచ, కొత్తగూడెం అవుటర్ రింగ్ రోడ్‌కు రూ.450 కోట్లు మంజూరయ్యాయని, నిధులు త్వరితగతిన విడుదల చేసి పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. నాయకులగూడెం నుండి సుజాత నగర్ వంతెన వరకు 4 లైన్ల రోడ్‌కు రూ.20కోట్లు, విద్యానగర్ బైపాస్ రోడ్ అభివృద్ధికి రూ.30కోట్లు, పాల్వంచ ఏపి స్టీల్ నుండి అల్లూరి సెంటర్ పి నపాకపట్టీనగర్ వరకు రూ. 60కోట్లతో బైపాస్ రోడ్లు, పాత కొత్తగూడెం, విద్యానగర్ బైపాస్‌రోడ్‌ను కలుపుతూ కేంద్ర నిధులు రూ.148 కోట్లతో రామవరం బ్రిడ్జీ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి మంత్రి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు నెలకొల్పాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రిని తుమ్మలను కోరారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి రైతులకు నీరందేలా చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితోచర్చించారు.సీతారామ ప్రాజెక్టు, కొత్తగూడెం ముర్రేడు రిటైన్ వాల్ నిర్మాణం, సింగభూపాలెం, పాల్వంచ, విద్యానగర్, బంగారు చెలక గ్రామాలకు సంబంధించిన చెరువులకు మొత్తంగా రూ.20.30 కోట్ల నిధులు మంజూరు చేసి రైతులకు సాగునీటి అవసరాలు తీర్చాలని కోరారు. అభివృద్ధి పథకాల నిర్మాణాల పూర్తి వివరాలు, కావాల్సిన నిధులపై చర్చించడంతోపాటు అంచనాలు, వివరాలు లిఖిత పూర్వకంగామంత్రులకు అందించినట్లు కూనంనేని తెలిపారు. మంత్రులు స్పందించి త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకుంటామని హామి లభించడంతో కూనంనేని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రిన్సిపాల్ శైలజను సస్పెండ్ చేయాల్సిందే




ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్: మద్యం సేవిస్తూ విద్యార్థినీలను నిత్యం వేదిస్తున్న బాలెంల ఎస్‌సి గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శైలజను వెంటనే సస్పెండ్ చేయాలని భారత జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బాలెంల సమీపంలోని ఎస్‌సి గురుకుల పాఠశాల, కళాశాలను సంఘం నాయకురాళ్లతో కలిసి సందర్శించారు.ఆమె మాట్లాడుతూ ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థులకు సరైన వసతులు అందించకుండా మెను ప్రకారం భోజనం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారు ప్రశ్నిస్తే టిసి ఇచ్చి పంపిస్తానని బెదిరించడం సరైంది కాదన్నారు. ఆర్‌సిఓ అరుణ కుమారి జిల్లాలోని గురుకుల పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్‌లతో కుమ్మకై విద్యార్థినీలను వేదిస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించిఆమెను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పందిస్తూ కమిటీ వేసి విచారణ జరిపించాలన్నారు. చర్యలు తీసుకోవాలన్నారు.లేనిచో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకురాళ్లు సట్టు అంజమ్మ, లక్ష్మి , కోటమ్మ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలి

మంత్రి కోమటిరెడ్డి




ప్రజాపక్షం/చిట్యాల: ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాసనసభ్యులు వేముల వీరేశం అధ్యక్షతన సోమవారం జరిగిన 'భేటీ బచావో, బేటి పడావో' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యారంగంలో బాలికలు రాణించినపుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ఆడ పిల్లలను, మహిళలను సంరంక్షించుకోవల్సినబాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రత్యేకించి ఆడపిల్లలు, మహిళలకు కల్పించిన హక్కులను వారు పొందేలా చూడాలన్నారు. జిల్లాలో మాజీ కలెక్టర్, ప్రస్తుత ఆర్అండ్ బి సెక్రటరి దాసరి హరిచందన ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి కల్పించడం కోసం వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్లకు ప్రతీక్ ఫౌండేషన్ తరపున మంత్రి రూ. 2 లక్షలను కోమటిరెడ్డి అందజేశారు.భువనగిరిపార్లమెంట్ సభ్యులు చామలకిరణ్‌కుమార్‌రెడ్డిమాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కొరకు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.కలెక్టర్ సినారాయణరెడ్డి మాట్లాడుతూజిల్లాలో179మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా 110మందికి శిక్షణ ఇచ్చి స్వయంఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషకరమని, వడ్డీ లేకుండా బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రొత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

**కొర్లపహాడ్‌లో...**

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌గేట్ దగ్గర నిర్మించనున్న ట్రస్మా హాస్పటల్ కేర్ సెంటర్‌కు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నమూనాను ఆయన విడుదల చేసి ప్రదర్శించారు. ఈ ఆసుపత్రి త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్ఏ వేముల వీరేశం, ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై నిర్లక్ష్యవైఖరి వీడండి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం వైఖరిని విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించి చేతులుదుపుకుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సులను అమలు చేస్తున్నట్లుగా నడిస్తూ కాలం వెల్లదిస్తున్నారనిచెప్పారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధత కల్పించాలన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని కేంద్ర ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో విఫలమైందన్నారు. దాదాపు సంవత్సర కాలంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తూ ప్రాణాలు విడిచిన పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, నాయకులు ఊదర వెంకన్న, కొమ్రాజు వెంకట్, సైదిరెడ్డి, రాములు నాయక్, సయ్యద్, శేఖర్ పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు సూర్యాపేట వేదిక



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: సూర్యాపేట జిల్లా నూత న ఆవిష్కరణలకు వేదిక కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులు, యువకులు, ఆవిష్కరణపై ఆసక్తి గల వారు తమ ఆవిష్కరణలను మూడు నిమిషాల వ్యవధిలో వీడియో తీసి 9100678543 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు. విద్యాశాఖతో పాటు పలు శాఖల అధికారులు, పాఠశాలలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా నుండి సేకరించిన ఇన్నోవేషన్‌లను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం రోజున ఫరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శనకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. గ్రామ, పట్టణ, మండల, జిల్లా పాఠశాలల విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయుల సహకారంతో మంచి ఇన్నోవేషన్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. జెడ్‌పి సిఈఓ వివి అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిపిఓ సురేష్ కుమార్, డిటిడిఓ శంకర్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్, జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, జిల్లా కోఆర్డినేటర్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బియ్యం సరఫరా



ప్రజాపక్షం/దేవరకొండ: విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డిండి మోడల్ స్కూల్ ఇంచార్జీ ప్రిన్సిపాల్ పై, డిండి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై, గురుకుల పాఠశాలల సమస్యలు పట్టించుకోని ఆర్‌సివోపై వెంటనే చర్యలు తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ జె. శ్రీనివాస్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళికృష్ణలు ఫిర్యాదు చేశారు.వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ఇంచార్జీ ప్రిన్సిపాల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులతో,కళాశాలలో గ్రూప్‌లను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ ఇంటర్ మీడియట్ పరీక్షల్లో 100 మం ది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం అయిన ప్రిన్సిపాల్‌ని నిధుల దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడి చేస్తున్నారని, అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థులపై, సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు.గత వారం రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులకు ఎలుకలు కరవడం జరిగిందని, అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారం రోజుల నుండి ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని, విద్యార్థులు పస్తులు ఉండాల్సి వస్తుందని,వీటిపై ప్రిన్సిపాల్ వివరణ అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులైన ప్రిన్సిపల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి గాదేపాక సూర్యతేజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ శంశోద్దీన్, అనిల్, శ్రీరాం, వినయ్ పాల్గొన్నారు.

# సైదులు కుటుంబానికి అండగా ఉంటాం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :ఇటీవల అనారోగ్యకార ణాలచేత మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు యలక సైదులు కుటుంబాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిఉత్తమ్ సోమవారం పరామర్శించారు. మృతి చెందిన యలక సైదులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ జర్నలిస్టు యలక సైదులు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,యలక సైదులు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

**పీర్ల పండుగకు ఎమ్మెల్యేకు ఆహ్వానం**

హుజూర్‌నగర్‌లో ఈ నెల 7 నుండి 17 వరకు నిర్వహించే మొహర్రం ( పీర్లపండుగ) ఆహ్వానపత్రికను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కు పీర్ల ముజావర్ షేక్ సైదా ఆధ్వర్యంలో అందచేశారు. మొహర్రం వేడుకలకు ఎమ్మెల్యే పద్మావతి ముఖ్య అతిథిగా ప్రారంభించవలసిందిగా కోరారు. ముజావర్లు షేక్ నాగులమీరా,మీరాపాషా, గౌడ సంఘం నాయకులు వల్లపుదాసు కృష్ణగౌడ్, మేళ్లచెర్వు ముక్కంటి, దగ్గుబాటి బాబురావు, రజాక్‌బాబా పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: శాఖల వారిగా కేటాయించిన వనమహోత్సవ లక్ష్యాన్ని అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 53.45లక్షల మొక్కల నాటేందుకు లక్ష్యం నిర్ణయించగా నేటి వరకు 7,98,100 మొక్కలు నాటినట్లు తెలిపారు. వర్షాలు పడుతునందున విష జ్వరాలు, వ్యాధులు ప్రభలకుండా గ్రామ పంచాయతీ, వైద్య అనుబంధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. గ్రామాల్లోని పాత ఇండ్లను గుర్తించి నివేదికఇవ్వాలని, ప్రాణ, ఆస్థినష్టం జరగకుండా చూడాలని సూచించారు. మహిళ శక్తిలో భాగంగా మహిళ సంఘాలకు మీసేవా కేంద్రాలు, క్యాంటీన్లుతో పాటు ఇతర కార్యక్రమాల్లో ఉత్సాహంగా ఉన్న లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 59, డిఆర్డీఓకు 8, మెడికల్ 6 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.జెడ్‌పి సిఈఓ అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూదన రాజు, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్ ఉన్నారు.

# ఆత్మహత్యా యత్నాలే పరిష్కార మార్గమా?



ప్రజాపక్షం/ ఖమ్మం : జిల్లాలో భూ వివాదాలకు పరిష్కారం దొరకడం లేదు. సత్వరం కాదు కద సంవత్సరాలు గడిచినా పరిష్కార మార్గం కనిపించడం లేదు. భూ వివాదం పరిష్కారం గాక, భూమిని దున్నుకోలేక, ఇతరుల చెరలో ఉన్న భూమిని విడిపించుకోలేక ఆత్మహత్య చేసుకుంటేనో లేదా ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే తప్ప పరిష్కార మార్గం దొరకదన్న భావన బలపడుతుండడం అత్యంతప్రమాదకరం. ఖమ్మంజిల్లాలో వరుస ఘటనలు చర్చనీయాంశం అవుతున్నాయి. ప్రొద్దుటూరులో బోజడ్ల ప్రభాకర్ భూ సమస్యపై ఆత్మహత్య చేసుకోవడం, ఉసిరి కాయలపల్లిలో పచ్చిపాల భద్రయ్య ఆత్మహత్యాయత్నం,ముదిగొండలోసోమవారంమేడి సీతయ్య ఆత్మహత్యాయత్నంచర్చకు దారితీస్తున్నాయి. రెవెన్యూ, పోలీస్ అధికారులు సకాలంలో స్పందించకపోవడం ఈ ఆత్మహత్యాయత్నాలకు కారణమవుతుంది. హత్యలో, ఆత్మహత్యలో జరిగితే తప్ప పరిష్కారం చూపే పరిస్థితి కనిపించడం లేదు. బోజడ్ల ప్రభాకర్‌కు సంబంధించి భూ సర్వే చేసి వివాదానికి పరిష్కారం చూపడానికి రెండు లేదా మూడు రోజులు పడుతుంది. కానీ సంవత్సరాలు గడిచినా పరిష్కారం చూపలేక ఓ రైతు ప్రాణాన్ని అధికార యంత్రాంగం బలి తీసుకుంది. పచ్చిపాల భద్రయ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే తప్ప భూమి ఆక్రమించుకున్న వ్యక్తిపై కేసు నమోదు కాలేదు. నా భూమిని ఆక్రమించుకున్నాడు మొర్రో అంటూ ఇటు రెవెన్యూ, అటు పోలీస్ అధికారుల వద్దకు తిరిగితే నీ భూమికి బదులు భూమి ఇస్తాడంటా అని రాజీ చేసే ధోరణి ప్రదర్శించారు తప్ప అసలు ఎందుకు ఆక్రమించుకున్నావని ప్రశ్నించలేకపోయారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన వడ్లమూడివెంకటేశ్వరరావుది ఐదేండ్ల వ్యథ. తాత, తండ్రుల నుంచి ఆయనకు వారసత్వంగా భూమి వచ్చింది. 228, 229 సర్వే నెంబర్లలో ఇద్దరు అన్నదమ్ములకు 5.05 ఎకరాల భూమి ఉంది. పక్కన ఉన్న రైతులు మా భూమి కొంత మీ భూమిలో కలిసింది అంటూ ఫిర్యాదు చేశారు. జన బలం ఉండడంతోభూమినిదున్ననివ్వకుండా అడ్డుకుంటున్నారు. అప్పటినుంచి వెంకటేశ్వరరావు భూమి బీడుగానే ఉంది. నైజాం నవాబు నాటి పట్టాలు సహా ఇటీవలప్రభుత్వం జారీచేసిన పట్టాదారు పాసుపుస్తకం వరకు హక్కులన్ని వెంకటేశ్వరరావు పేరునే ఉన్నాయి. కానీ ఎందుకో తీవ్ర జాప్యం చేస్తుండడంతో ఉన్నతాధికారులను ఆశ్రయించాడు. న్యాయస్థానం సైతం వెంకటేశ్వరరావుకు అనుకూలంగానే తీర్పునిచ్చింది. కేవలం జన బలం లేకపోవడం పేదరైతుకుటుంబం కావడంతో ఐదేండ్లుగా భూమిని బీడుగా పెట్టి ఇతర పనులు చేసుకుంటూ కుటుంబాన్నిపోషించుకోవాల్సిన పరిస్థితి. ముఖ్యమంత్రి కార్యాలయాన్నిఆశ్రయించగా అక్కడినుంచి భూమి సర్వే చేసి వెంకటేశ్వరరావు భూమి హద్దులు నిర్ణయించండి అని ఆదేశాలు వచ్చినా అమలుకుజాప్యం జరుగుతుంది. వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. ఎంఆర్‌వో లేరని, ఎస్ఐ లేరని, ఇంకేదో లేదని ఇలా ఏదో ఒకటి చెప్పి వాయిదా వేస్తున్నారు. తన భూమి కోసంఆవేదన చెంది కార్యాలయాల చుట్టూ తిరిగినా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అదృష్టవశాత్తు జిల్లాకు చెందిన మంత్రులు ఏ భూ వివాదంలోను జోక్యం చేసుకోకుండా సమస్యను పరిశీలించిఒత్తిళ్లకు గురికాకుండా న్యాయంగా పరిష్కారం చూపండి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ఎందుకో అధికార యంత్రాంగం పరిష్కారానికిసుముఖతవ్యక్తం చేయడం లేదు. పైన పేర్కొన్న వడ్లమూడి వెంకటేశ్వరరావు విషయంలోను అదే జరుగుతుంది. ప్రత్యర్థులు సర్వేను అడ్డుకుంటుంటే మౌనంగా వెనుదిరుగుతున్నారుతప్పపోలీస్ సాయం తీసుకుని రైతుకు సత్వర న్యాయం చేయాలన్న ఆలోచనను ఎందుకో విస్మరిస్తున్నారు. భూములకు ధరలు పెరగడం గత ప్రభుత్వంలో ధరణి పేరుతో రికార్డులు చిందర వందర కావడం,కొత్తసమస్యలు పుట్టుకురావడంతో భూ సమస్యరానురానుజఠిలమవుతుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించకుండా సత్వర పరిష్కార మార్గాన్ని చూపాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం సైతం ఈ సర్వే నెంబర్ల తప్పులు, హద్దుల పంచాయతీలు, ఆక్రమణలకు సంబంధించి ప్రభుత్వందృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం



ప్రజాపక్షం/నల్లగొండ : బాధితుల ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు.

# ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్



ప్రజాపక్షం/డిండి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం డిండి పోలీసులు సీజ్ చేశారు. ఉదయం 5 గంటల సమయంలో చెరుకుపల్లి గేట్ వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ షేక్ భషీర్, పందుల ఏడుకొండలు అనుమతులు లేకుండా తాటికోల్ వాగునుండి ఇసుకను తరలిస్తుండగా సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం తెల్లవారు జామున కొండమల్లేపల్లి చౌరస్తాలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 9క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వద్దిపట్లకు చెందిన రమావత్ ముని, రమావత్ రాజశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# పెండింగ్ వేతనాల కోసం డిమాండ్



ప్రజాపక్షం/నాంపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల ఎంపిడివో కార్యాలయంలో జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిపి కార్మికులకు 16 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో వారి ఇండ్లు గడిచే పరిస్థితి లేక కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తక్షణమే వారి వేతనాలను విడుదల చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఎంపిడివోకు అందజేశారు. సిఐటీయూ నాయకులు కామిశెట్టి శ్రీకాంత్, సంతోష్, సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనికితగ్గ వేతనం ఇవ్వాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: గ్రామాలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తల సైవలను గుర్తించి ప్రభుత్వం పనికి తగ్గ వేతనం రూ. 18వేలు ఇవ్వాలని ఆశ కార్యకర్తల సంఘం రాష్ట్ర నాయకురాలు కలమ్మ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాస్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ పెద్ద గ్రామ పంచాయతీల్లో, జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో మరోక ఆశ కార్యకర్తలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అవిరెండ్ల సీత, ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, సీత, ఉట్కూరి సుజాత, జయమ్మ, శోభ, మాధవి, మాహేశ్వరి, సునీత, స్వప్న, సునీత, మరియమ్మ, సుశీల, హేమలత పాల్గొన్నారు.

# చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాపక్షం/చివ్వెంల: మండలంలోని బండమీది చందుపట్ల గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి సస్పెండ్ అయ్యారు. డిఆర్డీఏ పిడి మధుసూదన రాజు ఆదేశాలతో ఈనెల 4న విధుల నుండి తొలగించినట్లు ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ వెల్లడించారు. ఉపాధి హామీ పనుల్లో పనికి వెళ్లని వారికి హాజర్లు వేస్తున్నారని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో నాటి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశాలతో జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓ విచారణ చేపట్టారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని, పనికి వెళ్లని వారికి, హైద్రాబాద్‌లో ఉన్న వారికి హాజరు వేస్తున్నట్లు రుజువు కావడంతో నివేదికను తయారు చేసి కలెక్టర్, పిడికి అందజేశారు. దీంతో ఆయనను ఈనెల 4న విధుల నుండి తొలగించారు.

# భవన నిర్మాణ కార్మికుడు మృతి



ప్రజాపక్షం/బీబీనగర్ : మండల కేంద్రంలో సోమవారం విధులు నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికుడు గుంజీ వేంకటేశ్వర్లు ఉదయం పది గంటలకు వృత్తిలో చేరారు. మద్యాహ్నన సమయంలో నాల్గవ ఫ్లోర్ నుండి కాళ్లు జారి కింద పడి తీవ్ర గాయలు కావడంతో వేంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తోటి కార్మికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మాజీ సర్పంచ్ దారుణ హత్య

ప్రజాపక్షం/రాయపర్తి: వరంగల్ జి ల్లా రాయపర్తి మండలంలో దారుణం చోటుచేసుకుంది. మండలంలోని బు రహన్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ దారుణ హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, డాగ్ స్క్వాడ్ , క్లూస్ టీం తో ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు. దేవేందర్ భార్య అమెరికాలో ఉంటున్న కూతురు వద్దకు వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దేవేందర్ తలపై బలమైన రాడ్డుతో దాడి దాడినట్లు సమాచారం. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో భూ తాగదాలు, పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని కుమారుడు సుదూల నిఖిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జనగామ డిసిపి రాజామహేంద్ర నాయక్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతి దేహాన్ని వరంగల్ ఎంజీఎం తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐలు వడ్డే సందీప్ కుమార్, ప్రవీణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ తుల సంపత్, కత్తుల శ్రీనివాస్, మహేందర్, సుమర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఇంటర్ విద్యార్హతతో ఉద్యోగాలు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జూలై 3 2004 జనవరి 03 2008 మధ్య జన్మించిన అవివాహిత మహిళా పురుష అభ్యర్థులు అర్హులని ఆసక్తి కలిగిన అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం https agnipathyavu cdac.in లో సంప్రదించాలని కోరారు.


## బాధితులకు సత్వర న్యాయం :ఎస్పి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలిసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో రిపోర్ట్ అందించాలని ఎస్పి పేర్కొన్నారు. ఫ్రండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా వివిద సమస్యలపై వచ్చిన వినతులను అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి స్వీకరించారు. దరఖాస్తుదారుల సమస్యలను క్లుప్తంగా వింటూ సంబందిత అధికారులకు తగు అదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబందిత అదికారులకు సూచించారు. వివిద భాగాలకు చెందిన మొత్తం 205 దరఖాస్తులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారిని డాక్టర్ కళావతీ భాయ్, డివిఎచ్ఓ మరియన్న, డీఈఓ రామారావు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లపై నిఘా : సుధీర్



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: రౌడీ షీటర్లపై పోలీస్ నిఘా ఎప్పటికీ ఉంటుందని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాద్ కేకన్ అన్నారు. సోమవారం టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తగాదాలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడవడిక కలిగిన రౌడీషీటర్లపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. శాంతి బద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదే లేదన్నారు. రౌడీషీటర్లుగా నమోదైన ప్రతీఒక్కరూ సంబందిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని, రౌడీషీటర్ల కదలికపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ సీఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల భవనం పైనుంచి కిందపడిన విద్యార్థి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: రాయికోడ్ మండలం అల్లాపురం శివారులో గల తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని హాస్టల్ భవనంపై నుండి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థిని రాయికోడ్ మండలం ఈసుపూర్ గ్రామంకు చెందిన విద్యార్థిని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కింద పడటంతో నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హుటాహుటిన స్థానిక జహీరాబాద్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నాయి.

## బిఆర్ఎస్‌కు దయానంద్ రెడ్డి రాజీనామా

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బట్టు దయానంద్ సోమవారం పార్టీకి రాజీనామా చేస్తూ పార్టీ అధ్యక్షునికి రాజీనామా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్‌రెడ్డి మాట్లాడుతూ తాను బిఆర్ఎస్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. 40 ఏండ్లుగా వామపక్ష పార్టీలో పనిచేసిన తాను మునుగోడు ఉపఎన్నికల ఉపఎన్నికల సందర్భంలో తాను బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు గుర్తుజేశారు. అయితే మాజీ సిఎం కెసిఆర్, హరీష్‌రావు, ప్రతాపరెడ్డిల సహకారంతో పార్టీలో పని చేసినట్లు పేర్కొన్నారు.

# కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటా

మంత్రి రాజనర్సింహా భరోసా
మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 41 లక్షల ఆర్థిక సాయం



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని చందాపూర్ ఫార్మా పరిశ్రమలో జరిగిన పేలుడులో ఐదుగురు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు మంత్రి రాజనర్సింహా అండగా నిలిచారు. మృతి చెందిన ఒక్కో కార్మిక కుటుంబానికి 41లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని సంస్థ యాజమాన్యంతో మాట్లాడి చెక్కులను అందజేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు మెరుగైన నష్టపరిహారాన్ని అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు కార్మిక కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాదులోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల సంగారెడ్డి జిల్లాలోని చందాపూర్ గ్రామంలో ఎస్‌బి ఆర్గానిక్స్ లిమిటెడ ఫార్మా కంపెనీలో ప్రమాధవశాత్తు జరిగిన రియక్టర్ల పేలుడులో మృతి చెందిన ఐదుగురు కార్మికుల కుటుంబాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు గతంలో ప్రకటించిన ఒక్కో కార్మిక కుటుంబానికి 41 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని సంస్థ ఎండి పిహెచ్ సుబ్బారావుతో కలసి కంపెనీ బ్యాంక్ చెక్కులను మైనర్లకు పిక్సిడ్ డిపాజిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ఎస్‌బి ఆర్గానిక్స్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడుతో మృతి చెందిన ఐదుగురు కుటుంబాలకు గతంలో ప్రకటించిన 41 లక్షల రూపాయల నష్ట పరిహారంను కార్మికుల కుటుంబాలకు నేడు అందజేయడం జరిగిందన్నారు. వీటితో పాటు వారి ప్రమాదంలో చనిపోయిన కార్మికుల అంత్యక్రియలకు ఒక్కో కార్మిక కుటుంబానికి 1 లక్ష రూపాలను వ్యక్తిగతంగా సానుభూతితో స్వయంగా అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఇదే ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఫార్మా కంపెనీలో పేలుడులో చనిపోయిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు జరిగిన నష్టానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా సానుభూతితో ఓదార్చారు. కార్మికుల కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్మికుల పక్షాన నిలిచి మెరుగైన నష్టపరిహారాన్ని అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కు కృతజ్ఞతలు కార్మికుల కుటుంబాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభినవ్ పాల్గొన్నారు.

## జవాబుదారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జవాబుదారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుండి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించబడిన అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని, వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించబడినవి సమగ్ర నివేధికలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



ప్రజాపక్షం/సంగెం: మనిషి జీవితంలో అతి ముఖ్యమైనవి వృక్షాలే అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాపులకనపర్తి గ్రామపంచాయతీ ఆవరణలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. గతంలో మాదిరిగా కాకుండా రికార్డుల కోసం రాకుండా ప్రతీ మొక్కను బతికించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీ ము బాకర్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. డీఆర్‌డీఓ పీడీ సరళాదేవి, తహసీల్దారు రాజ్‌కుమార్, ఎం పీడీఓ రవీందర్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మండలాధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కళావతి, మండల మహిళా అధ్యక్షురాలు సంధ్య, మెట్టిపల్లి రమేశ్, ఏపీఆర్, ఎండీ పాషా, పులి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న కిష్టాపురం గ్రామ కార్యదర్శిపై చర్యలు

మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐఎంఎల్ నాయకులు



ప్రజాపక్షం /గార్ల : మండల పరిదిలోని చిన్న కిష్టాపురం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ పనులను నిర్వహించకుండా పదేలా విదులలో నిర్లక్షం వింహించిస్తూ ప్రజల రోగ్యంతో, వారిజీవితాలతో ఆడుకుంటున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుండి తొలగించి గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి మండల కార్యదర్శి జి సక్కు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిఓ రజనీకి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మండలంలో చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ పరదిలోని మంగలి తండా ఎస్టి కాలనిలో పారిశుద్యం లోపించి ఇంటికి ముగ్గురు చొప్పున విష జ్వరాల బారినపడి అసుపత్రి పాలయ్యారని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకుండా స్థానికంగా ఉండకుండా, పంచాయతీ కార్మికులకు నెలల తరబడి జీతాలు నిలిపివేసి, ఇష్టా రాజ్యంగా విదుల నిర్వహణలో అలసత్యం వహిస్తూ ప్రజల జవితాలతో చలగాటం ఆడుతున్న కార్యదర్శిని విదుల నుండి తొలగించి గ్రామంలో పారిశుద్ద పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అర్హులైనవారి నుంచి దరఖాస్తుల స్వీకరణ



ప్రజాపక్షం/ గార్ల : రాష్ట ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల అమలును ప్రతీష్టాత్మకంగా తీసుకోని ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన క్రమంలో కొందరు లబ్ధిదారులు అందుబాటులో లేక దరఖాస్తు చేసుకోలేకపోగ, అధికారుల తప్పిదాల వలన మరి కొందరి లబ్ధిదారుల దరఖాస్తులు రిజక్ట్ చేశారు. అటువంటి వారి అసలైన లబ్ధిదారుల దరఖాస్తులను తిరిగి మరల స్వీరించాలని సిపిఐ రాష్ట సమితి సభ్యుదు మాజీ వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఎంపిఓ రజనికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్యాస్, విద్యుత్, సబ్సిడీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు ప్రాజాపాలన కార్యక్రమంలో కొన్ని అనివార్య కారణాల వలన అందుబాటులేక కొందరు పేద ప్రజలు దరఖాస్తు చేసుకోలేక పోయారు. అటువంటి వారికి, దరఖాస్తు చేసుకున్న పేదల దరకాస్తులను చిన్న చిన్న కారణాలతో లబ్ధిదారుల ధరకాస్తులను తిరస్కరించడం జరిగింది అలాంటి వారి నుండి మరల దరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి ప్రతీ ఒక్క పేదవానికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ,రాగం రమేష్ ,దారావత్ వీరన్న, దూపాటి జనార్ధన్,గుగులోత్ బీమ్లా ,పొన్నం ,వెంకన్న పాల్గోన్నారు.

## సీతక్కను కలిసిన పంచాయతీ కార్యదర్శులు



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను మెదక్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షులు నగేష్,ఇతర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామ పంచాయితీల్లో నిధుల లేమితో ఎంపీడబ్ల్యూ జీతాలు ఇవ్వలేని పరిస్థితి, కార్యదర్శులు తమ జీతాలను పంచాయతీ అభివృద్ధి కొరకు ఖర్చు చేసిన నిధుల కోసం మంత్రి దృష్టి తీసుకెళ్లారు. పై అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామ పంచాయతీలకు వారం పదిరోజుల్లో రానున్న రెండు వందల నుండి 3 వందల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆగష్టు మూడవ వారంలో సీసీ రోడ్లు బిల్లులను కూడా విడుదల చేస్తామని మంత్రి తెలిపినట్లు ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులకు తెలియజేశారు.

## జనార్దన్‌రెడ్డి విగ్రహానికి నివాళి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: జేన్నారెడ్డి జనార్దన్ రెడ్డి 99వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టన కేంద్రంలోని అనంతారంలో ఆయన విగ్రహానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. మురళి నాయక్ పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనార్దన్ రెడ్డిది మహబూబాబాద్ రాజకీయాలలో చెరగని ముద్ర అని గొప్ప ఆశయాలతొ ఆయన యువతకు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా మానుకోట రాజకీయాల్లో ఏకాదిపత్యం వహించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన జీవితం ఒక తెరచి ఉన్న పుస్తకం అని కొనియాడారు. అనంతారం వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను, గార్లపాటి సాయి, మైనార్టి నాయకులు ఖలీల్, జెమిల్, ఫిరోజ్, ఫయాజ్, గోనె శ్యామ్, సుదర్శన చారి, పద్మం ప్రవీణ్, శ్రీనివాస్, వైయస్సార్ సీపీ నాయకులు రాములు, దిలీప్ పాల్గొన్నారు.

## ప్రసాద్ దర్శన్ స్కీం ద్వారా ఏడుపాయలను అభివృద్ధి చేస్తాం

మెదక్ ఎంపి రఘునందన్ రావు



ప్రజాపక్షం/పాపన్నపేట: కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ దర్శన్ స్కీం ద్వారా పుణ్య క్షేత్రమైన ఏడుపాయల క్షేత్రాన్ని శాశ్వత పనులతో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. మెదక్ ఎంపిగా గెలిచిన తర్వాత మొదటి సారిగా అమ్మవారి క్షేత్రానికి చేరుకున్నారు. సోమవారం ఆయన ఆలయ క్షేత్రానికి చేరుకోగానే రాజగోపురం వద్ద ఆలయ పూజారులు శంకర్ శర్మ, మురళి శర్మలు, ఆలయ చైర్మన్, బాలా గౌడ్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఏడుపాయల క్షేత్రానికి రాకతో మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో అమ్మవారి క్షేత్రానికి చేరుకున్నారు. అనంతరం ఇఒ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఏడుపాయల క్షేత్రంలో శాశ్వత పనులు చేయకుండా తాత్కాలిక పనులు చేసి కాంట్రాక్టర్లను కాపాడుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తన సొంత జిల్లాలో ఉన్న ఏడుపాయల క్షేత్రానికి అభివృద్ధి చేయకపోవడం బాధాకరమన్నారు. ఏడుపాయల్లో శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆలయ ఈవోకు , ఆలయ చైర్మన్ బాల గౌడుకు సూచించారు. ప్రతిపాదనలు అందిన వెంటనే ప్రసాద్ దర్శన్ స్కీన్ ద్వారా పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత, జిల్లా మహిళా అధ్యక్షురాలు వీణ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు రాములు నాయకులు ఇమ్మానియేల్, నరేష్, పెంటయ్య, వెంకటేశంతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

భారీ తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు



ప్రజాపక్షం/హన్మకొండ/స్టేషన్ ఘన్‌పూర్: మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 73వ పుట్టిన రోజు సందర్భంగా హన్మకొండలోని ఆయన స్వగృహంలో, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేక్ చేశారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం, రైతాంగ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేద్దామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా, డాక్టర్ కడియం కావ్యను ఎంపీగా విజయం సాధించారని, ఎన్ని జన్మలు ఎత్తినా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనని, తన పుట్టిన రోజు సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం అని, మీ కష్ట సుఖాల్లో ఎల్లపుడు తోడుగా ఉంటామని అన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేలు ముద్రల విధానాన్ని రద్దు చేయాలి

బి ల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు వేలు ముద్ర విధానాన్ని రద్దు చేయాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఒసి జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ మాట్లాడుతూ బిఒసి సాఫ్ట్ వేర్‌ను రెన్యూవల్ చేసే సమయంలో మీ సేవలో రిజిస్ట్రేషన్ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల పిల్లలకు ఓటిపి వేలు ముద్ర వల్ల కార్మికుల పిల్లలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే ఓటిపి, వేలు ముద్ర సిస్టాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ వలీ, బండారి లావాణ్య, భీముని సిరివెన్నెల, శేఖర్, సిద్ధం రాజు, గౌతం, నారాయణ, లక్ష్మి రాజం, రవి, తిరుపతి పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని పెంచాలి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఇంటింటి ఇన్నోవేటర్ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లను అవిష్కరించి మాట్లాడారు. నూతన ఆవిష్కరణల కోసం తపిస్తూ ప్రతి ఒక్కరూ ఇంటింటి ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అదికారులు పాఠశాలలలో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లోని ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టె అవకాశం ఉందన్నారు. విద్యతో నిమిత్తం లేకుండా ఆలోచనల ప్రాతిపాదికగా పెట్టుబడులు పెడుతూ మరిన్ని ఆవిష్కరణలు చేట్టేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణలపై ప్రదర్శణ ఉంటుందన్నారు. వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ చిన్న తరమా పరిశ్రమలు ఆవిష్కరనలు చేయాలన్నారు. ఆసక్తిగల వారు ఆవిష్కరణ పేరు ప్రదర్శనకు గల 2 నిమిషాల వీడియో, 4 పోటోలు, 100 పదాలతో రాసిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు పంపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్, డిప్యూటి కలెక్టర్ సుహాసిని, జడ్‌పి సిఈఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఎఓ మొగులప్ప , డిఈఓ రాము, ఈడిఎం దుర్గారావు, డిపిఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:** గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషషేక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజలనుండి విజ్ఞప్తుల్ని స్వీకరించారు.

# సకాలంలో అర్జీలకు పరిష్కారం



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వరరావు, కాసబోయిన సురేష్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ ప్రతినిధి : ప్రజా సమస్యల పారిష్కారంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచాంచారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర కుమార్,డీ.ఆర్.ఓ భుజంగ్ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 105 ఫిర్యాదులు



నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ మకరంద్, డీపీఓ తరుణ్‌కుమార్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 114 దరఖాస్తులు

కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్



కామారెడ్డి ప్రతినిధిః ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం కలెక్టరేట్‌లోని పరధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయని, అట్టి ఫిర్యాదులు ఆయా శాఖల అధికారులకు అందజేస్తూ వెంటనే స్వీకరించిన ఫిర్యాదులకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఓ చందర్, డీపీఓ శ్రీనివాసరావు, సీపీఓ రాజారాం, స్సీ కార్పోరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మసూర్ అహ్మద్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అల్ఫోర్స్ కల్చరల్ ఫీయిస్టా' వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులకు 'అల్ఫోర్స్ కల్చరల్ ఫీయిస్టా' పేరిట ఘనంగా సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కళల ద్వారా ఆనందోత్సవంతో పాటు ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. తద్వారా వివిధ పోటీలలో పాల్గొనేందుకు అవకాశాలు వస్తాయని చెప్పారు. నేటి కాలంలో చాలా మంది సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపడమే కాకుండా నిత్యం సాధన చేస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి.

### ఘనంగా నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు




అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడాది కళోత్సవాల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవండం చాలా శుభపరిణామమన్నారు. విద్యార్థుల కేరింతల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. ప్రజాపక్షం దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా రూపొందించిన మెమొంటోను జన్మదిన కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, నగర అధ్యక్షుడు కేశబోయిన రాము, నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి ఉన్నారు. వివిధ విధ్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు, పలు యాజమాన్యాలు వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుడా చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సుడా వైస్ చైర్మన్‌గా ఉన్న అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కోమటిరెడ్డికి చార్జి ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విప్‌లు లక్ష్మణకుమార్, ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, మక్కాన్ సింగ్, రాజ్ ఠాకూర్ తదితరులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలతో పాటు నగరంలోని విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వైయస్‌ఆర్ జయంతి రోజు బాధ్యతలు తీసుకోవడం శుభపరిణామం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు వైఎస్‌ఆర్

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




ప్రజాపక్షం/సుల్తానాబాద్ : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి వారి ముఖంలో చిరునవ్వులు వెలిగించిన గొప్ప వ్యక్తి డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, ప్రకాష్ రావు, పన్నాల రాములు, దామోదర్ రావు, సంతోష్ రావు,కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ సింగరేణి బాధ్యత : సంజీవరెడ్డి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ సంస్థ బాధ్యతని, వారి విషయంలో ఎంతటి ఖర్చుకైనా సిద్ధమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నా రు. సోమవారం నస్పూర్ లోని సివిల్ ఆఫీస్ లో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏరియాలో మూడవ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. సంస్థ అందిస్తున్న సౌకర్యాలను ఉద్యోగులందరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు ఏఐటియు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎపి. రెడ్డి, ఎజిఎం ఫైనాన్స్ మురళీధర్, డిజిఎం పర్సనల్ అరవింద రావు, ఏరి యా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ డిజిఎం సివిల్ రాము, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియ ర్ పిఒ కాంతారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం (ఇంటింటా ఇన్నోవేటర్ 2024) 6వ ఎడిషన్‌ను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రతీ యేడు మాదిరిగా ఈ యేడు సైతం నలరీ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకునే సమయం వచ్చేసిందన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఆవిష్కరణల కొరకు పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 91 00678543 ఈ నెంబర్‌కు పంపించవచ్చని, పేరు, ఫొటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ నాలుగు చిత్రాలు, ఆవిష్కరణ యొక్క విదులను ప్రదర్శించే రెండు వీడియోలు, మీ వివరాలు వివరించేందుకు ఆగస్టు 3, 2024 చివరి తేదీగా పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టీయు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: విద్యార్థులకు ఉన్నత విద్యను బోధించి మంచి మార్గాన్ని చూపాల్సిన తెలంగాణ యూనివర్సిటీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో రాసలీల సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. యూనివర్సిటీలోని బాలుర వసతిగృహంలో బోటనీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గత పది రోజుల క్రితం హైదరాబాద్‌కు చెందన ఓ యువతిని ఏకంగా వసతిగృహంలోని తన గదికి తీసుకెళ్లి రెండు రోజుల పాటు అక్కడే ఉంచుకున్న సంఘటన ప్రస్తుతం జిల్లాలో కలకలం రేపింది. ఆ విద్యార్థితో పాటు మరో ఇద్దరు విద్యార్థులు ఆ యువతితో రాసలీలు కొనసాగించినట్లు ఉన్నతాధికారుల విచారణలో తేటతెల్లమవటం గమనార్హం. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణించిన యూనివర్సిటీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ కోసం సంబంధిత ప్రొఫెసర్‌ను విచారణ అధికారిగా నియమించారు. అదేవిధంగా యువతిని బాలుర వసతిగృహంలోకి తీసుకవచ్చిన విద్యార్థిని తాత్కలికంగా హాస్టల్ నుంచి బయటకు పంపించడం జరిగింది. ఆ ఇద్దరు విద్యార్థులు ఎవరనేది ఆరా తీస్తున్నారు. విచారణ




అనంతరం నివేదికను ఆధారంగా చేసుకుని విద్యార్థులపై చర్యలు తీసుకునే అవకాశముందని సమాచారం. యూనివర్సిటీలో పర్యవేక్షణ లోపంతో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని విద్యార్థులు చెబుతున్నప్పటికీ ఈ సంఘటన బయటకు రావటంతో యూనివర్సిటీ పరువు బజారున పడినట్లయింది. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటారా? లేదా తూతూ మంత్రంగా విచారణ జరిపి వదిలేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనాప్పటికీ విద్యార్థులకు విద్యను బోధించి మంచి మార్గంలో పెట్టాల్సిన యూనివర్సిటీలో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరగడం విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తుంది.

## ప్రజారోగ్యమే ధ్యేయంగా వన మహోత్సవం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాపక్షం/ఎండపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారీ పేట గ్రామంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో లక్షల రూపాయలు ఖర్చు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం పేరిట చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నాటిన మొక్కలకు అలాగే వదిలేయకుండా నీళ్ళు, ఎరువు అందించి చెట్లను పెంచాలని వివరించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు కూడా నాటిన మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, తహాశీల్దర్ రవి కాంత్, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, గిర్దావర్లు అన్వేష్, రాజేశ్వరి, రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులు జితేందర్, శైలెందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గెల్లు శ్రీనివాస్, మేకల విజయ్, సందీప్ రెడ్డి, సోమిషెట్టి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో హుస్సేన్

జమ్మికుంటలో సంచలనంగా మారిన ఘటన

ప్రజాపక్షం/జమ్మికుంట : మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు ఎండి హుస్సేన్ అలియాస్ రమాకాంత్‌ను గుర్తు తెలియని పోలీసులు సోమవారం తెల్లవారుజామున బలవంతంగా ప్రైవేట్ వాహనంలో ఎక్కించుకుని తీసుకువెళ్లిన సంఘటన జమ్మికుంట పట్టణంలో సంచలనంగా మారింది. జమ్మికుంట పట్టణానికి చెందిన ఎండి హుస్సేన్ అప్పటి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత మంచిర్యాల జిల్లాలో సింగరేణిలో ఉద్యోగం చేస్తూ జీవించేవారు. ఉద్యోగం చేస్తూనే సికాస మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుని హోదాలో పనిచేస్తూ అప్పటి ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో పలు సంఘటనల్లో పాల్గొని సింగరేణి ప్రాంతంలో రమాకాంత్ అంటే హడల్‌గా నిలిచారు. పోలీసులను సైతం ముప్పు తిప్పలు పెట్టిన హుస్సేన్ చివరికి అరెస్ట్ అయి జార్ఖండ్‌లో జైలు జీవితం గడిపి అనారోగ్యంతో బెయిల్‌పై వచ్చిన హుస్సేన్ సొంతగ్రామమైన జమ్మికుంట పట్టణంలో 15 సంవత్సరాలుగా సామాన్య జీవితం కొనసాగిస్తున్నాడు. పాత కేసుల్లో కోర్టుకు హాజరవుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున పోలీసులు కుటుంబ సభ్యులకు ఎలాంటి వివరాలు చెప్పకుండానే బలవంతంగా ప్రైవేట్ వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారు. కుటుంబ సభ్యులు ఇంటి బయటకు వచ్చి అరుస్తున్నా సమాధానం చెప్పకుండా తీసుకెళ్లడంతో ఆందోళన చెందుతున్నారు. వచ్చిన వారు పోలీసులా? ఇంకెవరైనా ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో జమ్మికుంట పట్టణం ఉలిక్కిపడింది. అసలేం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హుస్సేన్ ఆరోగ్యం సరిగా లేదని, రెండు రోజుల్లో కంటి ఆపరేషన్ చేయాల్సి ఉందని, పోలీసులు తీసుకెళ్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోడలు రబ్బాని రసూల్ మీడియా ముందు పోలీసులను వేడుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని తీసుకువెళ్లడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తా

ఎంపి గోడం నగేష్



ప్రజాపక్షం/బైంసా : కేంద్ర ప్రభుత్వ నిధులతో ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతానని ఎంపి గోడం నగేష్ అన్నారు. సోమవారం బైంసాలోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి ఆధ్వర్యంలో ఓటరు మహాశయులకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాడుతు, కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు, రైల్వే లైన్, ఉపాధి హామీలోల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిర్మల్ జిల్లాలోని ముధోల్, నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో బిజెపికి అత్యధిక మెజార్టీ రావడం జరిగిందని, కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తమ ధ్యేయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. ఎంపి ఎన్నికల్లో మెజార్టీట కట్టబెట్టి తన ప్రతిష్ఠను మరింత పెంచేలా చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సర్పంచ్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి, మున్సిపాల్టీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ముధోల్ నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో ఇండ్ల నిర్మాణానికి నిధులు తెస్తానన్నారు.ఈ సందర్భంగా బాసరకు చెందిన నాయకులు నిర్మల్ జిల్లాను వ్యాసపురి జిల్లాగా మార్చాలని కోరారు. నియోజకవర్గ స్థాయి సమావేశానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎంపీని సన్మానించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బీ.గంగాధర్, నాయకులు బోయిడి విఠల్, మాజీ ఎంపీపీ రజాక్,సోలాంకి భీంరావు, సౌంప్లీ రమేష్,పట్టణ అధ్యక్షులు మల్లేష్, కౌన్సిలర్లు తోట విజయ్, గాలి రవికుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు తీర్చడంలో ముందుంటా...

ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



ప్రజాపక్షం/మల్లాపూర్ : నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్లను తీర్చడంలో ముందుంటానని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మల్లాపూర్, ముత్యంపేట, రాఘవపేట, నడికుడ, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, కొత్తదామరాజుపల్లి, పాత దామరాజుపల్లి, వాల్గొండ, వేంపల్లి, వెంకట్రావుపేట, రేగుంట, గుండంపల్లి, చిట్టాపూర్, గొర్రెపల్లి, సాతారం, ఇందిరా నగర్ గ్రామాలలో 63 మంది అర్హులైన లబ్దిదారులకు మంజూరైన సుమారు 63,07,308రూ.ల విలువ గల చెక్కులను ఇంటింటికి నేరుగా వెళ్లి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు డీలర్ మల్లయ్య, సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాటిపల్లి ఆదిరెడ్డి, గౌరు నగేష్, ఏనుగు రాంరెడ్డి, బైరి రవికుమార్ యాదవ్, అమీనొద్దీన్, నర్సయ్య, నరేష్, చింతల రమేష్, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యాన్ని పట్టించుకోని యంత్రాంగం

చెట్లతో చిందర వందరగా మారిన బస్టాండ్ రహదారి

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం నగరంలో ప్రధాన రహదారులు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పారిశుధ్యం పై అంతగా దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య పనులు పర్యవేక్షించే అధికార యంత్రాంగం ఏమి చేస్తున్నారో కానీ రోజుల తరబడి చెత్తా చెదారం, నరికిన చెట్ల కొమ్మలు ఉన్నా పట్టించుకునే పరిస్థితి లేదు. కొత్త బస్టాండ్‌కు వెళ్లేందుకు ముందు నుంచి ఓ మార్గం, వెనక నుంచి మరో మార్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బైపాస్ రోడ్డుకు రాకపోకలు సాగేవిధంగా అధికారులు ఏర్పాటు చేశారు. బస్టాండ్ వెనక మార్గం నుంచి బస్టాండ్‌లోకి వెళ్లేవిధంగా ఎన్నెస్పి నుంచి సిమెంటు రహదారి ఏర్పాటు చేశారు. నిత్యం వందలాది మంది ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తుంటారు. కాలినడకన వచ్చే వారితో పాటు పెద్ద సంఖ్యలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్తుంటాయి. కానీ ఈ రహదారి దుర్గాంధాన్ని వెదజల్లుతూ అపరిశుభ్ర వాతావరణంలో నిండిపోయింది. చెత్తాచెదారం తెచ్చి రహదారిపై వేస్తున్నారు. సమీపంలోని ఎన్నెస్పీలో నాలుగు హాస్టల్స్ ఉన్నాయి. హాస్టల్స్ ఎదురుగా కూడా చెత్తాచెదారం వేస్తున్నా పట్టించుకున్న నాథుడు లేదు. హాస్టల్ ముందు భాగం పరిశుభ్రంగా ఉండగా రోడ్డుకు ఇవతలి వైపునా చెత్తాచెదారంతో నిండిపోయింది. పాములు కూడా సంచరించే పరిస్థితి ఏర్పడింది. ఇందుకు సంబంధించి ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. తక్షణం స్పందించి రహదారిని శుభ్రపరిచి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## చినుకులే... చెరువుల్లోకి నీరు రాలే

ఖరీఫ్‌పై సన్నగిల్లుతున్న ఆశలు

మధ్యతరహా భారీ ప్రాజెక్టులకు నీటి కరువు



ప్రజాపక్షం/ ఖమ్మం : ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులే ఉండే పరిస్థితి కనిపిస్తుంది. జూలై మాసం మొదటి వారం గడిచినా ఇంత వరకు సరైన వర్షం కురవ లేదు. చినుకులతో చిత్తడి కావడం తప్ప వాగులు, వంకలు పొంగి చెరువుల్లోకి నీరు వచ్చిన దాఖలాలు లేవు. చెరువులు, కుంటలు సైతం వెలవెలబోతున్నాయి. చెరువులను చూస్తుంటే ఇంకా వేసవిలోనే ఉన్నామన్న భావన కలుగుతుంది. మధ్యతరహా భారీ ప్రాజెక్టుల పరిస్థితి మరీ దయనీయం. తెలంగాణలోనే అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టుగా నాగార్జున సాగర్‌కు కొత్త నీటి జాడ లేదు. ఒక ఖమ్మం జిల్లాలోనే నాగార్జున సాగర్ ఎడమ కాలువపై ఆధారపడి రెండున్నర లక్షల ఎకరాల భూమి సాగవుతుంది. గతేడాది సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలో సాగునీరు అటు ఇటుగానే అందింది. ఈ ఏడాది మరింత దయనీయ పరిస్థితి కనిపిస్తుంది. ఇక జిల్లాలోని పాలేరు, వైరా, లంకా సాగర్ లాంటి మధ్యతరహా ప్రాజెక్టులకు కొత్త నీరు చేరలేదు. గడిచిన పది రోజులుగా అటో ఇటో వర్షాలు పడుతున్నట్లు కనిపిస్తున్నా దుక్కులు పోర్లే వర్షం కురవ లేదు. వాగుల్లోకి కొత్త నీరు చేరిన దాఖలాలు లేవు. దీంతో ఖరీఫ్ పై రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. వరి నార్లు పోసి వాస్తవానికి నాట్లకు సిద్ధం కావాల్సిన సమయం ఇది. వర్షాలు లేక నార్లు పోయలేదు. కొన్ని చోట్ల పోడి పొలంలో వడ్లు చల్లిన రైతులు కూడా సరైన వర్షం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట పంటలకు ఫర్వాలేదనిపించినా ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వరి సాగుపై వర్షాభావ పరిస్థితి తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అదును దాటుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాగల ఐదు రోజుల్లో వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పెద్ద వర్షం కోసం రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

## ఇసుక రీచ్‌ను అడ్డుకున్న రైతులు



ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో స్థానిక అవసరాలకు ఇసుక వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను స్థానిక గ్రామస్తులు రైతులు సోమవారం అడ్డుకున్నారు. ఇసుక యదేచ్ఛ గా ఇతర గ్రామాలకు తరలించుకు పోవడంతో భూ గర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, చుట్టుపక్క ల రైతులు రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు వాపోయారు. వెంటనే ఇసుక రీచ్ బంద్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలానికి వచ్చి గ్రామస్తులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## అర్హులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/అదిలాబాద్/నిర్మల్ :** అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఆదిలాబాద్‌లోని నిషన్ ఘాట్‌లో మౌలిక వసతులను కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్‌లోని నిషన్ ఘాట్‌లో కొన్ని ఏళ్లుగా నివసిస్తున్న ప్రజలు రోడ్డు, విద్యుత్, నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మహాలక్ష్మీ పథకంలో మహిళలకు రూ.2500 అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, రూ.2లక్షల రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. కార్యకమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, ఎస్.అరుణ్ కుమార్, కట్టుకోజి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి : సృజన్‌కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్‌తో పాటు ఆరు వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడు తూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకుని మార్చి, ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్, ఆరువారాలకు సంబంధించిన ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీ పనులు కల్పించడం కోసం బడ్జెట్ పెంచాలని, కూలీలకు ప్రతి రోజు పే స్లిప్పులు ఇవ్వాలని, హాజరు పట్టికలో అక్రమాలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని అశోక్, నాయకులు బిక్షపతి తదితరులున్నారు.

## హామీల అమలులో కేంద్రం విఫలం


రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం అఖిల భారత కిసాన్‌సభ పిలుపు మేరకు రాష్ట్ర రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా 14 రకాల పంటలకు గిట్టుబాటు ధరలను పెంచి స్వామినాథన్ కమిషనర్ సిఫారసు మేరకు రైతు పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర హామీని తుంగలో తొక్కిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యల్లావుల రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ, లింగయ్య, మామిడి నర్సయ్య, బంటు శ్రీనివాస్, అనంతుల వీరబాబు, కందుల వెంకటేశ్వర్లు, జక్కుల రమణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్‌ఎఫ్ వినతి





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎఐఎస్‌ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపరింటెంట్ లలితకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బాత్రూం సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్షుడు కేశబోయిన రాము, కసిరెడ్డి సందీప్‌రెడ్డి తదితరులున్నారు.

**హన్మకొండ టౌన్ :** హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోని డిఇఒ కార్యాలయం సూపరింటెంట్ శారదకు ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల నిలయాలు ప్రభుత్వ బడులు



**నల్లగొండ :** ప్రభుత్వ బడులలో సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల అంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణలు డిమాండ్ చేశారు. సోమవారం డిఇఒ బిక్షపతికి ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు సరిపడా లేక విద్యార్థులు నానా అవస్థల పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు పాఠశాలకు కనీసం ప్రహరిగోడ లేక అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ, అన్నెపాక అనిల్, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

# ‘నామినేషన్’లో గనులిప్పించాలి

### సింగరేణికే బ్లాకులు కేటాయించే వరకు పోరాటం : ఎఐటియుసి

### గనులు వేలం వేయడాన్ని నిరసిస్తూ జిఎం కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు



నస్పూర్

**ప్రజాపక్షం/నస్పూర్ :** సింగరేణికే బొగ్గుబ్లాకులు కెటాయించేవరకు పోరాటాలు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బ్లాక్‌ల వేలంకు వ్యతిరేకంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏరియాలోని జిఎం కార్యాలయం ఎదుట సోమవారం రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వెలువడే బొగ్గు నిక్షేపాలను ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణికే కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ఈనెల 8 నుండి 13వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. తెలంగాణ బిడ్డ కిషన్‌రెడ్డి బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్నందున గతంలో ఒడిస్సా, గుజరాత్, చత్తీస్గడ్ లాంటి ప్రాంతాల్లో అక్కడి ప్రభుత్వరంగ సంస్థలైన వాటికే నామినేషన్ పద్ధతిలో బొగ్గు గనులను ఇచ్చారని, అదే తరహాలో తెలంగాణలోని గనులను నామినేషన్ పద్ధతిలో ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగంరవి, కార్మిక నాయకులు కొట్టే కిషన్‌రావు, మోత్కూరి కొమురయ్య, మిర్యాల రాజేశ్వరరావు, రాచర్ల చంద్రమోహన్, సంపత్, మారుపెల్లి బాబు, కారుకూరి నగేష్, అఫ్రోజ్ ఖాన్, మొగిలి లక్ష్మణ్, దాడి రాజయ్య, సదానందం, సత్యనారాయణ, కామెర వేణు, అనంత రెడ్డి, యాదగిరి, రాఘవ రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. సోమవారం కెటీకే ఓసి 3 అండర్ గ్రౌండ్ ప్రాజెక్ట్ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షలను క్యాథరాజు సతీష్, నూకల చంద్రమౌళి, సుధాకర్ రెడ్డి పాల్గొని దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్, బ్రాంచ్ నాయకులు ఫిట్ సెక్రెటరీ ఎల్.శంకర్, ఓసి త్రీ ఫిట్ సెక్రటరీ ఎస్ కృష్ణారెడ్డి, పి.మహేందర్‌రావు, సుంకరి శీను, నరేష్, ఇపి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి పిలుపుమేరకు ఆర్జీ వన్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ప్రారంభించారు. దీక్షలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ప్రారంభించారు. మొదటి రోజు రిలే నిరాహారదీక్షల్లో జిడికె వన్ ఇంక్లైన్ కార్మికులు 92మంది పాల్గొన్నారు. దీక్షలో ఎఐటియుసి ఆర్జీవన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, ఏగోళపు శంకరయ్య, నేరెళ్ళ తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నంది నరేశ్, శేషాల మల్లయ్య, సురేష్ బాబు, కొప్పుల లింగయ్య, బి.నరేశ్, మేకల క్రాంతికుమార్, కొరిమి శ్రావణ్ కుమార్, పోలు మల్లేశ్, సొతుకు క్రిష్ణ, మోరె సమ్మయ్య, రంగు శ్రీనివాస్, ఎంఎగౌస్, మద్దెల దినేష్, ఎం సంపత్, తాని రాజబాబు, తొడుపునూరి రమేష్‌కుమార్, చెప్యాల మహేందర్‌రావు, బోడకుంట కనకయ్య, జనగామ జగదీశ్వర్, కల్వల జగన్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

**మంచిర్యాల ప్రతినిధి :** బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను వేలం లేకుండా సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి కార్మిక నాయకులు సలేంద్ర సత్యనారాయణ, అక్బర్‌అలీ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, ఇప్పకాయల లింగయ్య, కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, చిప్ప నర్సయ్య, డి.మనోహర్, గోపతి సత్యనారాయణ, పెద్దపెల్లి బాణయ్య, తిరుపతి, నాగేశ్వర్‌నాయక్, జెట్టి మల్లయ్య పాల్గొన్నారు. దీక్షలో కెకె5 వర్క్ షాప్, కెకె ఒసిపి, సివిల్, ఎస్ అండ్ పిసి, స్టోర్ కార్మికులు 70 మంది పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డికి ఎఐటియుసి, కార్మిక సంఘాల వినతి



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని కోరుతూ ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గుగనులను, ఇప్పటికే వేలంలో పెట్టిన కోయాగుడెం, సత్తుపల్లి 3, శ్రావణపల్లి 3, కల్యాణి ఖని బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని , సత్తుపల్లి బ్లాక్‌కి ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే ఒబి పోయడానికి వారి కి స్థలం లేదని, ఇల్లందులోని కోల్‌బ్లాక్ షెడ్యుల్ ఏరియాలో ఉందని దానిని ప్రవేటువాళ్లకి కేటాయించడం చట్ట విరుద్ధం అని మిగిలిన వాటికి అనేక సార్లు వేలంలో పెట్టిన ఎవరు ఆసక్తి చూపలేదని వాటిని నామినేషన్ పద్ధతి ద్వారా సింగరేణికే కేటాయించాలని కోరారు. అలాగే వికెసెవెన్, ఆర్కె పిఓసి, ఇల్లందు 21 ఇంక్లైన్‌కు పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి కి తగ్గుతుందని వాటికి కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీటికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించి తాను సింగరేణికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్‌కుమార్, ఐఎన్‌టి యుసి సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఐఎన్‌టియు వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, బిఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, రమాకాంత్, జెవి దత్తాత్రేయ, కెఆర్‌సి రెడ్డి, వికాస్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ భూపాలపల్లి



పెద్దపల్లి



మంచిర్యాల

## మధ్యాహ్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సమ్మయ్య డిమాండ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రాగి జావా, కోడిగుడ్లు పెట్టాలని, అల్పాహారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని, ఫలితంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా చితికిపోయే ప్రమాముందని ఆవేదన వ్యక్తంచేశారు. రాగి జావా సప్లై చేస్తున్న శ్రీ సత్యసాయి ట్రస్ట్ వారికి ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.25 చొప్పున చెల్లిస్తోందని, కార్మికులకు డబ్బులు ఇవ్వకుండా ఆహారం వండిపెట్టాలని శ్రమదోపిడీ చేయడం సరికాదన్నారు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాఠశాలలో ఉంటున్నారని, వారికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కోడిగుడ్లు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్ అందించాలన్నారు. ఒక్కో విద్యార్థికి అల్పాహారానికి స్లాబ్ రేటు రూ.25 ఇవ్వాలన్నారు. ఒక నెల అడ్వాన్సు వంటకు సరిపోయే సరుకులు ఇవ్వాలని కోరారు. 50 మంది విద్యార్థులకు ఒక అటెండర్‌గా నియమించాలని, రోజుకు రూ.600 వేతనం ఇస్తేనే అల్పాహారం అందించగలమన్నారు. ప్రతి కార్మికునికి పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బెజ్జంకి కాళిదాసు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రజిత, కత్తెర పద్మ, మామిడి మమత, గడ్డం నాగమ్మ, ఎండి సాజన్, గంగారవేణి బాలవ్వ, అఖిల, పద్మ, అమృతమ్మ, రేణుక పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందించాలి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడం శుభపరిణామని, సమస్యల పరిష్కారం కోసం వేసిన కమిటీలతో శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా ప్రజాపాలన అందించాలని కోరారు. సిపిఐ నల్లగొండ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి పల్లా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రాష్ట్ర విభజన చట్టాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాడానికి వేలం వేయాలని చూస్తుందని, రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బొగ్గు గనులను నేరు గా సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలో ప్రజలకు ఆరు గ్యారంటీలతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, వాటిలో కొన్ని హామీలు అమలు జరుగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత పది ఏళ్లుగా అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు నోచుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం, నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర నిర్మాణ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో కూడా అన్ని మండల నిర్మాణ సమావేశాలు జరుపాలని అందులో భాగంగానే ఈనెల 11న మునుగోడు నియోజకవర్గం, 12న దేవరకొండ, 14న నకిరేకల్, 16న మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సొంతంగా పోటీ చేసే దిశగా పార్టీని పటిష్ఠం చేయాలన్నారు. జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రజాసంఘాలు బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై ప్రజలను జాగృతి చేసి పోరాట కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గసభ్యులు పబ్బు వీరస్వామి, బంటు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకటరమణ, ఆర్.అంజాచారి, గురుజ రామచంద్రం, బలుగూరి నరసింహ, టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బరి తెగించిన సైబర్ బూచోళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

అదే నెల 16న ముడిసరకు సరఫరాదారులకు తమకు ఇంకా పేమెంట్ అందలేదంటూ లైఫ్‌సైన్సెస్ సంస్థ నుంచి ఫార్మా కంపెనీకి ఫోన్ వచ్చింది. మెయిల్లో అకౌంట్లు మారాయని, వేరే అకౌంట్ నంబర్లు మీరే ఇచ్చారని, అలా ఇచ్చిన రెండు బ్యాంకు ఖాతాలకు ఐదు రోజుల క్రితమే డబ్బులు పంపించామని కంపెనీ ప్రతినిధులు బదులిచ్చారు. ఇక్కడే అసలు విషయం బయటపడింది. తాము ఎలాంటి మెయిల్ పంపలేదని లైఫ్‌సైన్సెస్ సంస్థ ప్రతినిధులు చెప్పడంతో ఇదంతా సైబర్ హ్యాకర్లు చేసిన పనిఅని తెలుసుకున్న ఫార్మా కంపెనీ ప్రతినిధులు చేసేదిలేక పోలీసులను ఆశ్రయించారు. తప్పుడు మెయిల్ పంపించి రూ.11.4 కోట్లు తస్కరించినట్లు గుర్తించిన ఫార్మా కంపెనీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు. దీనిపై సైబర్ బ్రాంచ్ దర్యాప్తు ప్రారంభించింది.

## సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నారని అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. పోలీసుశాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాలు అమలుచేసే స్థానాల్లో ఉన్న పోలీసులశాఖలో ఈవివక్ష కొనసాగితే గ్రామాలల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యం దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని అమలు చేయడంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు.

## ‘వ్యవసాయం’ కుదేలు

(మొదటి పేజీ తరువాయి)

చేకూరుతుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం లాభసాటిగా మారిన నాడే రైతులు రాజులుగా ఎదుగుతారని, సంపద సృష్టించబడుతుందన్నారు. ఎఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది వ్యవసాయరంగాన్ని వదిలిపెట్టి పొట్ట చేతపట్టుకుని పట్టణాలకు వలస పోతున్నారన్నారు. వ్యవసాయాన్ని లాక్కుని అదాని, అంబానీలకు కట్టపెట్టి రైతులను కూలీలుగా మార్చేందుకు కుట్రలు పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో నిరుద్యోగ సమస్యను సృష్టించేందుకు మోదీ సర్కార్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని, దేశానికి అన్నంపెట్టే వ్యవసాయ రంగాన్ని కాదని పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు చూస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, గ్యారంటీ, రుణమాఫీ చట్టాలను దేశంలో అమలు చేయాలని కోరారు. వరికి క్వింటాకు రూ.115 మద్దతు ధర పెంచి రైతులను పెంచి పోషిస్తున్నట్లు మోదీ ప్రకటించుకుంటున్నారని, వాస్తవానికి రూ.771 పెంచాలని తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసేందుకు ఆలోచనలు చేస్తోందని, సలహాలు సూచనల పేరుతో రైతు భరోసా ఆలస్యం చేస్తోందని, కనీసం 15 ఎకరాలు వరకు రైతు భరోసా పర్తింపచేయాలని కోరారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాలు రైతులకు ఉచితంగా అందజేయాలన్నారు. ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ధరణి ఓ భూటకమని, ఆ పేరు చెప్పి భూములను గుర్తించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు పూనుకుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలు అవలంభించారని, అందు కే ఇంటి దారి పట్టారన్నారు. లక్షల కోట్ల ధనాన్ని ప్రాజెక్టుల పేరుతో వృధా చేశారని, సీతారామ ప్రాజెక్టు ఈ జిల్లాలో చేపడుతున్నప్పుడు దాని ద్వారా ఈ జిల్లాలోని భూములకు సాగునీరు అందే పరిస్థితి లేదని, అదే విషయాన్ని ఎంఎల్‌ఏ సాంబశివరావుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో డిజైన్‌లో మార్పులు చేసి ఇక్కడి భూముల్లో కూడా గోదావరి జలాలు పారేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, చంద్రా నరంద్ర, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఎఐకెఎస్ రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, బికెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సు ఎల్లయ్య, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, టిజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్, మండల నాయకులు బొల్లోజు వేణు, తాటిపుడి రమేష్, అమరవాధి శంకర్, పాయం ఎర్రయ్య, అడ్డగర్ల తాతాజీ, నూపా తిరుపతిరావు, పందా రాజు, పాలంచ రమారావు, నూపో పాతయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## స్పీకర్‌కు నోటీసుల జారీకి వీల్లేదు

### పార్టీ ఫిరాయింపుల కేసులో వాదనలు

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ పార్టీ చిహ్నంపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులను అనర్హులుగా వెల్లడించాలని బిఆర్ఎస్ వేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టులో వాదనలు జరిగాయి ఖైరతాబాద్, భద్రాచలం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరిలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి, వివేకానంద వేసిన వ్యాజ్యాలను జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలు ఇవ్వజాలదని ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టులు జోక్యానికి వీల్లేదన్నారు. వాదనలు ఈనెల 11కి వాయిదాపడ్డాయి.

## రాష్ట్రంలో రెండురోజులు భారీవర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఈ నెల 23 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. సోమవారం, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల 3040 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 13 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశారు.

# సామాజిక బాధ్యతగా మొక్కల పెంపకం

### హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సామాజిక బాధ్యతగా నాటిన మొక్కల పెంపకం చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమాజానికి పనికివచ్చే అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మంత్రితో పాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి కాట, ఉప్పల్ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కమిషనర్ (యుబిడి) సునంద, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి మంచి వాతావరణం అందించాలని లక్ష్యంతోనే వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేపట్టిందన్నారు. జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా 30లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. అందులో భాగంగా పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు చెప్పారు. సోమవారం 30 సర్కిల్లోని 56 ప్రాంతాలలో మొత్తం 7134 మొక్కలు నాటేందుకు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసిన ప్రజల సహకారంతోనే విజయవంతం అవుతాయని మంత్రి అన్నారు. మొక్కలు నాటడం కాదు వాటి బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని కోరారు. నాటిన మొక్కలను కాపాడటంలో సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. కాలుష్యం పెరిగితే వచ్చే తరం మనల్ని క్షమించదన్నారు. అందుకు ప్రజలందరూ వారి కుటుంబసభ్యులు బంధువులతో పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో గతంలో చేపట్టిన మొక్కలు నాటిన సందర్భంగా ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ నగరానికి గ్రీన్ అవార్డు వచ్చిందన్నారు. నగరంలో కళాశాలలు, ఖాళీ స్థలాలు, పార్కులలో, సెంట్రల్ మీడియం, రోడ్డుకిరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## టియుఎఫ్ఐడిసి చైర్మన్‌గా చల్లా నరసింహారెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ గా చల్లా నరసింహారెడ్డి సోమవారం మెహిదిపట్నం టియుఎఫ్ఐడిసి కార్యాలయంలో బాధ్యతలు తీసు కున్నారు. టియుఎఫ్ఐడిసి ఆఫీస్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంకెపల్లి సుధీర్‌రెడ్డి, టిఎస్ టిఎస్‌డిసి చైర్మన్ మన్నే సతీష్, బొక్క జంగారెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కవిత బాల్‌రెడ్డి, కార్పొరేటర్ బాలమణి, చల్లా ప్రభాకర్, ఏదుదొడ్ల సురేందర్‌రెడ్డి, కీసరి యాదిరెడ్డి, సుభాష్‌రెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు చల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : జంగయ్య



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ఆఫీస్ ముందు మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి అధ్యక్షతన సోమవారం ఇండ్ల పట్టాల కోసం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్‌లో 16 నెలలుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నీళ్లు లేకుండా కరెంటు లేకున్నా వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి. ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభు లింగం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య, నాయకులు శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, ఎం డి మక్బూల్ డాక్టర్ శౌరీ, వడ్ల మంజుల, శివ, శివయ్య రఘు నారాయణ మధు లత విజయమ్మ జయమ్మ ఆనందం యాదగిరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం నుంచి తొలగిపొమ్మనడం సరికాదు : నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో విడుదల కాకముందే ఉద్యోగం నుండి తొలగిపొమ్మనడం పద్ధతి కాదని ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి అన్నారు. సోమవారం షాద్ నగర్ సిడిపిఓ నాగమణికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టి.నర్సింహ్మారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యలు మాట్లాడుతూ 65ఏళ్లు పైబడిన అంగన్వాడి టీచర్లను, ఆయాలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ కొత్త జీవో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకముందే అంగన్‌వాడి సెంటర్లకు రావద్దని, రికార్డులను, ఫైల్స్‌ను సంబంధిత ఆయాలకు అప్పగించి వెళ్ళాలని చెప్పడం పద్ధతి కాదన్నారు. తక్షణమే వారికి రావాల్సిన బెనిఫిట్స్ సంబంధిత కొత్త జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యామిని, నాగమణి, లలితమ్మలు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచి కాపాడుకుందాం

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ప్రజాపక్షం/నార్సింగి:** మొక్కలను పెంచి భవిష్యత్ తరాలను కాపాడుకుందాం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమ వారం మణికొండ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సర్కిల్ వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో చైర్మన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్,డిఇ దివ్య జ్యోతి,బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి,12వ వార్డు కౌన్సిలర్ సంగం శ్వేతా కిరణ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సక్రమంగా శానిటేషన్ పనులు



**ప్రజాపక్షం/రాజేంద్రనగర్:** వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా శానిటేషన్ సిబ్బంది పనులు చేపట్టాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. సోమవారం ఆయన శానిటేషన్ జవాన్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండాశానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షం కారణంగా రోడ్లపైన నిలించిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించి, దోమల లార్వ పెరగకుండా రసాయణాలను స్ప్రే చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ శానిటరీ జవాన్లు మల్లేష్, సురేష్, యాదగిరి, వెంకటేష్, సుభాష్, లక్ష్మీ నారాయణ, శ్రీధర్,కృష్ణ, రామాంజనేయులు, మీర్జా తౌఫీక్, జగన్, రాము పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు



### మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు సీజనల్ వ్యాధులు, డెంగీ జ్వరాల భారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్ అధికారులను ఆదేశించారు. డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో సోమవారం జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఆరోగ్య విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులను పూర్తి స్థాయిలో అరికట్టడం, దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించడం, స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు, నాలాలలో స్ప్రే ఆపరేషన్స్ చేపట్టడం, స్థానిక ప్రజాప్రతినిధులు, మీడియా సహకారంతో డెంగీ జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, ప్రతి కాలనీలలో వాలంటీర్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, ప్రజలలో అవగాహన పెంచాలని, జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న 268 బస్తీ దవఖానాలను ప్రతి రోజు అధికారులు సందర్శించి, రోజువారి డెంగీ జ్వరాల వివరాలను సేకరించి, వాటి తీవ్రత పెరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతో అవగాహన ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారం వేగవంతం

### జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ నళిని పద్మావతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్(పరిపాలన) నళిని పద్మావతి అధికారులకు సూచించారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కమిషనర్ శ్రీవాత్సవతో కలిసి నళిని పద్మావతి, సత్యనారాయణ విజ్ఞప్తులను స్వీకరించారు. ఫోన్‌ఇన్ కార్యక్రమం ద్వారా 9 విన్నపాలు రాగా, సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. టౌన్ ప్లానింగ్, డ్రైన్, ఇతర అంశాలపై పిర్యాదులు వచ్చాయి. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 30 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 15, ట్రాన్స్ పోర్ట్ 1, రెవెన్యూ 5, సి.ఇ మెయింటెనెన్స్ 2, ఎఫ్.ఏ 2, ఎలక్షన్స్ 2, పరిపాలన 2, చెరువుల విభాగానికి ఒక 1 విన్నపం వచ్చాయి. జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్‌లలో మొత్తం 147 అర్జీలు వచ్చాయి. చార్మినార్ జోన్ లో 4 రాగా, సికింద్రాబాద్ జోన్ లో 18, కూకట్ పల్లి జోన్ లో 61, శేరిలింగంపల్లి జోన్ 51, ఖైరతాబాద్ జోన్‌లో 1, ఎల్‌బి నగర్ జోన్‌లో 12 విజ్ఞప్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రకాంతరెడ్డి, చీఫ్ సిటీప్లానర్ రాజేంద్రప్రసా నాయక్, ఎస్ఎన్ డిపి చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, సిఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, మహేష్ కులకర్ణి, డిప్యూటీ సిఈ కె.ఎస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గం

### ఈటల రాజేందర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పేదల ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్‌గిరి ఎంపి, ఈటల రాజేందర్ మండిపడ్డారు. సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పీర్జాదిగూడ నగర పాలక సంస్థలోని పర్వతాపురంలో గత 30 ,40 ఏళ్ల క్రితం నుంచి వందలాది మంది పేదలు భూములు కొనుగోలు చేసి ఇళ్లను నిర్మించుకున్నారని, వాటికి నగర పాలక సంస్థ అనుమతులు కూడా ఉన్నాయన్నారు. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటం దారుణం. అవి అక్రమ భూములు అయితే.. ఆనాడు ఇళ్ల నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారన్నారు. ప్రభుత్వ అధికారులుగా పేదల మీద దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఈటల హెచ్చరించారు. కూల్చివేతలపై మాట్లాడటానికి అధికారులకు, మంత్రులకు ఫోన్ చేసిన స్పందించకపోవడం దారుణమన్నారు. కూల్చివేత ఘటనపై ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలి. బాధిత పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## కూల్చివేతపై కెటిఆర్ ఆగ్రహం

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లోని భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా లేఖ రాశారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇళ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో విచారణ జరిపించాలని సూచించారు. మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్‌రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తోన్న అరాచకాలపై ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండని ముఖ్యమంత్రికి సూచించారు. లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

## చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు టాస్క్‌ఫోర్స్

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి, అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయత్ రాజ్, పోలీసు, హెచ్ ఎండిఏ లేక్స్, విద్యుత్, ల్యాండ్ సర్వే శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులతో కలెక్టర్ శశాంక ప్రభుత్వ భూములు పరిరక్షణ, చెరువులు,కుంటల ఆక్రమణల తొలగింపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల పరిరక్షణ, ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ఏరియాలోఆక్రమణలను తొలగించడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎసిపి స్థాయిలో రెండు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్, బఫర్ ఏరియాపై జరిగిన ఆక్రమణలు టాస్కోర్స్ బృందాల పరిధిలో తనిఖీ నిర్వహించి, అన్ని రకాల అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి, వెనువెంటనే అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సంగీత, అర్‌డిఒలు సాయిరాం, సూరజ్ కుమార్, అనంతరెడ్డి, వెంకట్‌రావు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 110 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్లు ప్రతీమాసింగ్, భూపాల్‌రెడ్డి, డిఆర్ఓ సంగీతతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తం




**ప్రజాపక్షం/రాజేంద్రనగర్:** మలేరియా,డెంగూ లాంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. సోమవారం హిమాయత్ సాగర్‌లోని బిజెఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. మేయర్ లతా ప్రేమ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్‌రెడ్డి,కమీషనర్ బి.శరత్ చంద్ర,మెడికల్ ఆఫీసర్ డా.పద్మ,సిహెచ్‌వో కొండా విమల హాజరై మాట్లాడారు.

# పేదప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు






**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ముఖ్యకూడలిలో వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మైనార్టీ నేత మహ్మద్ ఇబ్రహీంల ఆధ్వర్యం లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగమణి, వై.యాదయ్య యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు, గంగనమోని సత్తయ్య, శేఖర్ పాల్గొన్నారు.

**రంగారెడ్డి ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మందమల్లమ్మ చౌరస్తాలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్‌రెడ్డి, సిద్ధాల దశరథ్, సురేందర్‌రెడ్డి, పైల శేఖర్‌రెడ్డి, కీసరి యాదిరెడ్డి, కె.పద్మ, అరుణ, విజయ్ రెడ్డి, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం నియోజవర్గం పరిధిలోని కందుకూర్, మహేశ్వరం, బడంగ్పేట్, మీర్పేట్, ఆర్‌కెపురంలో వైఎస్ఆర్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలను నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పేదలకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జెడ్‌పి మాజీ ఫ్లోర్ లీడర్ కొలను జంగారెడ్డి, దీప భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డితదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇబ్రహింపట్నం మాజీ జెడ్పిటిసి భూపతి గాళ్ళ మహిపాల్, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గున్‌గల్ గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని అయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, గిరమోని రవింధర్, కన్నారెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ :** రాజశేఖర్‌రెడ్డి జయంతిని మండల పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి చిత్రపట్టానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కుమ్మరి చెన్నయ్య, అశోక్, వెంకట్‌రెడ్డి ,ఖుధూస్, ప్రభాకర్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, అంజనేయులు, శ్రీపాల్ రెడ్డి, చేవెళ్ల స్వామి, గౌరీశ్వర్ ముదిరాజ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు వివిధ శాఖల్లో సమస్యల పరిష్కారానికి మొత్తం 68ఫిర్యాదులు అందాయని వాటిని పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదుచేయాలన్నారు. ఆడిషనల్ కలెక్టర్ కె.సీతారామారావు, సిపిఓ భూపాల్‌రెడ్డి, ఏఓ చంద్రశేఖర్‌లు ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఎమ్మెల్యే భరోసా



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌-ప్రతినిధి :** అధైర్యపడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 9వవార్డుకుచెందిన మడిగల గోపాల్‌కొద్దిరోజులక్రితం గుండెకు సంబంధించిన చికిత్సతీసుకొని ఇంట్లో విశ్రాంతిపొందుతున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి అధైర్యపడొద్దని అని భరోసా కల్పించారు. మెరుగైన ఆరోగ్యానికి ఆహార నియమాలుపాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు మిడిదొడ్డి సురేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి : ఎఐఎస్‌ఎఫ్




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వపాఠశాలలో మౌలిక వసతులుకల్పించాలని ఎఐఎస్‌ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మధుగౌడ్, ప్రేమ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతులు లేవన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, తాగునీరు, బాత్‌రూమ్‌లు ఇలా అనేకసమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ పాఠశాలలున్నాయని వాపోయారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులపోస్టులను వెంటనే భర్తీచేయాలన్నారు. అనంతరం విద్యాధికారి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, స్టీఫెన్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై నిరసన



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే ఖాళీగాఉన్న 2లక్షల ఉద్యోగాలనుభర్తీచేస్తామనిచెప్పి కాలయాపనచేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని కల్వకుర్తిమండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్,బిఆర్‌ఎస్వీఅధ్యక్షుడు దారమోని గణేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డిఓకార్యాలయంముందు నిరుద్యోగ యువతీ యువకులతోకలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్‌సి 11వేలపోస్టులుకాకుండా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల పోస్టులతో మెగాడిఎస్సిని ప్రకటించాలన్నారు. డిఎస్సికి చదువుతున్న అభ్యర్థులకు ప్రస్తుత సమయం తక్కువ ఉన్నందున పరీక్షతేదిలలోకాకుండా సెప్టెంబర్‌లో పరీక్షను నిర్వహించాలన్నారు. గురుకులాలలో 2వేలకుపైగా బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని డిమాండ్‌చేస్తూ డిఎస్సి అభ్యర్థులతోకలిసి ఆర్‌డిఓకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్వీ ఉపాధ్యక్షుడు నాగరాజు, కృష్ణ, నిరుద్యోగ నాయకులు రాజునాయక్, పాండు,ప్రేమ్, శ్రీవాణి, పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు అందజేత



**ప్రజాపక్షం/అడ్డాకుల :**మండల కేంద్రంలో సోమవారం అడ్డాకుల, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో స్నేహ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.రాంరెడ్డి వారి ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు 420 స్కూల్ బ్యాగులు, 10000 నోట్ పుస్తకాలను స్నేహ కంపెనీ బ్రాంచ్ ఎడ్ వి.రామేశ్వర్ రెడ్డి అందజేశారు. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బీదవాళ్లు కాదని, బీదరికాన్ని అధిరోహించి, మీ మేధస్సుకు పదును పెట్టి నాలుగైదు సంవత్సరాలు కష్టపడితే చాలు ఉన్నతస్థాయిలో ఉంటారన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అవరోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పిఎస్ ప్రధానోపాధ్యాయులు రాములు, జుర్రు నారాయణ, అరవింద్, రాజ్ కుమార్, పీడి మంజుల, ఉపాధ్యాయ బృందం స్నేహ ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి ప్రతినిధిగా పూరి రమేశ్



**ప్రజాపక్షం/మానవపాడు :** మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన పూరి రమేశ్ శెట్టిని సోమవారం రోజున శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేశ్ శెట్టి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శ్రీవాసవి సేవా సమితి ప్రతినిధిగా పూరి రమేశ్‌ని పోలీస్ డిపార్టుమెంట్ ఎన్నిక చేయడం జరిగింది. ఈయన ప్రస్తుతం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ నగర్ అడిషనల్ డీసీపీ పోలా విజయకుమార్ చేతుల మీదుగా అమ్మవారి కండువా కప్పి పూరి రమేశ్ ని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ మహిళా సభ్యురాలు గూగుల్ అనురాధ, రాష్ట్ర సమితి గోవిందు గుప్తా పాల్గొన్నారు.

# పలువురు కొత్త చైర్మన్‌లు బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌లను నియమించిన క్రమంలో సోమవారం నాడు పలువురు బాధ్యతలను స్వీకరించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సోమవారం సాయంత్రం 4 గంటలకు శాంతి నగర్‌లో గల మత్స్య భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. మెట్టు సాయి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక అలా, సీనియర్ కాంగ్రెస్ నేతలు వి. హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్ తదితరులు హాజరైనారు. అటు తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ లిమిటేడ కార్పొరేషన్ ఛైర్మన్‌గా టి పిసిసి సోషల్ మీడియా ఛైర్మన్ మన్నె సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్‌కు సంస్థ ఎండి జె. శంకరయ్యతో పాటు, సంస్థ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మల్‌రెడ్డి రామ్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి , టి పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మదు యాష్కీ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు ఆయనకు ఈ సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎం.ఏ.ఫహీమ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హర్కు వేణుగోపాల్, ఎండి శ్రీనివాస్ రెడ్డి, జీఎం విజయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎ.ఫహీమ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో నన్ను భాగస్వామిని చేసినందుకు సహకరించిన తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షికి, ఏఐసిసి కార్యదర్శులు, మంత్రి దామోదర్ రాజనర్సింహ,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డితో పాటు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. కాగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్‌గా పటేల్ రమేష్ రెడ్డి సోమవారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని పర్యాటకాభివృద్ధి సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పర్యాటకాభివృద్ధి శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. ప్రకేష్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పటేల్ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నూతన ఛైర్ పర్సన్‌లు మాట్లాడుతూ కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సమాచార సాంకేతిక శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తదితరులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తామని చెప్పారు.

# కలిసి పని చేద్దాం రండి

గతంలో కాంగ్రెస్ పార్టీని వీడిన వారికి

ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పిలుపు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీని వీడిన నేతలందరూ తిరిగి పార్టీలోకి రావాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆహ్వానించగా, ఆ మాటలను సమర్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీ భవన్‌లో దిగవంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ పార్టీని వీడిన నేతలు తిరిగి రావాలని కోరారు. 'రండి... కలిసి పనిచేద్దాం, సంక్షేమం కోసం ముందుకు నడుద్దాం, దూరంగా ఉన్న నాటి కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా పార్టీలోకి రావాలని మన స్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను' అని భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గ్రామాల్లో తల ఎత్తుకుని తిరిగేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాట ఇస్తున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా అందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. మనమంతా కలిసికట్టుగా నిలబడి దేశాన్ని బలోపేతం చేసేందుకు పనిచేయాలన్నారు. పార్టీని వీడిన నేతలు తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుతో తాను నూటికి నూరు శాతం ఏకీభవిస్తున్నానని, టిపిసిసి అధ్యక్షుడిగా సమర్థిస్తున్నానని రేవంత్‌రెడ్డి అన్నారు.

# టిడిపి రూపంలో బిఆర్‌ఎస్‌కు మరో గండం

కాంగ్రెస్‌లోకి వరుస వలసలతో

బిఆర్‌ఎస్ సతమతం

బిజెపితో సైతం పొంచి ఉన్న వలసల ముప్పు

తాజాగా వల విసిరేందుకు సిద్ధమైన టిడిపి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్, బిజెపిలలోకి వలసలను అడ్డుకునేందుకు శత విధాల ప్రయత్నిస్తున్న బిఆర్‌ఎస్‌కు టిడిపి రూపంలో మరో ఉపద్రవం వచ్చిపడింది. తాజాగా టిడిపి సైతం బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలపై వల విసిరేందుకు సిద్ధమైందనే వార్తలు బిఆర్‌ఎస్‌కు మింగుడు పడని అంశంగా మారింది. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా బిఆర్‌ఎస్‌పై టిడిపి రూపంలో మరో ఆకర్ష్ ఆపరేషన్ మొదలైందనే వార్తలు వెలువడుతున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగాలో ఇప్పటికే కాంగ్రెస్‌లో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు వరుసకట్టారు. లోక్‌సభ ఎన్నికల ముందు పెద్ద సంఖ్యలో బిఆర్‌ఎస్ నేతలను బిజెపిలోకి చేర్చుకున్నారు. ఇప్పుడు సైతం బిఆర్‌ఎస్ నేతలకు బిజెపి గాలం వేస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలలోకి వలసలను నిలువరించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్న బిఆర్‌ఎస్‌కు టిడిపి రూపంలో మరో ఉపద్రవం వచ్చిపడింది. ఎపిలో విజయం సాధించి, మంచి ఊపులో టిడిపి తెలంగాణపై పోకాస్ చేసిందనే వార్తలు బిఆర్‌ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత రెండు రోజులుగా టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని తన నివాసం ఉన్నారు. తెలంగాణలో టిడిపిని పునర్ నిర్మిస్తామని ప్రకటించారు. చంద్రబాబును బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలతో భేటీ కావడం బిఆర్‌ఎస్‌ను కలవరానికి గురి చేస్తోంది. జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసంలో ఆదివారం బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు ప్రకాశ్ గౌడ్, అరెకపూడి గాంధీ, మిర్యాలగూడ మాజీ ఎంఎల్‌ఎ భాస్కర్ రావు కలిశారు. ఎపి సిఎంగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.

**గతంలో టిడిపి నుంచి బిఆర్‌ఎస్‌లోకి వెళ్లినవారే..**

ప్రస్తుతం గ్రేటర్‌లోని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలంతా గతంలో టిడిపిలో గెలిచి, అనంతరం బిఆర్‌ఎస్‌లో చేరినవారే కావడం గమనర్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ సెటిలర్స్ ఓట్లతో విజయం సాధించారన్న ప్రచారం జరిగింది. అందుకే గెలిచిన ఎంఎల్‌ఎలంతా టిడిపికి సానుభూతి పరులుగానే ఉన్నారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో గతంలో పనిచేసి పార్టీని వీడిన వారు మళ్లీ టిడిపిలో చేరుతున్నారనే ప్రచారం జరుగుతోంది. టిడిపి నేతలు సైతం కొంతమంది ఎంఎల్‌ఎలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని లీకులు ఇస్తున్నారు. ఈ తరుణంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు చంద్రబాబును కలువడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయ అంశంగా మారింది. పార్టీ చేస్తున్న లీకులకు ఎంఎల్‌ఎల భేటీ, బలం చేకూర్చినట్లయింది. అయితే టిడిపిలో చేరుతారా?, లేదా ? అనేదానిపై మాత్రం స్పష్టత రావాల్సి ఉంది. చంద్రబాబును కలిసిన ఎంఎల్‌ఎలు మాత్రం మర్యాదపూర్వకంగానే కలిశామని పేర్కొంటున్నారు. ఎపి సిఎంగా నాలుగోసారి బాధ్యతలు తీసుకున్నందుకు కలిసి శుభాకాంక్షలు తెలిపామని చెప్పుతున్నారు. ఎంఎల్‌ఎలు మాధవరం కృష్ణారావు, కె.పి. వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్, మాజీ ఎంఎల్‌ఎ మాండవ వెంకటేశ్వర్ రావు సైతం కలిసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చంద్రబాబుతో ఎంఎల్‌ఎల భేటీపై బిఆర్‌ఎస్‌లో మాత్రం కలవరం మొదలైంది. ఇప్పటికే కాంగ్రెస్, బిజెపిల నుంచి ఎంఎల్‌ఎల వలసలను నిలువరించేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న బిఆర్‌ఎస్ నాయకత్వానికి టిడిపి రూపంలో మరో గండం ఎదురుకావడంతో పార్టీ శ్రేణుల్లో ఆయోమాయం నెలకొంది.

# ప్రజావాణిలో 14 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:** జిల్లాకేంద్రంలోని ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలుప్రాంతాలనుండి 14 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్‌పి గైక్వాడ్‌వైభవ్‌రఘునాథ్ స్వయంగా మాట్లాడివారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్‌పి ఆదేశించారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మండల ప్రజా ప్రతినిధులు



**ప్రజాపక్షం/మల్దకల్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సత్యంరెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, రమేశ్ రెడ్డి, అజయ్, చంద్రశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రంజిత్ , ప్రవీణ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తిమ్మప్ప స్వామికి వెండి వితరణ



**ప్రజాపక్షం/మల్దకల్ :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెండి సేకరణలో భాగంగా సోమవారం 100 గ్రాముల వెండిని బెంగళూరుకు చెందిన రామన్న నాయక్ జయశ్రీ దంపతులు 100 గ్రాముల వెండిని బహూకరించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వెండి సేకరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించి దాతలకు చంద్రశేఖర్ రావు, అర్చకులు శాలువాతో సన్మానం చేశారు.

# పాలమూరు మొత్తం అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పాలమూరు మొత్తం అభివృద్ధి చెందాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన ఏర్పడిన తర్వాత జనరంజకంగా పరిపాలన కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి పాలనలో ఒక నూతన ఒరవడి కొనసాగిస్తూ, ప్రతి వారం పదిరోజులకు రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించే సమీక్షలో ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని సమస్యలపైన సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. పాలమూరు జిల్లా ప్రధాన సమస్యగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి ఉంటుందని ఆయన చెప్పారు. ఇప్పటివరకు పలు సమస్యలపైన మంత్రుల తోటి, అధికారుల తోటి ఇప్పటికే సమీక్ష చేయడం జరిగిందని, మంత్రులు సిఎంకి ప్రెసెంటేషన్ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హస్పిటల్‌ను ఉమ్మడి జిల్లా మొత్తానికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు వీలైనన్ని నిధులు కూడా ప్రభుత్వం నుండి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. మెడికల్ కాలేజీలో అవసరమైన మేరకు అధ్యాపకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సిద్దంగా ఉన్నారని ఆయన చెప్పారు. పశ్చిమ పాలమూరు జిల్లా వలసతోటి ఆగమైందని అందుకే రూ.5000 కోట్ల తోటి ఏర్పాటు చేసే కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకంతో పాటుగా పలు అభివృద్ధి పనులను చేపట్టాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలంతా పట్టుబట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని మాకు ప్రాంతం తోటి, పార్టీల తోటి పని లేద ని పాలమూరు అభివృద్ధియే ప్రధానం అని ఆయ న స్పష్టం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ఇరిగేషన్, విద్య వైద్యం పైన ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అంశాలపైన ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారని, పాలమూరు రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి లాంటి పెండింగ్ ప్రాజెక్టులు గురించి పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేశ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నేవేషన్ ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా పంపాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** స్థానిక సమస్యలను పరిష్కరించేదిశగా ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను రూపొందించి వాట్సాఫ్‌ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్‌చాంబర్‌లో ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రచారగోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలో తమప్రతిభను చాటుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయరంగ ఆవిష్కణలు, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఆవిష్కరణలు, స్థానిక సమస్యలు పరిష్కరించేదిశగా తదితర అంశాల ఆవిష్కరణలు రూపొందించి ఆగస్టు 3వతేదివరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రదర్శనయొక్క ఆవిష్కరణపై రెండు నిమిషాలనిడివిగల వీడియో ఆవిష్కరణ, నాలుగుఫొటోలు, వందపదాలతో ఆసక్తిగల ఔత్సాహికులు 9100678543నెంబర్‌కు వాట్సాఫ్‌ద్వారా వృత్తి, ఊరిపేరు, జిల్లాపేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 3లోగా పంపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇడిస్ట్రిక్ మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు విద్యాభివృద్ధికి కాంగ్రెస్‌ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలపరిధిలోని కుమ్మెర గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యశివారెడ్డి పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందనసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడినతర్వాత విద్య,వైద్యరంగాలపై ప్రత్యేకదృష్టిసారించి సమస్యలపై సమీక్షలు నిర్వహించడం జరిగిందని ఇటీవల నియోజకవర్గంలో కూడా సమీక్ష నిర్వహించి సమస్యలను గుర్తించడం జరిగిందని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లావిద్యాశాఖ అధికారి గోవిందరాజులు, వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ఆర్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో జరిగిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని వైఎస్సాఆర్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథ కాలను ప్రజలకు అందించిన మహానాయకుడు వైఎస్సార్ అని ఆయన చెప్పారు. నాడు ఆయన చేసిన పాదయాత్ర సందర్భంగా ప్రజలు పడుతున్న కష్టాలను గ్రహించి, వాటిని తప్పించడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని రాష్ట్రంలో నాటి కరువునాటకాలు దూరం చేసేందుకు, జలయజ్ఞం ద్వారా పేద రైతుల కన్నీళ్లు తుడ్చే ప్రయత్నం చేశారని, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు 108,104 ఆరోగ్య శ్రీ సేవలకు శ్రీకారం చుట్టి ప్రపంచంలో ఎవరూ అందించలేని విధంగా ప్రతి పేదవాడికి కార్పోరేట్‌లో నాణ్యమైన వైద్యం అందించారని ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవలు అమోఘం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పో రేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమా ర్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు పట్టణ కేంద్రంలో**



పట్టణ కేంద్రంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ముస్తాక్ , రాజశేఖర్ గౌడ్, విజయసింహారెడ్డి, వెంకటరత్నం నాయుడు, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో .....**



కొత్తకోట మండలం అమడబాకుల శివారు కొత్తకోట పోలీస్ స్టేషన్ వెనకల మహమనిషి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎన్‌జె. బోయజ్ , పాపయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శీనన్న, చర్లపల్లి, శేఖర్ రెడ్డి, రాణిపేట, తదితరులు పాల్గొ న్నారు.

**బాలానగర్ మండల కేంద్రంలో..**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రి అని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు ఎంతో మేలు చేశారని, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను కల్వకుర్తి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, కౌన్సిలర్స్ ఎజాస్, శ్రీను, కాంగ్రెస్‌పార్టీనాయకులు మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడం పట్ల హర్షం



**ప్రజాపక్షం/బాలానగర్ :** జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతో నేరెళ్లపల్లి గ్రామానికి 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ను మంజూరు చేయించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామస్తులు, రైతన్నల తరపున కృతజ్ఞతలు తెలిపినట్లు వివరించారు. అలాగే గ్రామంలో ప్రభు త్వ భూమి ఎక్కడెక్కడ ఉన్నాయో మ్యాప్ ప్రకారం సర్వే చేసి హద్దులు పెట్టాలని బాలానగర్ తాసిల్దార్‌కు సూచించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగారం మున్సిపాలిటీకి ఎల్ఇడి లైట్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/నాగారం:** మున్సిపాలిటీలో కాలనీలకు ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేయాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధరాపును చైర్పన్ కౌకుట్ల చంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడినలేఅవుట్‌లలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కాలనీలకు 3100 ఎల్ఈడి లైట్లను ఈ ఈసిఎల్ ద్వారా ఇప్పించి సమస్యను పరిష్కరించాలని కోరారు.లైట్లను మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.



## నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నాగారం:** కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీ ఫేస్3 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సలహాదారులుగా అన్నంరాజు శ్రీనివాస్, సిహెచ్ రవిణరావు,కుమార్‌స్వామి, ప్రెసిడెంట్‌గా పోసంపల్లి మురళి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, ఎస్ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మేకల రమేష్, కోశాధికారులుగా శ్రీనివాస్‌రెడ్డి, సంపత్, జాయింట్ సెక్రటరీలుగా ప్రసాద్, శ్రీనివాస్,రాహుల్‌కుమార్, కోటేశ్వరరావు, ఆషోక్, రాజేష్, ఎల్లయ్య, చౌహాన్,మౌలాలీ, గోపి, శ్రీనివాస్, యాదగిరి, మల్లిఖార్జున్, పద్మావతి, అనితరెడ్డిలు ఎన్నికయ్యారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి

### ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయలో ప్రజావాణీ వికారాబాద్ జిల్లా నుండి 122 ఫిర్యాదులు వచాయని ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నుండి మండల స్థాయి ప్రజావాణి ఉటుందని అన్నారు. ప్రతి మండలకార్యాలయాల మండల అధికారులు ప్రజావాణి ఉంటుందని మున్సిపల్ కమిషనర్‌లు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. 'విద్య, వైద్య బిసి, గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, మున్సిపలిటీ, ధరణీ, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డిఆర్‌డిఓ వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు. డెంగ్యూ మలేరియా వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ / జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యాక్రమం లో భగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నిరోధించేందుకు మంచి త్రాగు నీరు అందేలా, ఎక్కడా కూడా నీటి నిల్వాలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాదులను దృష్టిలో పెట్టికొని ప్రజలు తీసుకోవల్సిన జాగ్రత్తలు పాటు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఏఎఎంలు తరుచుగా వసతి గృహాలు, పాఠశాలల వంట గదులను సందర్శించి తగు చర్యలు తీసుకునేలా మున్సిపల్, పంచాయతీల ప్రత్యేక అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలు, వసతిగృహలను, వైద్యసిబ్బంది సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా మందునలు కూడా సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టర్ సుధిర్‌కుమార్, వైద్యఅరోగ్య శాఖ అధికారి పల్వాన్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్యసంఘం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం

### పాల్గొన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గం పదవి ప్రమాణా స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమనికి ముఖ్యఅథితిగా శాసన సభా స్పీకర్ ప్రసాద్ కుమార్ పాల్గోని ,ఈ సందర్భంగా ఆర్యావైశ్య సంఘం జిల్లా పాలకవర్గం ను అధ్యక్షున్ని లక్ష్మ ణ్‌గుప్తను శాలువతో సాన్మానించారు. ఆర్యవైశ్యలలో నిరుపేదలుకూడా ఉన్నారు కావున ప్రభుత్వ ప్రశు=వేశ పేట్టిన ఆరు గ్యారంటీలను వచ్చే విధంగా చార్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అర్యవేశ్యల కోసం వైకుంతధామం కేటాయించడం జరుగుతుంది అని అన్నారు. వికారాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం కృసి చేస్తానని తెలిపారు. నాకోసం కష్ట పద్ద వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రాష్టం అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే అనంత గిరీ టూరిజం ఏర్పాటు చేసి నిరుద్యోగులకుఉద్యోగలు కల్పిండం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్యావైశ్యసంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** దివంగత నేత, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిరుపేదల గుండెల్లో నిలిచాయని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలను హన్మంత రెడ్డిలు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ లాంటి ఎన్నో గొప్ప పథకాలను, అభివృద్ధి నాయకులు లక్ష్మారెడ్డి, పాలకృష్ణ, సయ్యద్ రషీద్, బుచ్చిరెడ్డి, రంగారావు, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, వెంకట రమణ, ఆర్.లక్ష్మి పాల్గొన్నారు.

**నిజాంపేట్ చౌరస్తాలో...**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేటలో స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నిజాంపేట్ చౌరస్తా, రాజీవ్ గృహకల్పలలో జరిగిన జయంతి వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జూలకంటి లక్ష్మారెడ్డి, కొలను జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణం రాజు, శ్రీనివాస్, రాజు, గంగాధర్, కొలను లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రామయాదవ్, ప్రవీన్, శ్రీశైలంయాదవ్, ప్రేమ్ కుమార్, రామచంద్ర నాయక్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మణ్, క్రాంతి, విశ్వపతి, రమేశ్ పాల్గొన్నారు.

**తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం వైఎస్ఆర్**



తెలుగు నేల పై చెరగని జ్ఞాపకం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శిరిగిల దన్‌రాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేటర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగారాయ ప్రసాద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతినగర్ చౌరస్తాలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. పాల్గొన్న దన్‌రాజ్, రంగారాయ ప్రసాద్‌లు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు సాంబశివ రెడ్డి, కుమార్ రెడ్డి, వెంకటేశ్, భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామకృష్ణ, ఏవి రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**జవహర్‌నగర్‌లో...**



మహానేత వైఎస్ఆర్ సేవలు మరువలేనివని, సంక్షేమ పథకాలకు ఆద్యం పోసిన ఆపద్బాంధవుడు వైఎస్ఆర్ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, యువజన విభాగం అధ్యక్షుడు మాట్ల వినయ్‌కుమార్, భాస్కర్, మిట్టుయాదవ్, వెంకటేశ్వర్లు, పద్మారావు, రాజుయాదవ్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్టలో...**



జన హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతి సందర్బంగా ఘనంగా నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. సోమవారం కుత్బుల్లాపూర్ ని యోజకవర్గం పరిధిలోని దివంగతనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతిని పరిష్కరించుకొని షాపూర్ నగర్‌లోని చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హ న్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఈ సందర్బంగా కోలన్ హ నుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్తు వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్ఆర్ ప్రవేశపెట్టన్నారు. పరువులు వైయస్సార్ అభిమానులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ ఎన్ఎస్‌యూఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి సెల్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

**శామీర్‌పేటలో...**



మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఉమ్మడి శామీర్‌పేట మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌లో తూంకుంట కాం గ్రెస్ అధ్యక్షుడు బీమిడి జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్‌లు పంపిణి చేశారు. మాజీ జడ్‌పిటిసి బాలేష్, నాయకులు పాల్గొన్నారు.

**తాండూరు:** స్వర్గీయ దివంగత నేత వైఎస్ఆర్ మహోన్నతమైన నాయకుడని,ఆయన ఆశయాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు తీ సుక పోవాలని రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్ అన్నారు. వైఎస్ఆర్ వ జయంతి వేడుకులను పురష్కరించుకుని తట్టేపల్లి చౌరస్తాలోని వైఎస్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాశులు అర్పించారు.. తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ జంయతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబీబ్ లాల అద్వర్యాన ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వైఎస్ పోటో పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, స్థానిక నాయకులు నారాయణగౌడ్, గ్రామ కమిటి అధ్యక్షులు నర్సిములు, ఎంపిటిసి శంకర్‌నాయక్, జగన్ తదితర నాయకులు పాల్గోన్నారు.

## గిరి నగర్‌లో రోడ్లు బాగు చేయండి

### సిపిఐ నాయకుడు శ్రీనివాసులు



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరి నగర్ బస్తీలో పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్తవిగ నిర్మించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ నర్సింలుకి డివిజన్ పార్టీ నాయకులు శ్రీనివాసులు బస్తీ స్థానిక ప్రజలతో కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను వేసి రోడ్లు వేయకపోవడం వలన గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతిన్నది. ఈ విషయాన్ని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకపోవడం జరిగింది. వర్షాకాలంలో రోడ్లన్నీ మురికి నీటితో చెరువులను తలపిస్తున్నాయి. అంటువ్యాధులు ప్రజలకు రాకుండాచర్యలుతీసుకోవాలని పాదచారులు పిల్లలు నడవడానికి వీలులేకుండవున్నది. ఇప్పటి కైనా అధికారులు స్పందించకుంటే జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ మరియు స్థానికులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేయగలమని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమములో సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు యాదగిరి, బాల నరసయ్య, స్థానికులు నరేందర్, శ్రీనివాస్, ఎల్లూబాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జానారెడ్డితో ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డి భేటీ

**ప్రజాపక్షం/తాండూరు:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జానారెడ్డిని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి బేటి ఆయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రి జానారెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి కలిశారు. జానారెడ్డిని కలసిన వారిలో చేవెళ్ళ ఎంఎల్‌ఎ కాలే యాదయ్య, స్థానిక నాయకులు మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం / ధారూర్ :** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రతి కుటుంబానికి అందిస్తామని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం ధారూర్ మండల కేంద్రంలోని శభం ఫంక్షన్‌హాలులో మండల ప్రజాపరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గోని మాట్టాడారు. ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందింస్తారని అన్నారు.అలాంటి వారికి ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. కొత్త పాలకు వర్గం ఏర్పడేవరకు పాత పాలక వర్గాలు పనులు అభివృద్ధి పనులు చేపడతారని అన్నారు. గత పది సంత్సరాల పాటు రోడ్ల నిర్మాణాలు సరగ్గా జరగలేదని అన్నారు. మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణ పనులను చేపడుతామన్నారు. ఆగష్టులోపు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నందున మహిళలకు 2500 రూపాయల పథకం అమలులో జాప్యం జరుగుతుందని, అధిగమించి పూర్తి చేస్తామని అన్నారు. 500 కోట్ల రూపాయలతో అనంతగిరిని అభివృద్ధి పరుస్తామన్నారు. తాను సభాపతిగా పెద్ద పదవిలో ఉన్నందున ముఖ్య మంత్రి స్థాయిలో నిధులు వస్తాయని అన్నారు. నియోజక వర్గానికి ఎక్కువ నిధులతో అభివృద్ధి పరుస్తామని తెలిపారు. అధికారులు, పాలక వర్గాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు చేయాలన్నారు. అనంతరం పాలవర్గ సభ్యులను సాన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి విజయలక్ష్మి, జడ్పిటిసి సుజాత, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విశ్వాసంగా ఉండేలా పని చేసి చూపిస్తా

### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రజలకు విశ్వాసంగా ఉంటూ నియోజకవర్గమంతటా కాలనీలు, బస్తీల్లో స్వయంగా సంచరిస్తూ తనను మరో సారి అడిగే పని లేకుండానే అభివృద్ధి పనులు చేసి చూపిస్తానని, మరో ఐదేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లోనూ తానే ఎంపిగా ఉండాలన్న భావన కల్పించే విధంగా పని చేస్తానని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ లక్ష్మీ సాయి గార్డెన్స్‌లో సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గవాసుల కృతజ్ఞత సభలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఏడు అసెంబ్లీ స్థానాలతో ఎంపిగా తన పరిధి ఉన్నప్పటికీ తాను ఓ కార్పొరేటర్ తరహాలోనే అన్ని ప్రాంతాల్లో తరచు స్వయంగా పర్యటిస్తూ సమస్యలను అధ్యయనం చేయటంతో పాటు ప్రజల నుండి వచ్చే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారానికి పాటు పడతానన్నారు. అదే విధంగా ఎక్కడ అధర్మం, అన్యాయం జరుగుతుంటే ప్రజల పక్షాన తాను స్వయంగా సహకరిస్తూ పోరాటం చేస్తానన్నారు. ఓ పక్క నిర్మాణాలకు గతంలో మున్సిపల్ అధికారులు అనుమతులిచ్చి మరో పక్క పేద ప్రజలకు చెందిన వాటిని మాత్రం కుంటి సాకులతో తమను తాము రక్షించుకోవటానికి నిరంకుశంగా కూల్చి వేస్తున్నారని మున్సిపల్ అధికారుల మీద ఆయన మండి పడ్డారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా పనులు చేస్తే ఊరుకోమన్నారు. ఇప్పటికే రైల్వే పనులు,కంటోన్మెంట్ రోడ్ల విషయమై కేంద్ర మంత్రులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గోలి మధుసుధనరెడ్డి, డిఎన్ వెంకటేష్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, వికె మహేష్, వంశీశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, నరహరి తేజ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రం కంటే విలువైనది పుస్తకం

### ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ వజ్రం కంటే విలువైనది పుస్తకం అని, దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్పొరేటర్ కొలుకుల జగన్, వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సిపిఐ రాష్ట్ర నాయకులు. కె.ఏసురత్నం, బిఆర్‌ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్, ఎత్తరి మారయ్య, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, షిరిడి హిల్స్ అధ్యక్షులు. సిహెచ్. దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం. శేషు, సిపిఐ నాయకులు చర్లపల్లి రాములు. బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాపక్ష/మేడ్చల్ ప్రతినిధి:** ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా 124 ఫిర్యాదులను అర్జీదారుల నుండి ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు స్వీకరించారని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. రూరల్, గ్రామ పంచాయతీలలో మొక్కలు సిద్దంగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. జిల్లాలోలని అన్ని కార్యాలయాల సిబ్బంది అధికారులతో సహా సమయ పాలన పాటించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో త్వరలో బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నామన్నారు.

## నాగారం కార్యాలయంలో ప్రజావాణి



**ప్రజాపక్షం/నాగారం:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఇందులో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని,కాలనీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.సోమ వారం మొత్తం ప్రజలు 11 వినతి పత్రాలు అందజేసి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో సానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై అనేకసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, సిబ్బంది నోటీసులతో సరిపెట్టుకుంటున్నారని చ ర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ద్వారకామయి నూతన కమిటీ అధ్యక్షుడిగా కుమారస్వామి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఓల్డ్ సఫీల్‌గూడ ద్వారకామయి కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా జె. కుమారస్వామి, జనరల్ సెక్రటరీగా బి.సంపత్, కోశాధికారిగా ఎ. మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎ. చంద్రకాంత్, వీరయ్య గుప్తా, వి.పెంటయ్య, సలహాదారుడిగా తోట నాగేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా ఎం.నర్సింగరావు, డి.బాలాజి, సిహెచ్ సత్యనారాయణ, జి.కిరణ్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. కాలనీ వాసులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకొని వెళ్లి పరిష్కార దిశగా పని చేస్తానని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు.

## ప్రజలే నా బలం.. కార్యకర్తలే నా బలగం

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి

**ప్రజాపక్షం/నవాబుపేట్:**మాకు పదవులు అవసరం లేదు ప్రజలే కావాలి. కెసిఆర్ అవసరం ప్రజలకు చాలా ఉంది. పదవుల కోసం పార్టీ మారే వాళ్ళం కాదు కెసిఆర్ నాయకత్వంతో ని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. నా ముందు నాయకులు, నాయకుల వెనకే నేను ఉంటానని రాష్ట్ర బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు కెసిఆర్ అన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో రకమైన సంక్షేమ ఫలాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీసు రామ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్, మాజీ ఎంపిటిసిలు దయాకర్ రెడ్డి, విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మొహీనాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నారాయణ, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు సందీప్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు దయాకర్ రెడ్డి, మండల నాయకులు మహేశ్వర్ రెడ్డి, పి.భరత్ రెడ్డి, శాంతి కుమార్, పురుషోత్తంచారి, మల్లారెడ్డి, వెంకటరమణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతో ఆరోగ్య సంరక్షణ సాధ్యం



**ప్రజాపక్షం/కాప్రా:** మొక్కలు నాటటం ద్వారా వచ్చే స్వచ్ఛమైన గాలి, వెలుతురు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి అన్నారు. పర్యావరణ వారోత్సవంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఎఎస్ రావునగర్, చారిటబుల్ ట్రస్ట్‌లు సంయుక్తంగా సోమవారం కాప్రాలోని కాల్ పబ్లిక్ స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు కంతేటి విజయకుమార్, ఆర్పీ సేథ్, సునీల్ కుమార్, డాక్టర్ దినేష్‌లు పాల్గొన్నారు.

## క్రీడ

# ఇదేం వివక్ష...

### క్రికెటర్లకు క్యాష్ రివార్డ్ ఇవ్వడంపై బ్యాడ్మింటన్ స్టార్ ఫైర్!

టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన టీమిండియాకు క్యాష్ రివార్డ్ ప్రకటించిన మహారాష్ట్ర ప్రభుత్వంపై భారత బ్యాడ్మింటన్ స్టార్ చిరాగ్ శెట్టి ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్రికెటర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వం.. ఇలాంటి క్రీడాకారులను మాత్రం ఎందుకు విస్మరిస్తోందని ప్రశ్నించాడు. క్రీడాకారుల పట్ల ఇలాంటి వివక్ష తగదని, అందరినీ సమానంగా చూడాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను కోరాడు. వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను మట్టికరిపించిన టీమిండియా.. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసిసి టైటిల్ అందుకుంది. అంతేకాకుండా బిసిసిఐ ముంబైలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే మైదానంలో ప్రపంచకప్ సంబరాలు నిర్వహించిన బిసిసిఐ.. రూ. 125 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను అందజేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం టీమిండియాకు రూ. 11 కోట్ల క్యాష్ రివార్డ్ ప్రకటించింది. టీమిండియాలో భాగమైన మహారాష్ట్ర ఆటగాళ్లను ఘనంగా సన్మానించింది. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలను మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే తన నివాసంలో సన్మానించారు. అదే రాష్ట్రానికి చెందిన చిరాగ్ శెట్టి.. తాను సాధించిన విజయాలను గుర్తించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. 'బ్యాడ్మింటన్‌లో కీలక థామస్ కప్ గెలిచిన భారత జట్టులో నేను సభ్యుడిని. ఇది టీ20 ప్రపంచకప్ కంటే తక్కువేం కాదు. మహారాష్ట్ర నుంచి ఈ ఘనతను అందుకున్న ఏకైక ఆటగాడిని నేనే. ప్రపంచకప్ గెలిచిన క్రికెటర్లను సన్మానించడం సంతోషించదగిన విషయమే. కానీ నాలాంటి ఆటగాళ్ల శ్రమను కూడా గుర్తిస్తే బాగుంటుంది. క్రీడలన్నింటినీ ప్రభుత్వం ఒకేలా చూడాలి. క్రికెటర్లను సత్కరించడం పట్ల నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బ్యాడ్మింటన్ ప్లేయర్లు కూడా టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదించారు. అయితే మా విజయాలను కూడా ప్రభుత్వం గుర్తించాలనేది మా ఆవేదన. గత రెండేళ్లలో నేను కూడా ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందుకున్నాను. కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం నన్ను అభినందించలేదు. ఎలాంటి క్యాష్ రివార్డ్ ప్రకటించలేదు. 2022 కంటే ముందు భారత బ్యాడ్మింటన్ టీమ్ థామస్ కప్‌లో కనీసం సెమీఫైనల్ చేరిన ధాఖలాలు లేవు. కానీ మేం టైటిల్ గెలిచాం.'అని చిరాగ్ శెట్టి ఆవేదన వ్యక్తం చేశాడు.

# ఫ్లాగ్ బేరర్‌గా పివి సింధు!



పారిస్ ఒలింపిక్స్ 2024 ప్రారంభ వేడుకల్లో భారత స్టార్ షట్లర్ పివి సింధు ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించనుంది. టేబుల్ టెన్నిస్ ప్లేయర్ శరత్ కమల్‌తో పాటు పివి సింధు మువ్వెన్నెల జెండాను పట్టుకొని భారత అథ్లెట్ల బృందానికి సారథ్యం వహించనుంది. ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఒఎ) ప్రెసిడెంట్ పిటి ఉష ఓ ప్రకటనలో తెలిపింది. పివి సింధు ఇప్పటికే రెండు ఒలింపిక్స్ మెడల్స్‌ను అందించిన విషయం తెలిసిందే. రియో ఒలింపిక్స్‌లో రజతం గెలిచిన సింధు, టోక్యో ఒలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. జూలై 26న పారిస్ ఒలింపిక్స్ తెరలేవనుంది. ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే భారత బృందానికి చెఫ్ డి మిషన్‌గా షూటర్ గగన్ నారంగ్ నియమితులయ్యారు. దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ స్థానంలో ఐఒఎ నారంగ్‌ను నియమించింది. షూటింగ్ విభాగంలో భారత్‌కు నారంగ్ నాలుగు ఒలింపిక్స్ మెండల్స్ అందించారు. ఏప్రిల్‌లో మేరీ కోమ్ చెఫ్ దె మిషన్ బాధ్యతల నుంచి తప్పుకుంది. వ్యక్తిగత కారణాలతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐఓఏ ప్రెసిడెంట్‌కు లేఖ రాసింది. తాజాగా ఆమె స్థానంలో గగన్ నారంగ్‌కు ఐఓఏ అవకాశం ఇచ్చింది.

# ఒక్క మ్యాచ్ ఆడలేదు.. ఆ ముగ్గురికి రూ. 5 కోట్ల ప్రైజ్‌మనీ!

**న్యూఢిల్లీ :** టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన టీమిండియాకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) రూ. 125 కోట్ల క్యాష్ రివార్డ్ అందజేసింది. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసిసి టైటిల్ గెలవడంతో బిసిసిఐ భారీ మొత్తంలో నగదు బహుమతిని ప్రకటించింది. ఈ క్యాష్ ప్రైజ్‌ను జట్టులోని ఆటగాళ్లతో పాటు సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులకు అందజేయనున్నారు. టీ20 ప్రపంచకప్ 2024కు ఎంపికైన ప్రధాన జట్టులోని 15 మంది సభ్యులతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రూ. 5 కోట్ల చొప్పున క్యాష్ రివార్డ్ అందనుంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లకు రూ.2.5 కోట్ల చొప్పున ఇవ్వనుండగా.. టీమిండియా సహాయక సిబ్బందిలోని తొమ్మిది మందికి తలో రూ. 2 కోట్లు ఇవ్వనున్నారు. ఇందులో టీమిండియా ఫిజియోలు కూడా ఉన్నారు. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ సభ్యులకు, రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికైన రింకూ సింగ్, శుభ్‌మన్ గిల్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్‌లకు తలో రూ.కోటి దక్కనుంది. అయితే టీ20 ప్రపంచకప్ ప్రధాన జట్టులో భాగంగా ఉండి ఒక్క మ్యాచ్ కూడా ఆడని ముగ్గురి ఆటగాళ్లకు రూ. కోట్ల చొప్పున క్యాష్ ప్రైజ్ దక్కనుంది.

**యశస్వి జైస్వాల్..**

టీమిండియా ఓపెనర్‌గా విరాట్ కోహ్లీ బరిలోకి దిగడంతో యశస్వి జైస్వాల్‌కు ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం రాలేదు. టోర్నీ ఆసాంతం అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. వాటర్ బాయ్‌గా జట్టుకు సేవలు అందించాడు.

**సంజూ శాంసన్..**

వికెట్ కీపర్ సంజూ శాంసన్ కూడా ఒక్క మ్యాచ్ ఆడలేదు. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్‌తో జరిగిన వామప్ మ్యాచ్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. దాంతో అతన్ని పక్కనపెట్టిన టీమిండియా మేనేజ్‌మెంట్ రిషభ్ పంత్‌ను ప్రధాన వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగించింది.

**యుజ్వేంద్ర చాహల్..**

నాలుగో స్పిన్నర్‌గా యుజ్వేంద్ర చాహల్‌ను జట్టులోకి తీసుకున్న టీమిండియా మేనేజ్‌మెంట్ అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం ఇవ్వలేదు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలను కొనసాగించిన టీమిండియా స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించింది. దాంతో టోర్నీ మొత్తం యుజ్వేంద్ర చాహల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. వాటర్ భాయ్‌గా జట్టుకు సేవలు అందించాడు. మహమ్మద్ సిరాజ్ కూడా గ్రూప్ దశలోని మూడు మ్యాచ్‌లే ఆడాడు. కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి రావడంతో అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు.

## రీల్



# 'సరిపోదా శనివారం' ప్రియాంక ఫస్ట్‌లుక్

డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నేచురల్ స్టార్ నాని నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం సరిపోదా శనివారం. ఈ చిత్ర నిర్మాణం శరవేగంగా జరుగుతోంది, ఇటీవల విడుదలైన మొదటి సింగిల్ గరం గరం కు అద్భుతమైన స్పందన వచ్చింది. నాని సెకండ్ లుక్ పోస్టర్ రివీల్ అయిన తర్వాత, చిత్ర బృందం చిత్ర కథానాయిక ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్లో, ప్రియాంక చారులత అనే పాత్రలో పోలీసుగా కనిపిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాన్స డివివి దానయ్య నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో ఎస్‌జె సూర్య ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సరిపోదా శనివారం ఆగస్ట్ 29, 2024న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఆది సాయి కుమార్ 'షణ్ముఖ' పోస్టర్



టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న తాజా చిత్రం 'షణ్ముఖ' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుంది. ఈ సినిమాను షణ్ముగం సాప్పని డైరెక్ట్ చేస్తుండగా, డివోషనల్ థ్రిల్లర్ గా ఈ సినిమా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసేందుకు సిద్ధమయ్యింది. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ పవర్ఫుల్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పోలీస్ డ్రెస్తో ఆది పవర్ఫుల్గా కనిపిస్తుండగా, ఆయన వెనకాల షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి కనిపించడం అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లుగా తెలిపారు. ఇక ఈ సినిమాను విజువల్ వండర్ గా అద్భుతమైన గ్రాఫిక్స్ తో తెరకెక్కిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో అవికా గోర్ హీరోయిన్ గా నటిస్తోంది.

# 'మా' సపోర్ట్ కావాలి: నటి హేమ



నటి హేమ రెండు నెలల క్రితం బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో పట్టుబడినట్లు వార్తలు రావడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆమె డ్రగ్స్ సేవించిందని ఆరోపణలు కూడా వచ్చాయి. ఆ తర్వాత విచారణకు వచ్చిన ఆమెను బెంగళూరు పోలీసులు అరెస్ట్ కూడా చేసినట్లు వార్తలు వచ్చాయి. పైగా ఈ మధ్యనే ఆమె బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చిందని టాక్. ఈ నేపథ్యంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) హేమ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈ క్రమంలో తాజాగా హేమ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు ఓ లేఖ రాసి.. స్వయంగా మా అధ్యక్షుడు మంచు విష్ణును కలిసి ఆ లెటర్ ను అందజేసింది. 'నేను సుమారు దశాబ్ద కాలంగా మా అసోసియేషన్ లో సభ్యురాలిగా ఉన్నాను. అలాంటిది తనకు ఎటువంటి షోకాజ్ నోటీసులు జారీ చేయకుండా, కనీసం వివరణ అడగకుండా మా సభ్యత్వం నుంచి తొలగించడం అన్యాయం. బెంగళూరు రేవ్ పార్టీ ఉదంతంలో నాపై దుష్ప్రచారం జరిగింది. ఈ విషయంలో మా కూడా ఏకపక్షంగా వ్యవహరించింది. మా బైలాస్ ప్రకారం నాకు ముందుగా షోకాజ్ నోటీసు జారీ చేయాలి. కానీ అటువంటిదేమీ జరగలేదు. షోకాజ్ నోటీసుకు ఇచ్చిన వివరణ సరైనది కానప్పుడు ఏదైనా యాక్షన్ తీసుకోవాలి. కానీ ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా మా నుంచి నన్ను తీసెయ్యడం చాలా పెద్ద తప్పు. ఇటీవలె నేను డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్నాను. అందులో నాకు నెగిటివ్ వచ్చింది. త్వరలోనే పోలీసులు జరిపిన పరీక్షల వివరాలు బయటకు వస్తాయి. అందుకని మళ్లీ 'మా'లో నా సభ్యత్వాన్ని కొనసాగించాలి. ఎందుకంటే డ్రగ్స్ కేసు విషయంలో నాకు 'మా' సపోర్ట్ కావాలి' అని ఆమె తన లెటర్ లో రాసుకొచ్చింది.

# ప్రొడ్యూసర్ బజార్ సినిమా సహాయకులకు శిక్షణ

మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ స్కిల్ కౌన్సిల్, ప్రొడ్యూసర్ బజార్ సంయుక్తంగా సినిమారంగంలోని పలు విభాగాల్లో సహాయకులకు ఆయా రంగాలపై పూర్తి అవగాహనకై శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. సహాయక దర్శకులు, సహాయక కెమెరామెన్, సహాయక ఎడిటర్లుగా ట్యాలెంట్ ఉన్నప్పటికీ తగిన గుర్తింపును పొందలేకపోతున్న వారికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడనుంది. ఈ షార్ట్ టైమ్ సర్టిఫికెట్ కోర్స్ అభ్యర్థులకు తమ రంగంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు వారిని ఆయా రంగాల్లో నిపుణులుగా మారేందుకు దోహదపడేలా చేస్తుంది. ఈ సందర్భంగా ఫిఫ్ చైన్ టెక్నాలజీ ప్రై లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు విజయ్ డింగారి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సినిమా రంగంలోని అసిస్టెంట్లకు



తమ కెరీర్ ను బిల్ చేసుకుని, తమ రంగంలో ఎక్స్ పరట్స్‌గా మారేందుకు ఈ ట్రైనింగ్ ఉపయోపడుతుందని తెలిపారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ సినీ పరిశ్రమల్లో ఈ ట్రైనింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వీర శంకర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ సహాయంతో మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ స్కిల్స్ కౌన్సిల్ మరియు ప్రొడ్యూసర్ బజార్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ క్లాసులు, సినిమా ఇండస్ట్రీలోని అసిస్టెంట్లకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాను. వారు తమ కెరీర్‌ను చక్కదిద్దుకుని, విజయవంతంగా తమ రంగంలో దూసుకెళ్లేందుకు ఈ ట్రైనింగ్ ఉపయోగపడుతుంది.. అని అన్నారు.

హత్రాస్ దుర్ఘటనల్లో బాధితులకు

# రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

**నోయిడా :** భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలంటే హత్రాస్ వంటి దుర్ఘటనల్లో బాధితులకు పరిహారం ఇచ్చేందుకు మతపరమైన నిధిని ఏర్పాటు చేయాలని రైతు నాయకుడు రాకేశ్ తికాయత్ అన్నారు. హత్రాస్ పర్యటించిన బికెయు అధికార ప్రతినిధి తికాయత్ మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనలో బాధితులకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్ఘటనలలో ఎవరికీ బాధ్యతల లేదని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు పాఠం నేర్చుకోవాలని సూచించారు. ఇలాంటి మతపరమైన కార్యక్రమాలు ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయని, గత 20 ఏళ్ళుగా ఇవి సాగుతున్నాయని చెప్పారు.

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడి

### ఐదుగురు జవాన్లు మృతి



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోరం జరిగింది. కథువా జిల్లాలోని మాచేడి ప్రాంతంలో ఇండియన్ ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మాచేడి కింద్లీ మల్హార్ రోడ్డు మార్గంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన జవాన్లను చికిత్స కోసం ఆర్మీ ఆస్పత్రికి తరలించారు. ఉగ్రవాదులు పక్కా ప్లాన్ ప్రకారం దాడికి పాల్పడ్డారు. తొలుత కాన్వాయ్‌పై గ్రనేడ్ విసిరారు. వాహనం ఆగిపోవడంతో కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభించేసరికి అక్కడి నుంచి దగ్గర్లోని అటవీ ప్రాంతంలోకి పరారైనట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే అదనపు బలగాలు అక్కడికి చేరుకొని కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. గత రెండు రోజుల్లో ఉగ్రవాదులు దాడికి పాల్పడటం ఇది రెండో సారి. ఆదివారం రాజౌరీ వద్ద సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో చీకట్లో పరారయ్యారు. వీరిని పట్టుకోవడానికి సైన్యం గాలింపు చేపట్టింది. మరోపక్క కుల్గామ్ జిల్లాలో రెండు రోజులుగా రెండు గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు.

# 108 మంది పోలీస్ అధికారుల్ని డిస్మిస్ చేశాం: సిఎం విజయన్

**తిరువనంతపురం:** నేర సంబంధిత కార్యకలాపాలకు పాల్పడిన పోలీస్ అధికారులపై కేరళ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని సీఎం పినరయి విజయన్ తెలిపారు. 2016 నుంచి 2024 మే 31వరకు 108మంది పోలీస్ అధికారుల్ని విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించారు. నేరపూరిత నేపథ్యం కలిగిన అధికారులపై తీసుకున్న చర్యలకు సంబంధించి అసెంబ్లీలో వచ్చిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. '2016 నుంచి 2024 మే 31 వరకు 108 మంది పోలీస్ అధికారుల్ని డిస్మిస్ చేశాం. అవినీతి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, మాఫియాతో సంబంధాలకు పాల్పడుతున్న అధికారుల్ని నిశితంగా పరిశీలిస్తున్నాం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం' అని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో గూండాలు, మాఫియా పెరిగిపోతున్నాయన్న విపక్షాల ఆరోపణలపైనా స్పందించారు. అలాంటి ముఠాలను నిఘా విభాగం నిరంతరం పర్యవేక్షిస్తోందని.. వారిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని (ఎస్‌ఎజిఒసి) ఏర్పాటు చేసినట్లు సిఎం తెలిపారు. హోంశాఖను సైతం నిర్వహిస్తున్న సిఎం విజయన్.. ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల పని తీరును ప్రశంసించారు. రాజకీయ, మతపరమైన దాడులు, బెదిరింపులను గుర్తించి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని.. అలప్పుళ, పాలక్కడ్‌లలో రాజకీయ హత్యలు జరిగిన వెంటనే రాష్ట్రంలో శాంతి వాతావరణం నెలకొల్పేందుకు తగినచర్యలు చేపట్టారన్నారు.

# భారీ వర్షాలు... అల్లకల్లోలం

**న్యూఢిల్లీ :** రుతుపవనాలు సోమవారం దేశంలోని అనేక ప్రాంతాలలో అల్లకల్లోలం సృష్టించాయి, ప్రత్యేకించి ముంబయిలో స్థానిక రైలు సేవలు, విమాన కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. జనజీవనం స్తంభించిపోయింది. అసెంలో వరదలు ఇంకా పోటెత్తుతూనే ఉన్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాష్ట్ర రాజధాని, ఇతర ప్రాంతాలలో పరిస్థితిని సమీక్షించడానికి రంగంలోకి దిగారు. మరో వైపు లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అసోం కాచర్ జిల్లాలోని ఫులెర్టాల్ వద్ద వరద సహాయక శిబిరాన్ని సందర్శించారు. కొండ ప్రాంత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్ కూడా భారీ వర్షాలకు అతలాకుతలమయ్యాయి. ముంబయి భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. వాహనాల రాకపోకలపై ప్రభావం పడింది, ముంబయి నగరంతో పాటు రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లోని అన్ని పాఠశాలలను మూసివేశారు. కుండపోత వర్షం కారణంగా పలువురు శాసన సభ్యులు, అధికారులు విధాన్ భవన్‌కు చేరుకోకపోవడంతో మహారాష్ట్ర శాసనసభ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. దక్షిణ ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, పొరుగున ఉన్న థానే మధ్య సెంట్రల్ రైల్వే ప్రధాన కారిడార్ ఫాస్ట్ లైన్‌లో వివిధ ప్రదేశాలలో నీటి ఎద్దడి కారణంగా కొన్ని గంటల పాటు రైలు సేవలు నిలిపివేయబడ్డాయి. తరువాత తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.



థానే జిల్లాలో కొండ కొండచరియలు విరిగిపడటంతో, నాలుగు ఇళ్లలోని నివాసితులు ఖాళీ చేయించారు. ఇళ్ళు మునిగిపోవడంతో 54 మందిని వారి రక్షించినట్లు పౌర అధికారులు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో కనీసం 275 ఇళ్లు దెబ్బతిన్నాయని, దాదాపు 20 వాహనాలు కొట్టుకు పోయాయని థానే జిల్లా యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది. ముంబయిలోని కుర్లా, ఘాట్‌కోపర్ ప్రాంతాల్లో, మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాల్లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు మోహరించాయి. వరుసగా మూడో రోజు కూడా గోవాను ఎడతెరిపిలేని వర్షం ముంచెత్తింది. కోస్తా రాష్ట్రంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌లో ఇప్పటివరకు కనీసం 131 వన్యప్రాణులు చనిపోగా, మరో 96 మందిని రక్షించినట్లు అధికారి తెలిపారు. జంతు కారిడార్‌ల ద్వారా ఎత్తయిన ప్రాంతాలకు వలస వెళుతున్నప్పుడు వరద నీటిలో, వాహనాల తాకిడికి 350కి పైగా వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి. పొరుగున ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో పలు జిల్లాలకు ఉపరితల కమ్యూనికేషన్‌కు అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కుమావోన్ ప్రాంతంలో నదులు వరదలు పోటెత్తాయి, వందలాది గ్రామీణ రహదారులు మూసుకుపోయాయి, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లోని అనేక గ్రామాలు భారీగా నీటితో నిండిపోయాయి. ఏది ఏమైనప్పటికీ, గర్వాల్ ప్రాంతంలో వాతావరణం మెరుగుపడటంతో భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ అంచనా వేసినందున చార్ ధామ్ యాత్ర ఒక రోజు పాటు నిలిపివేశారు. అయితే సోమవారం తిరిగి ప్రారంభమైంది. 125.50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతున్న పిథోరగఢ్‌లోని కాళి, గోరీ, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి చేరువలో ప్రవహిస్తుండగా, కొండ చరియలు విరిగిపడటంతో శిధిలాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 200కి పైగా గ్రామీణ రహదారులు మూసుకుపోయాయని డెహ్రాడూన్‌లోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తెలిపింది.

# బదిలీలపై నిబంధనలు పాటించాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వైద్య, ఆరోగ్య శాఖ లోని ఉద్యోగుల సాధారణ బదిలీలపై వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ విభాగాధిపతులతో బదిలీలపై సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన జీవో నెంబర్ 80 లో పేర్కొన్న నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని మంత్రి విభాగాధిపతులను ఆదేశించారు.బదిలీలు పారదర్శకంగా జరిగేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి విభాగాధిపతులకు దిశానిర్దేశం చేశారు.వైద్య ఆరోగ్యశాఖలో వర్కింగ్ క్యాడర్ స్ట్రెంత్ లో 40% ఉద్యోగుల బదిలీలకు అవకాశం. వైద్య ఆరోగ్యశాఖలో ఏఎన్ఎం ల నుండి ప్రొఫెసర్ల స్థాయి వరకు అన్ని స్థాయిలలో ఉద్యోగుల బదిలీలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, ఆయుష్ కమిషనర్ ప్రశాంతి, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్. వి కర్ణన్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఐపీఎం డైరెక్టర్ శివలీల లు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల నెలసరి సెలవులపై కేంద్రానికి సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ :** మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రాలు, ఇతర భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపి నెలసరి సెలవులపై మోడల్ పాలసీని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. నెలసరి సెలవుల మోడల్ పాలసీ అనేది కోర్టులు పరిశీలించాల్సిన అంశం కాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. నెలసరి సెలవులు ఎక్కువ మంది మహిళలను శ్రామిక శక్తిలో భాగం చేసేందుకు ఎలా ఉపయోగపడతాయని పిటిషనర్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నెలసరి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల మహిళలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. మహిళలకు నెలసరి సెలవుల మంజూరుపై కోర్టు నిర్ణయం వల్ల వారిపై ప్రతికూల ప్రభావం పడొచ్చని పేర్కొంది. సెలవులను మంజూరును తప్పనిసరి చేస్తే యజమానులు మహిళలను ఉద్యోగాల్లో నియమించుకోకపోవచ్చని అభిప్రాయపడింది.

# ప్రధాని మోదీకి మాస్కో ఘన స్వాగతం



**న్యూఢిల్లీ :** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్రమోదీ రష్యా చేరుకున్నారు. మాస్కోలో దిగిన మోదీకి రష్యా ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ స్వాగతం పలికారు. గార్డ్‌ఆఫ్ ఆనర్‌తో మోదీకి రష్యన్ సైన్యం వెల్‌కమ్ చెప్పింది. ఈ సందర్భంగా రష్యన్ కళాకారులు దాండియా, గర్బా నృత్యంతో భారత ప్రధానిని స్వాగతించారు. మోదీ బస చేస్తున్న హోటల్ వెలుపల రష్యన్ భక్తులు భజనలు పాడి నృత్యాలు చేశారు. మోదీ, పుతిన్ కరచాలనం చేసుకుంటున్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మాస్కో వెళ్లిన మోదీ 2రోజుల పాటు పర్యటించనున్నారు. ఇరు దేశాధినేతలు వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. 2 దేశాల మధ్య వాణిజ్య, రక్షణ, ఆర్థిక సహకారంపై ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. మోదీ కోసం పుతిన్ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. రష్యా పర్యటనను తర్వా మోదీ ఆస్ట్రియా వెళ్లనున్నారు.

# మణిపూర్‌లో రాహుల్, మాస్కోలో మోదీ

**న్యూఢిల్లీ :** రాహుల్‌గాంధీ అస్సాం, మణిపూర్ రాష్ట్రాలలో పర్యటిస్తుంటే ప్రధాని మోదీ మాస్కోలో పర్యటిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. ఏడాది క్రితం హింస చెలరేగిన మణిపూర్‌లో రాహుల్ గాంధీ పర్యటించడం ఇది మూడవసారి అని, ప్రధానికి మాత్రం ఆ రాష్ట్రంలో పర్యటించేందుకు తీరికలేదని, కనీసం కొద్ది గంటలైనా పర్యటించేందుకు ఆసక్తి చూపడం లేదని అన్నారు. గతంలో రష్యా—ఉక్రేన్ యుద్ధాన్ని ఆపారని ప్రచారం చేసిన ప్రధాని వందిమాగధులు ఇప్పుడు రష్యా నుండి వచ్చిన తరువాత మరింత రెచ్చిపోతారేమోనని అన్నారు. తన స్వంత పార్టీకి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రిని కాని, ఇతర రాజకీయ పార్టీల ఎంఎల్‌ఏలు, ఎంపిలను కూడా ప్రధాని కనీసం కలవలేదని జైరామ్ రమేశ్ విమర్శించారు.